సాక్షి ఫన్‌డే

ఆదివారం : 2 అక్టోబర్ 2016

ఆధ్యాత్మిక, జ్యోతిష,
వాస్తు, ఆరోగ్యాది అనేక
విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం
Granthanidhi.
blogspot.in

తిరుమల బ్రహ్మోత్సవాల
ప్రత్యేక సంచిక

విశ్వపతికి బ్రహ్మాండ సేవ

వేంకటేశ్వరుని సేవలో వేయేళ్ల రామానుజుడు

స్త్రీ, పురుషులిద్దరిలో సమానలోపాలతోనే సంతాన రాహిత్య సమస్య

ఆధునిక వైద్యచికిత్సలతో లోపాలు ఎలాంటివైనా దంపతులు సంతానవంతులు కావచ్చు

తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాత సంతాన వైద్యనిపుణురాలు డాక్టర్ పద్మలత యారాశి

పిల్లలు లేకుండా అలమటిస్తున్న వేలాది మంది వివాహితుల జీవితాల్లో చిన్నారుల బోసినవ్వుల్ని పండిస్తున్న సక్సెస్‌ఫుల్ డాక్టర్

ప్రశ్న: డాక్టర్ పద్మలత గారికి నమస్కారం! కడప జిల్లా, బద్వేలు, ఒకటి రెండు సంవత్సరాల తేడా వయసులో వున్నా మేమంతా చాలా సంవత్సరాలుగా స్నేహితులుగా వున్నాం. దురదృష్టవశాత్తు మా నలుగురికి సంతానం కలగలేదు. దీనికి ప్రత్యేకంగా మా వీధిలో ఏమైనా సమస్య వుందా? లేదా ఆడవాళ్ళు కాబట్టి మాకు మాత్రమే ఈ సంతానం సమస్య వచ్చిందా? లేదంటే మా బద్వేలు పట్టణంలో ఆడవాళ్ళకి ఇలాంటి సమస్యలు వున్నాయా తెలియడం లేదు. నాకంటే ముందుగా పెళ్ళయిన మా స్నేహితుల్లో ఒకరిద్దరు ఇది వరకు లేడి డాక్టర్లను కలిసినా సంతానం కలగలేదు. నాకు ఏడాది క్రితం పెళ్ళయింది. నాకు ఇప్పటికి సంతానం లేదు. వారం వారం మీ ఆర్టికల్స్ చదువుతున్నాను. మీరంటే ఎంతో నమ్మకం కలిగి మీకు ఉత్తరం రాస్తున్నాను. నా సందేహాల గురించి చెబుతారా? (భువనేశ్వరి, బద్వేలు)

జవాబు: మీరు రాసిన ఉత్తరం అనేక సందేహాలు మిమ్మల్ని వెంటాడుతున్నాయనిపిస్తోంది. ముందుగా మీ స్నేహితులంతా సంతాన రాహిత్య సమస్యతో బాధపడటానికి బద్వేలు పట్టణానికి, వాతావరణానికి సంబంధం లేదు. అనేక మంది బద్వేలు మహిళలు మా వద్ద గతంలో వైద్యం చేసుకుని వెళ్ళారు. వారంత చక్కగా సంతానంతో వున్నారు. ఇకపోతే మీ నలుగురు స్నేహితులకు ఇలా జరగడం అంతా యాధృచ్ఛికం. మరొక విషయం ఏమంటే మహిళలకు మాత్రమే ఇలాంటి సమస్య వచ్చిందంటున్నారు. అది నిజం కాదు. ఒకసారి మీ భర్తలకు కూడా సరైన పరీక్షలు నిర్వహిస్తే సంతాన రాహిత్యానికి అసలైన సమస్య ఏదో ఇట్లే తెలిసిపోతుంది. అలాగే సంతాన రాహిత్యానికి స్త్రీలు మాత్రమే కారణం కాదు. అది కేవలం వొట్టి అపోహ మాత్రమే. స్త్రీ సంతానానికి జన్మనిస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా ఆమెలో లోపం వుంది కాబట్టి బిడ్డల్ని కనలేకపోతోందంటారు. అది తప్పు. సెక్స్ జీవితంలో మగవాడిలోని వీర్య సామర్థ్యాన్ని బట్టి కూడా పిల్లలు పుడుతుంటారు. కాబట్టి అతని వీర్యంలో శుక్రకణాలు సంవృద్ధిగా లేనపుడు కూడా పిల్లలు పుట్టే అవకాశం వుండదు. పిల్లలు పుట్ట లేదంటే వెంటనే ఆడవాళ్ళ మీద పడకూడదు. ఇలా ఆడవాళ్ళ మీద నిందలేయడం వల్ల మన చుట్టుప్రక్కల ఇళ్ళల్లో కలతలు రేగి కొట్టుకుంటున్న సంఘటనలు చెప్పలేనన్ని. పిల్లలు పుట్టకపోవడానికి కారణాల్లో 35 శాతం ఆడవాళ్ళ లోపంగాను, మరో 35 శాతం మగవాళ్ళ లోపంగాను, మిగిలిన 30 శాతం ఇద్దరిలోని లోపాలు గాను, గుర్తించవచ్చు.

యికపోతే మీ సమస్య విషయానికి వస్తే మీకు పెళ్ళయ్యి సంవత్సరం దాటిందన్నారు. సాధారణంగా పెళ్ళయ్యి ఏడాది దాటిన సంతానవంతులు కాలేదంటే తప్పకుండా మీ దంపతుల్లో వుండే అనారోగ్య లోపంగా మీరు గుర్తించాలి. ఫెర్టిలిటీ సెంటర్లలో మీరిద్దరూ క్షుణంగా పరీక్షలు చేసుకోవడం ద్వారా పిల్లలు కలగకపోవడానికి అసలైన కారణాలు ఏమిటో నిర్ధారణ అవుతాయి. మీలో లోపం వుండచ్చు. లేదా మీ భర్తలో లోపం వుండచ్చు. అయితే ఇప్పుడు అందుబాటులో వున్న ఆధునిక సాంకేతి పరిజ్ఞానం ద్వారా అధిక శాతం దంపతులను సంతావంతుల్ని చేయడానికి అవకాశాలు వున్నాయి. పలురకాల చికిత్సా పద్ధతులు, మందులు, పరీక్షలు అందుబాటులో వున్నాయి. వీటి ద్వారా తప్పకుండా సంతానం కలగకపోవడానికి అనారోగ్య సమస్య ఏది వుందో తెలుసుకుని వాటిని వెంటనే చికిత్స ప్రాంతాలను బట్టి సంతానవంతులు కావడం కాకపోవడం అనేది వుండదు.

ప్రపంచంలో ఎక్కడో ఆయా ప్రాంతాల్లోని ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్ల కొంత శాతం వుండవచ్చు. అంతేగాని మిగిలిన ప్రాంతంలో దంపతులిద్దరిలో శారీరకంగా తలెత్తిన పునరుత్పత్తి సమస్యల మీదనే సంతాన సమస్య ఆధారపడి వుంటుందని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. భువనేశ్వరి మీ సమస్య పరిష్కరించదగినదే. మీరు ఏదైన ఫర్టిలిటి సెంటర్‌కు వచ్చినట్లయితే మరింత వివరంగా మీ సందేహాలకు సమాధానాలు దొరుకుతాయని మేము ఆశిస్తున్నాను.

ADVT

మాతృత్వ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్

తిరుపతి

మాతృత్వ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
మా భూమి టవర్స్, డోర్ నెం: 18-1-302ఎ/ఎ1
భవాని నగర్, కెటి రోడ్, తిరుపతి ఫోన్ : 9849330660

కోరమంగళ

మాతృత్వ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
సైట్-2, బి బ్లాక్, 100 ఫీట్‌రోడ్, కోరమంగళ ఎక్స్‌టెన్షన్,
బెంగుళూరు. ఫోన్: 09108446553

బెంగుళూరు

మాతృత్వ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
57/1, ఈస్ట్‌పార్క్‌రోడ్, మల్లేశ్వరం,
బెంగుళూరు. ఫోన్: 09108446553

హొసూరు

విజయ్ సృష్టి ఫెర్టిలిటి సెంటర్,
నెం: 76, ఓల్డ్ బెంగుళూరు రోడ్, హొసూరు
ఫోన్: 09944827846

కర్నూలు

మాతృత్వ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
డోర్‌నెం. 50-760, ఫస్ట్ ఫ్లోర్, విశ్వభారతి హాస్పిటల్ లేన్,
గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ఫోన్: 9491491911

ప్రొద్దుటూరు

పద్మ టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
ప్రొద్దుటూరు, కడప జిల్లా.
ఫోన్ : 9100775988, 9704555302

త్వరలో!.. హైదరాబాదు. ఫోన్: 9000028457

టీటీడీ పరిధిలో నాల్గు శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయాలు ఉన్నాయి. ఇందులో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి, అప్పలాయగుంట అభయమూర్తి ప్రసన్న వేంకటేశ్వరుడు, శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరుడు, శ్రీకాళహస్తి సమీపంలోని తొండమనాడులోని శ్రీదేవి, భూదేవి సహిత పెరుమాళ్ ఉన్నాయి.

ఆభరణాల ఆనందనిలయుడు

బంగారు, వజ్ర, వైఢూర్య, మరకత, మాణిక్యాదుల అభరణాలు అలంకరణలో దేదీప్యమానంగా దర్శనమిస్తూ శ్రీ వేంకటేశ్వర స్వామివారు కొలిచిన భక్తుల కోర్కెలు తీరుస్తూ తిరుమల ఆలయంలో కొలువైనాడు. నాడు ఆకాశ రాజు నుంచి నేటి వరకు స్వామివారికి సమర్పించిన అమూల్యమైన ఆభరణాలు కానుకల రూపంలో స్వామి ఖజానాలో చేరిపోతున్నాయి. సాక్షాత్తూ స్వామికి అలంకరించే ఆభరణాలతోపాటు బాంకుల్లో డిపాజిట్ల రూపంలోని సుమారు 11 టన్నుల పైబడి బంగారం నిల్వల మదింపు అమూల్యం. ఆభరణాల జాబి తాను టీటీడీ సిద్ధం చేసి భద్రపరిచింది. అందులో గర్భాలయ మూలమూర్తి అలంకరణలో అతిముఖ్యంగా 120, ఉత్సవవరులైన శ్రీదేవి, భూదేవి మలయ ప్పస్వామివారికి 383 ఆభరణాలు వాడుతున్నారు.

ఆ జాబితాలోని ఆభరణ విశేషాలేమిటో తెలుసుకుందాం!!

మూలవర్ల అలంకరణకు విశేష ఆభరణాలు

- బంగారు పీతాంబరం, బంగారు కవచం – 19.410 కేజీలు
- నవరత్నాలు పొదిగిన పెద్ద కిరీటం – 13.374 కేజీలు
- వజ్రాలు పొదిగిన వామ్‌చెట్ బంగారు కటి హస్తం – 8.129 కేజీలు
- బంగారు సాలిగ్రామాల హారం – 8.150 కేజీలు
- వజ్రాలు పొదిగిన బంగారు కత్తి – 7.420 కేజీలు
- 108 బంగారు శంఖాలు – 6.100 కేజీలు
- వైకుంఠ హస్తం చైనుతో సహా – 5.908 కేజీలు
- మకర కంఠి మొదటిభాగం – 5.616 కేజీలు
- బంగారు గొడుగు – 5.530 కేజీలు
- జెమ్‌చెట్ శంఖు – 4.013 కేజీలు
- జెమ్‌చెట్ చక్రం – 4.077 కేజీలు
- జెమ్‌చెట్ రెండు కర్ణపత్రాలు – 3.100 కేజీలు
- రెండు బంగారు నాగాభరణాలు – 3.320 కేజీలు
- పచ్చలు, తెలుపు, ఎరుపు రాళ్ల పొదిగిన బంగారు కిరీటం – 3.145 కేజీలు

శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప ఆభరణాలు

- మలయప్పస్వామివారి బంగారు కవచాలు – 3.990కేజీలు
- శ్రీదేవి అమ్మవారి తొమ్మిది బంగారు కవచములు – 2.400 కేజీలు
- భూదేవి అమ్మవారి తొమ్మిది బంగారు కవచములు – 2.430 కేజీలు
- పద్మపీఠం – 2.869కేజీలు
- కొలువు శ్రీనివాసమూర్తి బంగారు తోరణం – 2.090 కేజీలు
- బంగారు పద్మాలు – 2.313 కేజీలు
- నూతన యజ్ఞోపవీతం – 2.043 కేజీలు
- 108 లక్ష్మీ డాలర్ల హారం – 2.560 కేజీలు
- బంగారు చేతి గంట – 2.794 కేజీలు
- కెంపులు పొదిగిన వైకుంఠ హస్త నాగాభరణం – 2.100 కేజీలు
- కెంపులు పొదిగిన బంగారు కఠికాహస్త – నాగాభరణం – 2.070 కేజీలు
- రత్నాలు పొదిగిన వజ్ర కవచ కిరీటం – 2.750 కేజీలు
- వజ్రాల కిరీటం – 2.935 కేజీలు
- బంగారు బిందె – 2.370 కేజీలు
- బంగారు గిన్నెలు – 2.080 కేజీలు
- బంగారు గోముఖ పళ్లెం – 2.085 కేజీలు
- శ్రీరాములవారి బంగారు ధనుస్సు, ఇతర ఆభరణాలు – 1.202 కేజీలు
- బంగారు తట్ట – 1.029 కేజీలు
- రత్నాలు పొదిగిన బంగారు నడుము వజ్రకవచం – 1.831 కేజీలు
- రత్నాలు పొదిగిన బంగారు కంఠ వజ్రకవచం – 1.661 కేజీలు
- రత్నాలు పొదిగిన బంగారు పాదపద్మ వజ్రకవచం – 1.495 కేజీలు
- రత్నాలు పొదిగిన బంగారు వెనుక వజ్రకవచం – 1.837 కేజీలు
- సీమ కమలాలు పొదిగిన హారం – 1.020 కేజీలు
- మకర కంఠి రెండవ భాగం – 1.552 కేజీలు
- బంగారుపళ్లెం – 1.195 కేజీలు
- వజ్రాలు పొదిగిన బంగారు కాసుల దండ – 1.955 కేజీలు
- సీమకమలాలు, పచ్చలు, కెంపులు పొదిగిన బంగారు కిరీటం – 1.893కేజీలు
- మకర కంఠి మూడవ భాగం – 1.434 కేజీలు
- బంగారు చెంబు – 1.020 కేజీలు ❖ బంగారు బెత్తం – 1.380 కేజీలు
- రత్నాలు చెక్కిన బంగారు కిరీటం – 1.185 కేజీలు
- రాళ్లకొండై బంగారు కిరీటం – 1.365 కేజీలు
- బంగారు కిరీటం – 1.190 కేజీలు ❖ బంగారు బిందె–1.995కేజీలు
- ఉత్సవవర్ల బంగారు కిరీటం–1.170 కేజీలు

ఫన్‌డే మీద మీ అభిప్రాయాలను, సూచనలను మాకు తెలియజేయండి. ప్రియదర్శిని రామ్, ఎడిటర్, ఫన్‌డే, సాక్షి దినపత్రిక, 6-3-249/1, రోడ్ నం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ – 34. funday.sakshi@gmail.com

భయపెట్టే వ్యాధులకు నమ్మకమైన వైద్యం

హెచ్ఐవి... ప్రాణాలు తీసే వ్యాధి. హెచ్ఐవి ఉందని తెలిస్తే ఇక మరణం తప్పదనే నిర్ణయానికి కూడా వస్తుంటారు. నిజానికి హెచ్ఐవి ఉందని తెలిసాక మందులు వాడకుండా ఉంటే మరణం తప్పదు. రోగని రోధక శక్తి తగ్గిపోయి అవకాశ వ్యాధులు విజృంభిస్తాయి. అయితే హోమియో మందులు వాడటం వల్ల రోగనిరోధక శక్తి తగ్గకుండా చూసు కోవచ్చు. ఫలితంగా అవకాశ వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. హోమియో మందులు వాడితే ఎన్నేళ్లయినా హెచ్ఐవి వ్యాధి ఏమీ చేయ లేకపోతుంది. చేయాల్సిందల్లా అనుభవజ్ఞుడైన హోమియో వైద్యుని పర్య వేక్షణలో క్రమం తప్పకుండా మందులు వాడటమే. హెచ్ఐవి అంటే మ రణం తప్పదనే నిర్ణయానికి రాకుండా హోమియో వైద్యంపై నమ్మకం ఉంచితే అదే మీ జీవితాన్ని నిలబెడుతుంది.

హెర్పిస్ సింప్లెక్స్

సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటేనే శృంగారం తాలూకు సంతృప్తి లభిస్తుంది. సుఖవ్యాధులతో బాధపడుతుంటే ఇక సంతృప్తి ఎక్కడుంటుంది. హెర్పి స్‌తో బాధపడే వారిలో ఇదే పరిస్థితి ఉంటుంది. వీరిలో పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమిస్తుంది.

హోమియో చికిత్స :

హోమియో మందులతో రోగనిరోధక శక్తి బలపడుతుంది. తద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. వైరల్‌లోడ్ బాగా తగ్గిపోతుంది. హెర్పిస్ నివారణకు కూడా హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది.

సీజన్ మారితే తుమ్ములా?

సీజన్ మారినప్పుడల్లా కొందరిలో విపరీతంగా తుమ్ములు వస్తుం టాయి. ఇది మామూలే అని మిన్నకుంటారు. కానీ అదే సమస్య సైనసైటి స్‌గా మారే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఆస్తమాగా కూడా మారవ చ్చు.

సైనసైటిస్ ప్రారంభంలో ముక్కులో నుంచి నీరు కారడం, ముక్కు దిబ్బడ, తలనొప్పి, తరువాత దశలో ముక్కులో దుర్వాసన, తీవ్రమైన తల నొప్పి వంటి లక్షణాలుంటాయి. ప్రారంభంలో తుమ్ములు క్రమంగా ఆస్త మాగా మారడం జరుగుతుంది.

కారణాలు : సైనస్‌లో ఉండే డిఫెన్స్ మెకానిజం చాలా వరకు సూక్ష్మక్రి ములు శరీరంలోకి రాకుండా అడ్డుకుంటుంది. కానీ 5 మైక్రాన్ల కన్నా తక్కువ ఉండే పార్టికల్స్ సైనస్‌లో ఆగకుండా నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లిపోతాయి. వీటిని బయటకు పంపించడానికి శరీరం ప్రయత్నిస్తుంది. ఫలితంగానే తుమ్ములు వస్తుంటాయి. అంతేకాకుండా ప్రిజర్వేటివ్స్ వాడిన ఆహారపదార్థాలు తినడం, వాతావరణ కాలుష్యం, ఇంట్లో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దుమ్ము, ధూళి ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉండటం వంటివి ఆస్తమాకు కారణమవుతాయి.

లక్షణాలు : ఆస్తమాలో కనిపించే ప్రధాన లక్షణాలు దగ్గు, ఆయాసం. పిల్లికూతలు కూడా ఉంటాయి. కొంత మందిలో దగ్గు మాత్రమే ఉంటుంది. దీంతోపాటు ఛాతీ పట్టేసినట్లుగా ఉంటుంది. పిల్లి కూతలు ఉన్నంత మాత్రాన ఆస్తమాగా నిర్ధారణకు రాకూడదు.

హోమియోతో దూరం :

సైనసైటిస్, ఆస్తమా సమస్యలు హోమియోతో శాశ్వతంగా పోతాయి. మళ్లీ తిరగబెట్టడం అంటూ జరగదు. ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్‌లు ఉండవు.

Dr. K Ravikirane

M.D.,M.sc(psych), P.G(virology)LONDON

గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్

మాస్టర్స్ హోమియోపతి

అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం,తిరుపతి

Ph: 7842 108 108, 7569 108 108

తలనొప్పితో ఎన్నాళ్లు బతుకీడుస్తారు?

ఒకరోజు తలనొప్పి ఉంటేనే ఏ పనిచేసుకోలేకపోతాం. అలాంటిది రోజుల తరబడి తలనొప్పి వేధిస్తుంటే ఇక ఎలా బతుకీడుస్తారు? ఏ పనీ చేసుకోలేక, ఉద్యోగానికి సెలవులు పెట్టలేక నానా ఇబ్బందులు పడతారు. ఈ సమస్యలన్నీ మైగ్రేన్ తలనొప్పితో బాధపడే వారిలో కనిపిస్తుం టాయి. వీరిలో తలనొప్పితో పాటు వాంతులు, తలతిరగడం వంటి లక్షణాలుంటాయి. ఏ పని చేసుకోలేకపోతారు. నెలలో 10 రోజులు ఆఫీసుకు సెలవు పెట్టాల్సి వస్తుంది. ఏదైనా పనిచేస్తున్నప్పుడు తలనొప్పి మరింత తీవ్రమవుతుంది. తీవ్రమైన తలనొప్పి వల్ల ఏ పనీ చేసుకోలేకపోతాను. వికారం, వాంతులు, వెలుతురు చూడలేకపోవడం, శబ్ధాలను వినలేకపోవడం వంటి లక్షణాలు ఉంటాయి.

కారణాలెన్నో...: సైనసైటిస్, తీవ్రమైన ఒత్తిడికి గురయ్యే వారిలో తలనొప్పి ఉంటుంది. కాబట్టి ముందుగా కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి.. మెదడులో కొన్ని రకాల కెమికల్స్ విడుదల కావడం, రక్తనాళం ఎన్‌లార్జ్‌మెంట్ కావడం వంటివి తలనొప్పికి కారణమవుతుంది. అలర్జీ, లైట్, పెర్‌ఫ్యూమ్, స్ట్రెస్, స్మోకింగ్, ఆల్కహాల్, సమయానికి తినకపోవడం వంటి కారణాలు అందులో ఉంటాయి.

హోమియోతో మాయం : మైగ్రేన్ సమస్యకు ఇతర చికిత్సా విధానాల్లో పరిష్కారం లేదనే చెప్పవచ్చు. ఇతర చికిత్సల్లో లక్షణాలు తగ్గించేందుకు చికిత్స ఇస్తారే తప్ప మూలకారణాన్ని తొలగించేలా చికిత్స ఉండదు. నాలుగు రోజుల తరువాత మళ్లీ మామూలే అవుతుంది. కానీ హోమియో చికిత్స అలా కాదు. మూలకారణాన్ని తొలగిస్తుంది. మైగ్రేన్‌కు కారణమవుతున్న నరాలను సాధారణ స్థితికి తీసుకువస్తుంది. కెమికల్స్ విడుదలను అడ్డుకుంటుది. ఫలితంగా మైగ్రేన్ సమస్య శాశ్వతంగా తగ్గిపోతుంది. సమస్య మళ్లీ పునరావృతం కావడం అంటూ ఉండదు.

హెపటైటిస్ వైరస్‌తో సహజీవనమా?

హెపటైటిస్ అంటే కాలేయంలో కణాలు వాచిపోయి ఫైబ్రోసిస్, సిర్రోసి స్‌కు దారితీస్తుంది. దీంతో కాలేయ పనితీరు మెల్లగా తగ్గి ప్రాణాంతకంగా మారుతుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత శాశ్వత పరిష్కారాన్ని చూపే చికిత్స ఇతర వైద్యవిధానాలలో లేదు. కానీ హోమియో వైద్యంలో అద్భుత మైన చికిత్స ఉంది.

ఇవీ కారణాలు : ఎక్కువ మందితో సెక్సువల్ కాంటాక్ట్ పెట్టుకోవడం, అపరిచితుల నుంచి సేకరించిన రక్తం అంటే హెపటైటిస్ వైరస్ ఉన్న రక్తాన్ని ఎక్కించడం, స్వలింగ సంపర్కం, ఒకరు వాడిన సిరంజీలు మరొ కరు వాడటం వల్ల కూడా హెపటైటిస్ వచ్చే అవకాశం ఉంటుంది. తల్లి గర్భవతిగా ఉన్నపుడు ఈ వ్యాధి సోకినట్లయితే కడుపులోని బిడ్డకు కూడా సంక్రమించే అవకాశం ఉంటుంది.

లక్షణాలు :

ఆకలి లేకపోవడం, వాంతి వస్తున్నట్లుగా ఉండటం, ఒళ్లంత నొప్పులు, మూత్రం పచ్చగా రావడం జరుగుతుంది. తరువాత నెమ్మదిగా కామెర్లు మొదలవుతాయి. దీంతో పాటు చర్మంపై దద్దుర్లు కనిపిస్తాయి. హెపటైటిస్ బి వ్యాధి చాలా ఆలస్యంగా బయటపడుతుంది. కొన్ని సందర్భాలలో సంవత్స రాల తర్వాత బయటపడవచ్చు. దీన్ని క్రానిక్ ఇన్‌ఫ్లమేషన్ ఆఫ్ లివర్ లేదా క్రానిక్ హెపటైటిస్ అంటారు. వీరిలో కామెర్ల వ్యాధి తగ్గకుండా అలాగే ఉంటుంది.

హోమియో చికిత్స :

హెపటైటిస్ బి, సి వైరస్‌లు కాలేయంలో మల్టిపుల్ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దీన్ని రెప్లికేషన్ అంటారు. ఈ రెప్లికేషన్ అయ్యే పద్ధ తిని హోమియోపతి మందుల ద్వారా అడ్డుకోవచ్చు. అంతేకాకుండా పెరి గిన వైరల్ లోడ్‌ను రోగనిరోధక వ్యవస్థ ద్వారా సమర్థంగా అడ్డుకోవచ్చు.

ADVT

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో
అర్టికేరియా సమస్యకు సరైన వైద్యం

డా. శ్రీకాంత్ మోర్లావర్
CMD
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

మానవ శరీర అవయవాలలో చర్మం అతి పెద్దది మరియు శరీర అంతర్గత అవయవాలకు రక్షణ కవచం వంటిది. వాతావరణ మార్పులు, అలర్జీలు మరియు కొన్ని ఆటో ఇమ్యూన్ వ్యాధుల మూలంగా ఎన్నో చర్మ సమస్యలు ఎదురవుతుంటాయి. ఇవన్నీ కూడా ఒకేలా ఉండటంతో, ఎలాంటి చర్మవ్యాధితో బాధపడుతున్నామన్న విషయం తెలియక చాలామంది సతమతమవుతుంటారు. అలాంటి వాటిలో అర్టికేరియా ఒకటి. ఈ వ్యాధి తలెత్తిన వారి చర్మంపై ఉన్నట్లుండి దద్దుర్లు ఏర్పడటం, విపరీతమైన దురద మొ॥ ఇతర లక్షణాలు కనిపిస్తాయి. ఇవి కొన్ని నిమిషాల నుండి కొన్ని గంటల వరకు కనబడి, తదుపరి పూర్తిగా అదృశ్యమవుతాయి. మరికొందరిలో ఇవి దీర్ఘకాలికంగా కొనసాగుతాయి. వీటిని గుర్తించి, తగిన చికిత్స అందించకుండా నిర్లక్ష్యం చేస్తే, ఒక్కోసారి ఇవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ అర్టికేరియా వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవడం ఎంతైనా అవసరం.

అర్టికేరియా అనేది ఒక సాధారణ చర్మ సమస్య. ప్రతి ఐదుగురిలో ఒకరు తమ జీవితకాలంలో ఏదో ఒక సమయంలో ఈ సమస్య బారిన పడుతుంటారు. అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేసే ఈ సమస్య ప్రభావం స్త్రీ,పురుషులలో సమాన స్థాయిలో ఉంటుంది. అర్టికేరియాను 'హీవ్స్' అని కూడా అంటారు. దీని వలన చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు ఏర్పడతాయి. కొందరిలో ఇవి 24 గంటల లోపున వాటంతట అవే తగ్గిపోతుంటాయి కానీ కొందరిలో మాత్రం ఇవి దీర్ఘకాలికంగా కొనసాగటం జరిగినప్పుడు ఇది ఒక తీవ్రమైన సమస్యగా పరిణమిస్తుంది.

అర్టికేరియా 2 రకాలు: **(1) అక్యూట్ అర్టికేరియా:** అర్టికేరియా లక్షణాలు 6 వారాల కంటే తక్కువ రోజులు ఉన్నట్లయితే దానిని అక్యూట్ అర్టికేరియా అంటారు. ఇది అర్టికేరియా సమస్యను ప్రేరేపించే అంశాలు ఎదురైనప్పుడు కలుగుతుంది. **(2) క్రానిక్ అర్టికేరియా:** అర్టికేరియా సమస్య 6 వారాలకు మించి కొనసాగినట్లయితే దానిని క్రానిక్ అర్టికేరియా అంటారు. ఈ సమస్యకు గల ఖచ్చితమైన కారణాల పరంగా ఇంతవరకూ స్పష్టత లభించలేదు. కానీ ఈ సమస్యకు సంకేతాలుగా శరీరంలో అంతర్లీనంగా ఉండే వివిధ ఆరోగ్య సమస్యలు - అంటే ముఖ్యంగా థైరాయిడ్, లూపస్ మొదలైన వాటి వలన అర్టికేరియా ఉత్పన్నమయ్యే అవకాశం కలదు.

కారణాలు: మన శరీరానికి సరిపడని పదార్థాలు లోనికి ప్రవేశించినప్పుడు వాటికి ప్రతిస్పందనగా చర్మంలో శోథమును కలిగించే ప్రక్రియ ద్వారా, కొన్ని కణాలు హిస్టమిన్ మరియు ఇతర కెమికల్స్‌ను రక్తప్రసరణలోకి విడుదల చేయడం వలన అర్టికేరియా సమస్య ఏర్పడుతుంది. ఇది కొన్ని ఆటోఇమ్యూన్ వ్యాధుల వలన కూడా కలగవచ్చు. **ప్రేరేపితాలు:** నొప్పి నివారణకు ఉపయోగించే మందులు • కీటకాలు మరియు పరాన్నజీవులు • ఇన్‌ఫెక్షన్‌లు కలిగించే బ్యాక్టీరియా మరియు వైరస్‌లు • అధిక ఒత్తిడి, మితిమీరిన సూర్యకాంతి, ఎక్కువ వ్యాయామం, గోకడం వంటి చర్యలు • మద్యపానం మరియు కొన్ని ఆహార పదార్థాలు • అధిక లేదా అల్ప ఉష్ణోగ్రతలకు గురి కావడం • జంతుకేశాలు, పుప్పొడి రేణువులు వంటి అంశాలన్నీ అర్టికేరియాను ప్రేరేపిస్తాయి.

లక్షణాలు: చర్మంపై ఎరుపు లేదా చర్మపు రంగులో ఏర్పడే దద్దుర్లు విపరీతమైన దురదను కలిగిస్తాయి. • ఈ దద్దుర్లు నొప్పి లేదా మంటను కలిగి ఉంటాయి (Angioedema) • ఇవి కళ్ళ చుట్టూ, బుగ్గలపై, పాదాలు, చేతులు, పెదాలపై ఏర్పడతాయి. ముఖ్యంగా ఈ వాపు గొంతులో ఏర్పడితే, ఆ వాపు వాయుద్వారాలకు అడ్డుగా నిలవటం వలన, అలాంటి పరిస్థితి ఒక్కోసారి ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. • ఈ దద్దుర్ల పరిమాణం పెరగటం-తరగటం జరుగుతుంది మరియు వీటిని ప్రేరేపించే అంశాలకు గురి అయినప్పుడు ఆ తేడా కనిపిస్తుంది తదుపరి అదృశ్యమవుతూ ఉంటుంది. • ఈ దద్దుర్లపై ఒత్తిడిని కలిగించటం వలన ఇవి తెల్లగా మారడం వంటి లక్షణాలను గమనించవచ్చు.

వ్యాధి నిర్ధారణ పరీక్షలు: అక్యూట్ అర్టికేరియాను నిర్ధారించేందుకు సాధారణంగా ఎలాంటి వ్యాధి నిర్ధారణ పరీక్షల అవసరం ఉండదు. దీర్ఘకాలికమైన మరియు తరచూ పునరావృతమయ్యే అర్టికేరియాకు అవసరమయ్యే నిర్ధారణ పరీక్షలు - CBP, ESR, థైరాయిడ్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ (TSH) మరియు యాంటీ న్యూక్లియర్ యాంటీబాడీస్ ANA • అర్టికేరియల్ వాస్క్యులైటిస్‌ను నిర్ధారించుకోవడానికి పంచ్ బయాప్సీ పరీక్షను కూడా చేయవలసి ఉంటుంది.

హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స: కాన్‌స్టిట్యూషనల్ హోమియోపతిలో భాగంగా, సూక్ష్మీకరణ పద్ధతిలో తయారైన హోమియో మందులతో, రోగి శరీర రోగనిరోధక కణాలకు పునరుజ్జీవం కల్పించి, ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా 'అర్టికేరియా' సమస్యను పూర్తిగా నయం చేస్తారు. కేవలం హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో మాత్రమే లభించే ఈ విశిష్ట వైద్యరీతిలో వ్యాధి రీత్యా రోగి శరీర నిర్మాణం, వ్యక్తిగత మరియు మానసిక లక్షణాల పరిశీలన తదుపరి మాత్రమే అందించబడే చికిత్సతో 'అర్టికేరియా'ను పూర్తిగా నయం చేయటం జరుగుతుంది.

ADVT

టోల్ ఫ్రీ 1800 108 1212 | కన్సల్టేషన్ ఉచితం 955 000 1199 | www.homeocare.in

సంతాన, శృంగార సమస్యలకు ఆయుర్వేద చికిత్స

మన సమాజంలో పురుషులలో సంతానలేమి, సెక్స్ సమస్యలు అనేవి రోజురోజుకి పెద్ద సమస్యగా మారుతున్నవి. సెక్స్ సమస్యలలో అంగస్తంభన సమస్య, శీఘ్రస్ఖలన సమస్య సెక్స్ సంబంధ కోరికలు తగ్గడం అనేది సర్వసాధారణమైనవిగా పేర్కొనవచ్చును. పురుషులలో సంతానలేమితో బాధపడేవారు 15-20% వరకు, సెక్స్‌సమస్యలతో బాధపడేవారు 30-40% వరకు ఉన్నట్లు తెలుస్తుంది. పురుషులలో వయసుతోపాటు పై సమస్యలు కూడా పెరుగుతున్నాయి. పురుషులలో సంతానలేమికి వీర్యకణాల సంఖ్య పూర్తిగా లేకపోవడం, తక్కువగా ఉండటం, వీర్యకణాలకదలికలు తక్కువగా వుండడం, వీర్యకణాల స్వరూపం సరిగా లేకపోవడం, వీర్యకణాల విడుదల రవాణాలలో లోపాలు ప్రధానమైన లోపాలుగా పేర్కొనవచ్చును.

కారణాలు:- పురుషులలో సంతానలేమి, సెక్స్ సమస్యలకు శారీరక కారణాలు, మానసిక కారణాలు రెండింటిని కారణంగా పేర్కొనవచ్చును. మానసిక ఆందోళన, వాతావరణ కాలుష్యం, పొగ త్రాగడం, మద్యం సేవించడం, హార్మోనుల లోపాలు, అధికబరువు, మధుమేహము, అధిక రక్తపోటు, డిప్రెషన్, సుఖవ్యాధులు, నాడీ సంబంద వ్యాదులు మొదలుగునవి ప్రధానమైన కారణాలుగా పేర్కొనవచ్చును. పురుషులలో సంతానలేమికి వెరికోసీల్ కూడా ప్రధాన కారణంగా చెప్పవచ్చును.

డా॥ యం.నరసింహ
M.D (Ayurveda)
సెక్స్ & సంతాన సాఫల్య వైద్య నిపుణులు
యస్.బి.ఆయుర్వేదిక్ స్పెషాలిటీ క్లినిక్
జీన్స్ కార్నర్ ఎదురుగా, అమీర్‌పేట్, హైదరాబాద్
బ్రాంచెస్ : విజయవాడ, తిరుపతి.
9246564433, 9396564433

వ్యాధి నిర్ధారణ:- పురుషులలో సంతానలేమిని వీర్యపరీక్ష, హార్మోనుల పరీక్ష, స్క్రోటల్ డాప్లర్ స్టడీ ద్వారా వ్యాధి నిర్ధారణచేయవచ్చును. సెక్స్ సమస్యలను హార్మోనుల పరీక్ష, పెనైల్ డాప్లర్ ద్వారా వ్యాధి నిర్ధారణచేయవచ్చును. వృషణాలపై వెరికోసీల్‌ను గ్రేడ్-I, గ్రేడ్-II, గ్రేడ్-IIIలలో గుర్తిస్తారు, గ్రేడ్-I, గ్రేడ్-IIలకు సర్జరీ అవసరం ఉండదు, కాని గ్రేడ్ -III ఉన్నవారికి అవసరమైతే సర్జరీ చేయవలసి వుంటుంది. ఈ సర్జరీ చేసుకోవటం వలన ఫలితం చాలా తక్కువగా ఉంటుంది. పురుషులలో శీఘ్రస్ఖలన సమస్యకు స్టాప్&స్టార్ట్ టెక్నిక్, స్క్వీజ్ టెక్నిక్‌లు చికిత్సలో కొంత ఉపయోగకరంగా ఉంటాయి.

ఆయుర్వేద వాజీకరణ చికిత్స :- పురుషులలో సంతానలేమి, సెక్స్‌సమస్యలకు ఆయుర్వేదంలో ఎన్నో రకాల మంచి మందులు అందుబాటులో ఉండి మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఆయుర్వేదంలో పురుషులలో సెక్స్ సమస్యలు, సంతానలేమికి ప్రత్యేకంగా 'వాజీకరణచికిత్స' అనే విభాగమే కలదు, దీనిని బట్టి పై సమస్యలకుఆయుర్వేదం ఎంత ప్రధాన్యత ఇచ్చినదో తెలుస్తుంది. పై సమస్యలకు వాజీకరణఔషదాల ద్వారా మంచి పరిష్కారం లభిస్తుంది అనడంలో అతిశయోక్తిలేదు. ఆధునిక వైద్యంలో వీర్యకణాల సంఖ్య '0' ఉన్నవారికి, తక్కువగా ఉన్నవారికి ఐ.వి.ఎఫ్, ఇక్సి వంటి కృత్రిమ ప్రక్రియలు మాత్రమే అందుబాటులో ఉన్నవి, ఇవి పేద మధ్యతరగతి వారికి అందుబాటులో లేకుండా ఉన్నవి. కాని పై సమస్యలకు ఆయుర్వేద వైద్యం కొన్ని వేల సంవత్సరాల నుండి అందరికి అందుబాటులో ఉండి ఎలాంటి దుష్ఫలితాలు లేకుండా మంచి పరిష్కారాన్ని ఇస్తున్నది. ఈ ఆయుర్వేద వాజీకరణ చికిత్సను మంచి ఆయుర్వేద వైద్య నిపుణుల ద్వారా తీసుకుని మంచి ఫలితాలను పొందగలరు. ADVT

● ధనుర్మాసంలో వచ్చే 'ముక్కోటి'ని తిరుమలలో ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ వైకుంఠ ద్వారంలో భక్తులను అనుమతిస్తారు. ఏకాదశి, ద్వాదశిలో మాత్రమే వైకుంఠ ద్వారం తెరిచి ఉంటుంది.

తిరుమల ఆలయంలో ఆభరణాల లెక్కలివి

- శ్రీవారి మూలమూర్తి ఆభరణాలు - 120
- ఉత్సవ మూర్తులైన శ్రీదేవి, భూదేవి, మలయప్ప ఆభరణాలు-383
- రాఘోజీ వారి తిరువాభరణాల రిజిస్టర్- 07
- వెంకటగిరి రాజావారి తిరువాభరణాల రిజిస్టర్ - 11
- వెండి ఆభరణాలు - 223
- రాగి, ఇత్తడి, బంగారు తాపడం చేసిన వస్తువులు - 17
- ముల్లెలు - 09
- శ్రీవారి భాష్యకార్ల ఆలయానికి సంబంధించిన ఆభరణాలు, వస్తువులు -13
- రికార్డు రూములోపల గల ఆభరణాలు - 08
- తిరుమల శ్రీ భూ వరాహస్వామి ఆలయానికి చెందిన ఆభరణాలు - 28

తిరుపతి, అనుబంధ ఆలయాల్లో

- తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయానికి సంబంధించిన బంగారు వస్తువులు-128
- తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి వారి ఆలయానికి సంబంధించిన వెండి వస్తువులు-253
- తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలోని బంగారు, రత్నాల ఆభరణాలు-162
- అమ్మవారి వెండి ఆభరణాలు, ఇతర వస్తువులు-97
- అమ్మవారి ఆలయంలోని లోహవిగ్రహాలు, శిలా విగ్రహాలు - 23
- అమ్మవారి ఆలయంలోని రాగి, ఇత్తడి వస్తువులు-33
- తిరుచానూరు ఆలయంలోని శ్రీసుందరరాజ స్వామి ఆలయంలోని ఆభరణాల వస్తువులు-44
- శ్రీకపిలేశ్వర స్వామి ఆలయంలోని ఆభరణాలు, వస్తువులు-73
- పంచలోహ విగ్రహాలు-148
- కార్వేటి నగరంలోని శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలోని ఆభరణాల వస్తువులు-78
- వేణుగోపాలస్వామి వారి బంగారు తాపడం చేసిన ఉత్సవ మూర్తుల ఆభరణాలు, వస్తువులు-31
- నగరిలోని కరియ మాణిక్యస్వామి ఆలయంలోని ఆభరణాలు వస్తువులు-36
- బుగ్గ అగ్రహారంలోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలోని బంగారు, వెండి ఆభరణాలు వస్తువులు-13
- నారాయణవనం శ్రీకల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, సంబంధిత ఆలయాలలోని బంగారు, వెండి ఆభరణాలు వస్తువులు-92
- నారాయణవనం శ్రీ అవనాక్షమ్మ ఆలయంలోని ఆభరణాలు, వస్తువులు-13
- నాగలాపురంలోని వేదనారాయణ స్వామి ఆలయానికి సంబంధించిన బంగారు, వెండి, రాగి ఆభరణాలు-54
- తిరుపతి పాదాల మండపంలోని శ్రీవెంకటేశ్వరస్వామి

● కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సందర్భంగా గర్భాలయంలోని మూలమూర్తిపై కప్పిన మల్లెగుడారం వస్త్రాన్ని అర్చకులు తొలగిస్తారు. తర్వాత మూలమూర్తిపై ఎలాంటి దుమ్ము, ధూళి పడకుండా ఉండేందుకు ఉపరితల పైకప్పుకు అనుసంధానంగా దీర్ఘచతురస్రాకారపు 'కురాళం' అనే మఖమల్ వస్త్రాన్ని కడతారు.

వారి ఆలయంలోని ఆభరణాలు బంగారు, వెండి, రాగి ఆభరణాలు–71

- తిరుపతిలోని శ్రీకోదండరామ స్వామి ఆలయంలోని బంగారు, రాగి ఆభరణాలు –47
- వెండి ఆభరణాలు వస్తువులు–92
- శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోని బంగారు ఆభరణాలు–112 – వెండి, రాగి వస్తువులు–20
- ఉత్తరాంచల్ రాష్ట్రంలోని రుషికేష్ ఆంధ్రా ఆశ్రమానికి సంబంధించిన బంగారు, వెండి ఆభరణాలు–167
- అప్పలాయగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులు–56
- వాయల్పాడులోని శ్రీపట్టాభిరామ స్వామివారి ఆలయానికి సంబంధించిన బంగారు, వెండి ఆభరణాలు, వస్తువులు–77

శ్రీవారి ఆభరణాల విశేషాలెన్నెన్నో...

- విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవ రాయలు తిరుమలదేవుడికి వెలకట్టలేనన్ని ఆభరణరాశులను కానుకగా సమర్పించారు. ఇతర సామ్రాజ్యాలపై దాడులకు వెళ్ళి విజయుడై తిరిగి వస్తూ రాయలవారు స్వామివారిని దర్శించుకుని అమూల్యమైన ఆభరణాలు సమర్పించారు. వాటిలో అతిముఖ్యమైనవి.
- 13.360 కిలోలు బరువుగల 3,308 కారెట్లు కలిగిన నవరత్న కిరీటం, త్రిసర హారం, మూడుపేటల నెక్లెస్, ఇంద్రనీలాలు, గోమేధికాలు, మాణిక్యాలు, కర్పూర హారతి కోసం 25 వెండిపళ్ళాలు, శ్రీవారి ఏకాంత సేవకు అవసరమైన 374 క్యారెట్ల బరువు గల రెండు బంగారు గిన్నెలు. బంగారు తీగె, రత్నాలతో చేసిన కంఠాభరణాలు, బంగారు కత్తి, రత్నాలు, మణులు పొదిగిన ఒర, ఎర్రలు, పచ్చలు పొదిగిన 132 క్యారెట్లు బరువున్న కత్తి, పచ్చలతో తయారు చేసిన పిడి కత్తి, మణులతో తయారు చేసిన పిడికత్తి ఒర, 87 క్యారెట్ల బరువుగల మణుల పతకం.

శ్రీవారికి టీటీడీ తయారు చేయించిన ఆభరణాలు...

వజ్రకిరీటం	– 1940
వజ్రాల హారం	– 1954
వజ్రాల శంఖు చక్రాలు, కర్ణపత్రాలు	– 1972
వజ్రాల కటిహస్తం	– 1974
వజ్రాల కిరీటం	– 1986

(బరువు 13.360 కేజీలు, అప్పటి విలువ రూ.5 కోట్లు)

- శ్రీవారికి ఉన్న అరుదైన ఆభరణాల్లో గరుడ మేరు పచ్చ ఉంది. దీని బరువు 500 గ్రాములు.
- స్వామివారికి అధికారికంగా ముఖ్యమైన ఏడు కిరీటాలు ఉన్నాయి. వీటితోపాటు వినియోగంలోలేని పురాతన కిరీటాలు పదుల సంఖ్యలో ఉన్నాయి. 20 ముత్యాల హారాలు, 50 కాసుల దండలు, ఉత్సవ విగ్రహాలకు మరో ఏడు కిరీటాలు ఉన్నాయి. వీటిలో వజ్రకిరీటం, గద్వాల మహారాణి కిరీటం ముఖ్యమైనవి. ఒకేరకమైన ఆభరణాలు రెండు నుంచి మూడు సెట్లలో అనేక ఆభరణాలు ఉన్నాయి.

స్వచ్ఛ భారత్... స్వచ్ఛతిరుమల

● నిత్య జనసందోహంతో కూడిన తిరుమల క్షేత్రంలో టీటీడీ కార్పొరేట్ స్థాయిలో పరిశుభ్రత అమలు చేస్తోంది. టీటీడీతోపాటు ఔట్ సోర్సింగ్ సంస్థలతో వందశాతం పారిశుద్ధ్యం నిర్వహించే ఏర్పాట్లు చేసింది. కేంద్రప్రభుత్వ స్వచ్ఛభారత్ మిషన్‌కి తిరుమల ఎంపిక కావడంతో ప్రభుత్వరంగ సంస్థలు కోలిండియా, ఓఎన్‌జీసీ సామాజిక బాధ్యతగా నిధులు మంజూరు చేస్తున్నాయి. తిరుమలలో చేపట్టాల్సిన పలురకాల అభివృద్ధి పనులకు అవసరమైన రూ.26 కోట్ల ప్రతిపాదనలు

సిద్ధం చేసింది ● మురుగు నీటి శుద్ధి ద్వారా సమకూరిన 5 ఎంఎల్‌డీ నీటిని తిరిగి ఉద్యానవనాలు, శ్రీగంధం మొక్కలు, ఘాట్‌రోడ్లకు ఇరువైపులా మొక్కల పెంపకానికి వాడుతున్నారు. ఇందుకోసం రూ.6 కోట్లు, ఘన వ్యర్థాల నిర్వహణకు రూ.1.5 కోట్లు, ప్రస్తుత విద్యుత్ బల్బుల స్థానంలో ఎల్ఈడీ బల్బులు అమర్చేందుకు రూ.5.5 కోట్లు ఖర్చవుతోంది ● కాలుష్యాన్ని నివారించేందుకు ఎలక్ట్రిక్ బస్సులు, బ్యాటరీ కార్ల వినియోగానికి రూ.6 కోట్లు ఖర్చవుతుంది ● భక్తులకు పరిశుద్ధ తాగునీటిని అందించడానికిగానూ మరో 20 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు రూ.2 కోట్లు ఖర్చవుతోంది. ఈ పనులు పూర్తి చేసేందుకు టీటీడీ ప్రణాళికలు సిద్ధం చేసింది.

www.contourshyd.com



కాస్మటిక్ సర్జరీతో ముక్కుకు మెరుగులు

నా వయస్సు 20 సంవత్సరాలు, నాకు చట్టి ముక్కులా ఉంటుంది. ఈ వయస్సులో దీన్ని కాస్మటిక్ సర్జరీ ద్వారా సరిచేయవచ్చా? ముక్కుమీద మచ్చలు ఏర్పడతాయా? ఎన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాలి?

ఎత్తు తక్కువగా ఉండే ముక్కును శాడిల్‌నోస్ అంటారు. ఇది పుట్టుకతో వచ్చేదే తప్ప ఎటువంటి వ్యాధి కాదు. చూడడానికి అందంగా కనబడాలంటే చిన్న ఆపరేషన్ చేయించుకోవచ్చు. ఒక్కరోజులో ఆపరేషన్ చేయించుకుని వెళ్ళిపోవచ్చు. ఎముకమీద గ్రాఫ్ట్ సహాయంతోగాని ఎత్తు పెంచుతారు. ముక్కును వ్యక్తి రూపునుబట్టి ఏ పద్ధతిలో చేయాలన్నది నిర్ణయిస్తారు. మచ్చలు ఏర్పడవు. సర్జరీకి 45 నిమిషాల నుండి ఒక గంట సమయం పడుతుంది. ముక్కు సామాన్య పెరుగుదల పూర్తయిన తర్వాత అంటే 15 నుండి 20 సంవత్సరాలు నిండిన తర్వాతా ఎప్పుడైన చేయించుకోవచ్చు.

నా వయస్సు 15 సంవత్సరాలు, నా ముక్కు కొన భాగం మందంగా, గుండ్రంగా ఉంటుంది. ప్లాస్టిక్ సర్జరీ చేస్తే సన్నగా అవుతుందా? మచ్చలు ఏమైన ఏర్పడతాయా?

ముక్కు కొన లావుగా ఉండటానికి రెండు కారణాలు ఉంటాయి. ఒకటి ముక్కు కొనమీది చర్మము కొవ్వుతో కూడి లావుగా ఉండటం, రెండవది చర్మం క్రింద ఉండే కార్టిలేజ్ ఆకారం మామూలుకన్నా వెడల్పుగా ఉండటం, రెండువైపులవీ ఒకదానికొకటి దూరంగా ఉండటం. చర్మాన్ని ఒక పరిమితికన్నా పలుచన చేయలేము. అందువల్ల చాలా మందంగా చర్మం ఉంటే కొంతవరకు మాత్రమే సన్నబడుతుంది. చర్మం క్రింది కొవ్వును పూర్తిగా తొలగించవచ్చు. మచ్చలు ఏర్పడవు. దీన్ని రైనోప్లాస్టి ఆపరేషన్ అంటారు.

డా॥ వై. వెంకట రమణ
MBBS, MS, DNB, M Ch,
ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జన్

కాంటూర్స్ ప్లాస్టిక్ & ఇస్థటిక్ సర్జరీ సెంటర్
కె.బి.ఆర్ పార్క్ ఎదురు, పార్క్ వ్యూ ఎస్టేట్, రోడ్ నం. 2, బంజారా హిల్స్, హైదరాబాద్
ఫోన్: 040-2354 2351, సెల్: 95026 90770 www.contourshyd.com

ఆలయానికి ఉత్తర ఈశాన్యదిశలో పుష్కరిణి ఉంది. 1.5 ఎకరాల వైశాల్యమున్న ఈ కోనేటి మధ్యలో క్రీ.శ 1468లో సాళువ నరసింగరాయలు నివాళీ మండపాన్ని నిర్మించారు. క్రీ.శ.15వ శతాబ్దంలో పుష్కరిణికి తాళ్ళపాక వారు మెట్లను నిర్మించి నివాళీ మండపాన్ని బాగు చేయించారు.

వేంకటేశ్వరుని సేవలో

వేయేళ్ల రామానుజుడు

ధర్మానికి హాని కలిగినపుడు భగవంతుడు అవతరిస్తాడని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. కలియుగంలో ధర్మోద్ధరణకు శ్రీమహావిష్ణువు ఉద్యుక్తుడయ్యాడు. త్రేతాయుగంలో శ్రీరామునికి లక్ష్మణుడిగా సేవలందించిన తన ప్రియ భక్తుడైన ఆదిశేషుడిని భగవద్రామానుజులుగా అవతరింపజేసి ధర్మరక్షకుయ్యాడు. కారణజన్ముడైన రామానుజుడు ధర్మరక్షణకు బీజాలు నాటి, సనాతన హైందవ ధర్మరక్షణతోపాటు సాంఘిక అసమానతలను రూపుమాపి సమతాభావాన్ని చాటారు. వైదిక ధర్మాన్ని విశ్వవ్యాపితం చేసి ఆదర్శప్రాయుడయ్యారు. తిరుమల క్షేత్రాన్ని విష్ణు క్షేత్రంగా నిరూపించారు. విశిష్టాద్వైత సిద్ధాంతంతో భక్తి మార్గాన్ని విస్తృతం చేశారు. శ్రీభాష్యాది గ్రంథాలతో ఆత్మతత్వాన్ని ఆవిష్కరించారు.



తిరుమల ఆలయంలో రామానుజాచార్యుల ఉత్సవ మూర్తి

కేశవసోమయాజి, కాంతిమతి దంపతులకు శ్రీరామానుజులు క్రీ.శ. 1017వ సంవత్సరంలో పింగళనామ సంవత్సరం చిత్తిర (మేష) మాసం ఆర్ద్రానక్షత్రంలో కంచి సమీపంలోని శ్రీపెరుంబుదూరులో జన్మించారు. వీరి మేనమామ తిరుమలనంబి (శ్రీశైలపూర్ణులు). ఆయన తిరుమల నుంచి శ్రీపెరుంబుదూరు వచ్చి, బాలునిలోని దివ్య తేజస్సు, లక్షణాలు గుర్తించి 'ఇళైయాళ్వార్' (రామానుజుడు– లక్ష్మణుడు) నామకరణం చేశారు. ఐదేళ్లకు అక్షరాభ్యాసం, ఎనిమిదేళ్లకు ఉపనయనం చేశారు. వేదాది విద్యలన్నీ కారణజన్ముడైన రామానుజునికి కరతలామలకాలయ్యాయి. పదహారేళ్ల ప్రాయంలో ఆయనకు వివాహం జరిగింది. భార్య పేరు రక్షకాంబ. రామానుజులు కంచిలో యాదవప్రకాశుల దగ్గర వేదాంత విద్యను అభ్యసించారు. రామానుజుడి మేధావిలాసానికి పెద్దలు ముచ్చటపడేవారు. యాదవప్రకాశులు ఉపనిషత్ వాక్యాలకు చెప్పే వ్యాఖ్యానాలను రామానుజులు నిశితంగా గమనించేవారు. కొన్ని సందర్భాల్లో యాదవప్రకాశుల వివరణ సమంజసంగా తోచనప్పుడు తానే బుద్ధియుక్తంగా వివరణ ఇచ్చేవారు.

అత్యుత్తమ శిష్యుడు

ఆచార్యులు ఎంతటి కఠిన పరీక్ష పెట్టినా, దానికి నిలవడం ఉత్తమ శిష్య లక్షణం. గోష్ఠీపురం (తిరుక్కోట్టియూర్) అనే ఊరిలో గోష్ఠీపూర్ణులు (తిరుక్కోట్టియూర్ నంబి) వద్ద శ్రీకృష్ణ చరమ శ్లోకం 'సర్వధార్మాన్ పరిత్యజ్య' అనే గీతాశ్లోకంలోని అపూర్వ అర్థాలు నిక్షిప్తమై ఉన్నాయని రామానుజులు తెలుసుకున్నారు. వాటిని స్వయంగా గ్రహించేందుకు తిరుకోట్టియార్ వెళ్లారు. నంబి మాత్రం రామానుజుడిని పరీక్షించారు. ''ఈసారి కాదు, మళ్లీ రండి'' అంటూ పద్దెనిమిది పర్యాయాలు పరీక్షించినా.. ఏమాత్రం విసుగు చెందకుండా రామానుజుడు శ్రీరంగం నుంచి తిరుక్కోట్టియూర్‌కు వెళ్లి నంబికి విశ్వాసానికి కల్గించారు. తర్వాత వారి ద్వారా చరమశ్లోకార్థాలను గ్రహించి, అత్యుత్తమ శిష్యుడిగా ప్రఖ్యాతి గడించారు.

ఆదర్శవంతమైన ఆచార్యుడు

తాను నేర్చిన విద్యను శిష్యులకు కూలంకషంగా ఉపదేశించడం ఉత్తమ ఆచార్య లక్షణం. తిరుక్కొట్టియూర్ నంబి చరమ శ్లోకార్థాలను ఉపదేశించేటపుడు, యోగ్యతను పరీక్ష చేయకుండా వాటిని ఎవ్వరికీ చెప్పవద్దని రామానుజుల దగ్గర ప్రమాణం చేయించుకొన్నారు. కానీ, తనకు ఆంతరంగిక

తెల్లమచ్చలకు పర్‌ఫెక్ట్ మందు ల్యూకోకిట్

ఫోన్: 8886222294 /88862222 95
SMS:LUKO to 56070, www.ayushmall.com

ఏ వ్యాధినయినా దాని మూలాలు తెలుసుకోగలితే ఆ వ్యాధిని సగం నయం చేసినట్లే. నిజానికి, ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో రకాల వైద్య విధానాలు ఉన్నాయి. కాకపోతే వ్యాధి మూలాల్ని గుర్తించలేకపోవడం లోనే చాలా సార్లు విఫలమవుతున్నాయి. ఏళ్ల తరబడి మందులు ఇస్తూనే ఉన్నాయి తప్ప వ్యాధిని వేళ్లతో పెకిలించలేకపోతున్నాయి. ఆయుర్వేద శాస్త్రం మాత్రం 5 వేల సంవత్సరాల క్రితవే సమస్త వ్యాధుల మూలాలు తెలుసుకోగలిగింది. అందుకే ఆయుర్వేద శాస్త్రం ఏ వ్యాధిని ముందు ఉంచినా ఆ వ్యాధి కారణమేమిటో తెలియదని చెప్పదు. అన్నోన్ కాజ్, ఇడియోపతిక్ కాజ్ అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయదు. ఆ క్రమంలోనే తెల్లమచ్చల వ్యాధి (ల్యూకో డెర్మా) రావడానికి గల మూలకారణం తెలుసు కాబట్టే ఆ వ్యాధిని నయం చేయడానికి సిద్ధమయ్యింది. ఆ స్ఫూర్తితోనే శ్రీ ధన్యసాయి ఆయుర్వేదిక్ ఫార్మసీ నేడు తెల్ల మచ్చల వ్యాధిని సమూలగా నయం చేయగల 'లూకోకిట్' అనే అద్భుతమైన ఔషధాన్ని తయారు చేసింది. ఆయుర్వేద శాస్త్రం సూచించిన కొన్ని అరుదైన వనమూలికల నుంచి తయారైనదే ఈ లూకోకిట్ మందు. తెల్ల మచ్చల వ్యాధి ఎప్పటికీ తగ్గదనే నిరాశా నిస్పృహల నుంచి బయటపడి, ఈ ఔషధాన్ని వాడి చూడండి. అబ్బుర పరిచే ఫలితాలను మీరే కళ్లారా చూస్తారు.

తెల్లమచ్చలు ఎందుకొస్తాయి?

మన పరిసరాలన్నీ ఎలాగూ కలుషితమయ్యాయి. చివరికి నిత్యం మనం తీసుకునే ఆహార పదార్థాలు కూడా కలుషితమయమే అయ్యాయి. ఈ కలుషితాలతో మన శరీరమంతా విషతుల్యమే అయిపోతోంది. ఫలితంగా మనలోని వ్యాధినిరోధక శక్తి గణనీయంగా తగ్గిపోతోంది. అంతకన్నా ముందు శరీరంలో పేరుకుపోయిన విషపదార్థాలు రక్తంలోకి ప్రసరించడం వల్ల రక్తం లోని హీమోగ్లోబిన్ నిలువలు పడిపోతున్నాయి. దీనివల్ల శరీరంలోని మెలినిన్ తగ్గిపోయి చర్మం తన సహజవర్ణాన్ని కోల్పోతుంది. ఆ తర్వాత క్రమంగా శరీరం మీద తెల్ల మచ్చలు మొదలవుతాయి. దీనికి తోడు పగలూ రేయీ నాలుగు గోడల మధ్యనే గడిచిపోతుండటం వల్ల నానాటికీ సూర్యరశ్మికి అంటే ఉదయ కిరణాలకు మనిషి దూరమవతన్నాడు. దీనివల్ల చర్మానికి వర్ణాన్నిచ్చే మెలినోసైట్స్ తగ్గిపోతాయి. ఫలితంగా చర్మం మీద తెల్లమచ్చలు మొదలవుతాయి. అయితే, ఏ కారణంగా వచ్చిన తెల్ల మచ్చలైనా లూకోకిట్ మదులతో మటమాయవవుతాయి. లూకోకిట్ మందు చర్మానికి పూర్వ వర్ణాన్నిచ్చే మెలినిన్ ఈ ఔషధం తయారు చేస్తుంది.

ఎలా వాడాలి?

లూకోకిట్‌లో మూడు రకాల ట్యాబ్లెట్లు ఉంటాయి. వీటిని ఉదయం, సాయంత్రం భోజనం తర్వాత వేసుకోవాలి. వీటితో పాటు చర్మం మీద పూసేందుకు కలర్ కాట్ ఎల్, కలర్ కాట్ ఎల్ మిక్స్ ద్రావణాల కలయికలతో చర్మానికి సహజ వర్ణాన్నిచ్చే ఈ లూకోకిట్ ఔషధం తయారు చేయబడింది. ఈ ద్రావణాన్ని తెల్ల మచ్చలు ఏర్పడిన చోట అప్లై చేసి 10 ంచి 15 నిమిషాల పాటు ఎండలో ఉండాలి. రోజూ ఉదయం, సాయంత్రం ఈ మందును వాడితే తెల్ల మచ్చలు కనుమరుతవుతాయి. ఇలా అనుక్షణం వేధిస్తూ వచ్చిన తెల్ల మచ్చలు చూద్దామన్నా కనిపించకుండా మాయమవుతాయి.

సొరియాసిస్ అనగానే గుండెలు బాదుకుంటారెందుకు?

డాక్టర్ పూజారి రవికుమార్
ఆర్ కె ఆయుర్వేదిక్ అండ్ సొరియాసిస్ సెంటర్
క్లినిక్స్: హైదరాబాద్,విజయవాడ, వైజాగ్, హన్మకొండ,కర్నూలు, తిరుపతి
ఫోన్స్: 98492 54587, 040-23057483

ఎవరో మిమ్మల్ని భయ పెడుతూ ఉండవచ్చు ఈ వ్యాధి ఎప్పటికీ పోదని. నిజానికి సొయాసిస్ అలాంటి అంతు చిక్కని వ్యాధి ఏమీ కాదు. కాకపోతే ఈ వ్యాధి లక్షణాలను తగ్గించే వరకే వైద్యులు పరిమితమైతే అది జీవితాంతపు సమస్యగానే మిగిలిపోవచ్చు. అలా కాకుండా వ్యాధిని ఆమూలాగ్రం పరిశీలించి చికిత్స చేస్తే దాన్ని తుద ముట్టించడం అసాధ్యమేమీ కాదు. నిజానికి సొరియాసిస్ వ్యాధికి చికిత్స చేసే చాలా మందికి ఆ వ్యాధి రావడానికి గల కారణమేమిటో స్పష్టంగా తెలియదు. అలా కారణం తెలియకుండానే ఏవో మందులు రాస్తే ఏ వ్యాధి అయినా ఎలా తగ్గుతుంది? వైద్య చికిత్సల్లో వైఫల్యమే తప్ప సొరియాసిస్ శాశ్వతంగా తగ్గకపోవడానికి వేరే కారణమేమీ లేదు. అయితే ఈ వ్యాధి చాలా శక్తివంతమైనదనే విషయంలో ఎటువంటి సందేహమూ లేదు ఎదుకంటే సొరియాసిస్‌కు సప్తధాతువులనూ ధ్వంసం చేసే గుణం ఉంది. ఇలా ధాతువుల ధ్వంసం అయ్యే కొద్దీ శరీరంలో వాతం పెరగుతూ వెళుతుంది. దీనివల్ల పిత్తం, కఫం కూడా సమస్థితిని కోల్పోతాయి. ఫలితంగా కేవలం చర్మమే కాదు. శరీర అంతర వ్యవస్థ అంతా అస్తవ్యస్తమై పోతుంది. ఇదే సమయంలో దురద, మంటలు ఎక్కువైపోయి, నిద్రపట్టని పరిస్థితి ఏర్పడతుంది. తిండి మీద ధ్యాస లేకుండా పోతుంది. ఈ పరిణామాలతో ఆ వ్యక్తి రోగనిరోధక శక్తి అంతా అడుగంటి పోతుంది. నాడీ వ్యవస్థ అంతా నిర్జీవంగా మారుతుంది. ఇదంతా తీవ్రమైన మానసిక ఒత్తిడికి కారణమవతుంది. ఒత్తిళ్లు సహజంగానే హార్మోన్ వ్యవస్థనంతా కుప్పకూలుస్తాయి. సొరియాసిస్ సమూలంగా తగ్గాలంటే ఈ దెబ్బ తిన్న వ్యవస్థలన్నింటినీ తిరిగి నిలబెట్టాలి. ఇతర వైద్య విధానాల్లో ఇదేమీ జరగడం లేదు. అందుకే అక్కడ సొరియాసిస్ తగ్గడం లేదు. .

సొరియాసిస్ వ్యాధిని జీవితాంతపు సమస్య అనుకున్న వారంతా ఆయుర్వేద చికిత్స తీసుకున్నాక సొరియాసిస్ వ్యాధికి అంత సీన్ లేదని బలంగా చెబుతారు

ఆయుర్వేదమే అసలైన వైద్యం

సొరియాసిస్‌ను కేవలం చర్మ సమస్యగా కాకుండా మొత్తం శరీర వ్యవస్థ సమస్యగా గుర్తించి ఆయుర్వేదం చికిత్స చేస్తుంది. అందుకే బాహ్య చికిత్సలకే పరిమితం కాకండా, పంచకర్మ చికిత్సలను ఇందులో భాగం చేస్తుంది. దీనివల్ల శరీరంలో పేరుకుపోయిన వ్యర్థ, విషపదార్థాలు బయటికి వెళతాయి. దాంతో కుంటుపడిన రోగ నిరోధక వ్యవస్థ మళ్లీ ఉత్తేజితమవుతుంది. అదే అదనుగా .సప్తధాతువులు, నాడీ వ్యవస్థ చక్కబడే ఔషధాలు ఇస్తాం. సమగ్రమైన ఈ చికిత్సలతో కేవలం 25 రోజుల్లోనే సొరియాసిస్ మచ్చలు బాగా తగ్గుతాయి. అయినా ఆ తర్వాత మరో మూడు నాలుగు మాసాల పాటు మందులు తీసుకోవాలి. అంతటితో సొరియాసిస్ సమస్య సమూలంగా తొలగిపోతుంది. అప్పటిదాకా సొరియాసిస్ వ్యాధిని జీవితాంతపు సమస్య అనుకున్న వారంతా సొరియాసిస్ వ్యాధికి అంత సీన్ లేదని బలంగా చెబుతారు.

ADVT

శ్రీవారి ఆలయంలో లడ్డూల తయారీకి వాడాల్సిన సరుకుల మోతాదును 'దిట్టం' అంటారు. దీనిని తొలిసారిగా టీటీడీ ధర్మకర్తల మండలి 1950లో నిర్ణయించింది. ఆలయ అవసరాలతోపాటు పెరుగుతున్న భక్తుల అవసరాలకు అనుగుణంగా దిట్టాన్ని పెంచుతూ వచ్చారు. ప్రస్తుతం 2001లో సవరించిన దిట్టాన్ని అనుసరిస్తున్నారు. దీనినే పడితరం దిట్టం స్కేలు అని పిలుస్తున్నారు.

శిష్యులు కూరేశులు, దాశరథికి ఆ అర్థాలను తెలుపకుండా ఉండలేనని, అందుకు అనుజ్ఞ ఇవ్వవలసినదని ప్రార్థించారు. నంబి సమ్మతిని పొంది తర్వాత వారికి ఉపదేశించారు.

సహ జనులపై సమతాభావం

కర్ణాటకలోని వైష్ణవ క్షేత్రం మేల్కోటె. అక్కడి అర్చామూర్తి మరుగున పడిపోయిన విషయాన్ని భగవానుడు స్వప్నంలో రామానుజులకు సాక్షాత్కరింపజేయగా, మేల్కోటెను పాలించే విష్ణువర్ధనుడి సహకారంతో ఆ మూర్తిని కనుగొని, ఆలయంలో పునఃప్రతిష్ఠించారు.

ఈ కృషిలో తమకు సహకరించిన వారు ఆలయప్రవేశార్హత లేనివారుగా పరిగణింపబడే ఒక తెగ వారిపట్ల కృతజ్ఞత వ్యక్తీకరించారు. వారికి సంవత్సరంలో ఒకనాడు ఆలయంలో ప్రవేశించి, స్వామిని దర్శించుకొనే అవకాశాన్ని కల్పించారు. కాంచీపూర్ణులనే యామునుల శిష్యులు బ్రాహ్మణేతర కులానికి చెందినవారు. వారి శుద్ధమైన జ్ఞానాన్ని, అనుష్ఠానాన్ని రామానుజులవారు గుర్తించారు. కానీ, ఆకాలంలో సమాజంలోని కట్టుబాటును ఆచరించిన నంబి సున్నితంగా తిరస్కరించినా రామానుజులు మాత్రం సమతావాదాన్ని వీడలేదు. ప్రతిదినం కావేరీనదిలో స్నానం చేసి తిరిగి వచ్చేటపుడు రామానుజులు ధనుర్దాసు చేతిని ఆసరాగా తీసుకుని తిరిగి వచ్చేవారట.

సకలశాస్త్ర పండితుడు

శాస్త్రాలు అధ్యయనం చేయడం వేరు, అంశాల అనుకూల తర్కాలు ప్రయోగించి వాదించడం వేరు. ఈ సామర్థ్యం రామానుజులకు మెండుగా ఉండేది. తిరుమల ఆలయంలోని అర్చామూర్తి శ్రీవేంకటేశ్వరుడు శంఖచక్ర హస్తుడై ఉండేవాడు కాడు. ఈ కారణంచేత తిరుమలలోని మూర్తి ఎవరు? అనే విషయంలో అభిప్రాయ భేదాలు ఏర్పడ్డాయి. వీటిని పరిష్కరించి, యథార్థ నిర్ణయం చేయడం కోసం తిరుమల ప్రాంతాన్ని పాలించే యాదవరాజు రామానుజులను ఆహ్వానించటంతో తిరుపతికి వచ్చారు. పురాణాగమాలు, ఆళ్వార్ల ప్రబంధాల ప్రమాణాల ప్రకారం ''తిరుమలలోని మూర్తి శ్రీవేంకటేశ్వరుడే'' అని నిరూపించారు. ఈ వాద ప్రతివాదాలన్నీ రామానుజుల శిష్యులైన అనంతాచార్యులు తన 'శ్రీవేంకటాచలేతిహాసమాల' అనే గ్రంథంలో విశదీకరించారు.

రచనా నైపుణ్యం

రామానుజులు గొప్ప కవి కూడా. గీతా భాష్యంలో, శ్రీ భాష్యంలో, వేదార్థ సంగ్రహంలో పలుచోట్ల గల రామానుజుల సూక్తులు ఈ విషయాన్ని రుజువు చేస్తున్నాయి. రామానుజులు బ్రహ్మసూత్రాలకు విశిష్టాద్వైతపరంగా

శ్రీ పెరుంబుదూరులోని రామానుజుడు

భాష్యాన్ని విరచించి, దాన్ని కాశ్మీర్‌లోని శారదా పీఠానికి సమర్పించారు. శారదాదేవి దానిని శిరసావహించి, ''భాష్యమంటే మీదే భాష్యం. మీరే భాష్యకారులు. ఇకపై మీ భాష్యం శ్రీ భాష్యమనే పేరులో ఖ్యాతి పొందుతుంది.'' అని ప్రశంసించి, హయగ్రీవుల అర్చామూర్తిని రామానుజులకు బహూకరించారు.

ఇతర సంప్రదాయానికి చెందిన విద్వాంసులు సైతం రామానుజుల శ్రీభాష్య రచనలోని మాధుర్యాన్ని మెచ్చుకుని 'శ్రీవైష్ణవకాదంబరి' అనే బిరుదుతో ప్రశంసించడం శ్రీ భాష్య ఘనతను, విశిష్టతను వ్యక్తం చేస్తున్నది.

ద్రావిడభాషా ప్రావీణ్యం

రామానుజులకు ద్రావిడభాషలో పాండిత్యం లేదని, అందువల్లనే వారు తమ గ్రంథాలను సంస్కృతంలో మాత్రమే రచించారని, ద్రావిడ గ్రంథాన్ని దేనినీ రచించలేదని కొందరి వాదన. కానీ. ఆళ్వార్ల ప్రబంధాలకు వ్యాఖ్యానాలు రచించిన శ్రీవైష్ణవ గురు పరంపరలోని పలువురు పూర్వాచార్యులచే తమ వ్యాఖ్యలలో నూటికిపైగా గల సందర్భాలలో రామానుజులు ఆయా ఆళ్వార్ల పాశురాలను విలక్షణమైన రీతిలో అన్వయించారు. అపూర్వమైన అర్థాలను తెలిపారు. ఇవన్నీ రామానుజుల వారి ద్రావిడ భాషాపాండిత్యానికి, సందర్భోచిత సమన్వయ సామర్థ్యానికి చిహ్నాలు.

ఆలయ నిర్వహణలో సంస్కరణలు

శ్రీరంగంలోని శ్రీరంగనాథస్వామి ఆలయ కైంకర్య నిర్వహణలో రామానుజుల కాలానికి ముందు పలు లోపాలు ఉండేవి. తన శిష్యుడైన కూరేశులద్వారా రామానుజులు ఆలయ నిర్వహణలో పలు సంస్కరణలు చేపట్టారు. ఆ విధంగానే తిరుమల ఆలయంలో కూడా పలు ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను సంస్కరించి సరిచేశారు. మేల్కోటె ఆలయంలో కూడా 52 మంది శ్రీవైష్ణవ కుటుంబాలను ద్రావిడ దివ్యక్షేత్రాల నుంచి రప్పించి, వారిని ఆయా సేవలలో నియమించారు. ఇప్పటికీ అక్కడ ఆ వ్యవస్థ కొనసాగుతుండటం విశేషం. సింహాచలం, శ్రీకూర్మం, అహోబిలం మొదలైన క్షేత్రాల్లోనూ తగిన సంస్కరణలను చేశారు.

వైష్ణవాలయాల్లో జీయర్ వ్యవస్థకు పునాది

రామానుజులు తిరుమల ఆలయంలో పలు సమయాచారాలను సంస్కరించారు. వ్యవస్థను సుస్థిరం చేశారు. వాటి నిర్వహణ బాధ్యతను తమ శిష్యులైన అనంతాచార్యులకు అప్పగించి, శ్రీరంగానికి వెళ్ళిపోయారు. కొంతకాలానికి అనంతాచార్యులు వృద్ధులైనందున, ఆ బాధ్యత కోసం అనంతాచార్యుల శిష్యులైన విష్వక్సేన ఏకాంగి అనే బ్రహ్మచారిని నియమించారు. ఆయనకు సన్యాసాశ్రమాన్ని ఇప్పించారు. శ్రీ వేంకటనాథ శఠగోపయతి అనే పేరు పెట్టి, ఆలయ కైంకర్య బాధ్యతను అప్పగించారు.

శ్రీవైష్ణవ సన్యాసికి తమిళంలో 'జీయర్' అని పేరు. మొదట ఒక జీయర్‌ను మాత్రమే నియమించినా, తర్వాత ఆ జీయర్‌కు ఉత్తరాధికారి(చిన్నజీయర్)గా ఇంకొకరిని కూడా నియమించారు. తర్వాత ఈ విధమైన జీయర్ వ్యవస్థ శ్రీరంగం, తిరునారాయణపురం (మేల్కోటె)లో, కంచిలో కూడా ఏర్పడిన ఈ వ్యవస్థ ఈనాటికీ ఈ క్షేత్రాలలో కొనసాగుతోంది. జీయర్ పర్యవేక్షణలో ఆ ఆలయాల సమయాచారాల నిర్వహణ సాగుతుండటాన్ని నేటికీ గమనించవచ్చు.

శ్రీవేంకటేశ్వరస్వామి సేవలో ..

వైకుంఠంలో ఆదిశేషుడుగా, తర్వాత త్రేతా యుగంలో లక్ష్మణుడిగా, ద్వాపరయుగంలో బలరామునిగా, కలియుగంలో భగవద్రామానుజులుగా అవతరించారు. తన నూట ఇరవై ఏళ్ల ధార్మిక జీవనంలో అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రాచీనమైన వైష్ణవమతాన్ని ఉద్ధరించారు. సంఘం చేత వెలివేయబడిన నిమ్న కులాలవారికి శ్రీవైష్ణవ మత స్వీకార అర్హతను కలిగించి, దాదాపు సహస్రాబ్ది కిందటే సాంఘిక సంస్కరణలకు నాంది పలికారు. సనాతన వైదిక సంస్కృతి, హైందవ ధర్మాన్ని పరిపుష్టం చెయ్యడానికి ఆసేతు హిమాచలం పర్యటించారు. శ్రీవైష్ణవ సిద్ధాంతానుసారంగా వ్యాఖ్యాన గ్రంథాలు రచించారు. ఎన్నో వైష్ణవ ఆల

● ప్రతి యేటా బ్రహ్మోత్సవాల్లో చక్రస్నానం కార్యక్రమాన్ని, ఫాల్గుణ మాసంలో తెప్పోత్సవాలను నిర్వహిస్తారు. ఇక్కడ స్నానమాచరించటం ద్వారా సుఖశాంతులతోపాటు మోక్ష మార్గం సిద్ధిస్తుందని విశ్వాసం.

యాలను, శ్రీవైష్ణవ క్షేత్రాలను అభివృద్ధి చేశారు. ఆయా క్షేత్రాల్లో, ఆలయాల్లో అస్తవ్యస్తంగా, అసమగ్రంగా ఉన్న పూజలు, ఉత్స వాలు, ఆగమశాస్త్రాల నియమానుసారం సంప్రదాయబద్ధంగా తీర్చిదిద్దారు.

తిరుమల వేంకటాచల క్షేత్రంలో అర్చనాది కార్యక్రమాలను, ఉత్సవాలను పటిష్ఠం చేశారు. తిరుమల క్షేత్రంలో వైకుంఠనాథు డైన శ్రీనివాసుడే సాలగ్రామ శిలామూర్తిగా వెలిశాడని, ఆ స్వామే మళ్లీ విఖనస మహర్షిగా అవతరించి, తన అర్చనా విధానాన్ని ఏర్పాటు చేసుకున్నాడని, వైఖానస ఆగమం ప్రకారమే పూజలు జరిపి తీరాలని నిర్ణయించారు. శేషాచలక్షేత్రానికీ శేషాంశంతో అవ తరించిన రామానుజులవారికీ విడదీయరాని, విడదీయలేని దివ్య అనుబంధం పెనవేసుకుంది.

మోకాళ్లతో పాకుతూ తిరుమల కొండకు

తిరుమలకొండ సాక్షాత్తూ 'శ్రీనివాస పరబ్రహ్మ' అని ఆళ్వార్లు కీర్తించారు. వాళ్లలో కొందరు తిరుపతికి వచ్చినా, కొండ కింద నుంచే నమస్కరించారు. వాళ్ల అభిప్రా యాన్ని రామానుజులు కూడా



మోకాళ్ళ పర్వతం వద్ద త్రోవభాష్యకారుల సన్నిధి

మోకాళ్ల పర్వతంలో కొలువైన త్రోవ భాష్యకారులు

భగవద్రామానుజులవారు శ్రీభాష్య గ్రంథాలను విరచించ టంతో భాష్యకారులుగా ప్రసిద్ధి పొందారు. యాత్రలో మూడు మార్లు పాదాలతో తిరుమల కొండమెట్లను తొక్కకుండా మోకాళ్లతో మాత్రమే దేకుతూ, కొండకు వచ్చారు. అలా వెళు తున్న సమయంలో 'మోకాళ్ల మెట్టు' దగ్గర కొద్దిసేపు వారు విశ్రాంతి తీసుకొన్నారు. అందుకు గుర్తుగా ఆ తరువాతి కాలంలో ఆ దివ్య స్థలంలో రామానుజులవారి విగ్రహం ప్రతి ష్ఠింపబడింది. వారినే 'త్రోవభాష్యకారులు' అని అంటారు. త్రోవభాష్యకారులకు ప్రతిరోజు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి నివేదనలు చేస్తారు.

గౌరవించి, అనుసరించారు. కొండను పాదాలతో తొక్కుతూ వెళ్ల కూడదని నిశ్చయించారు. గురువు తిరుమలనంబి, శిష్యుడైన అనంతాళ్వారు, ఆలయంలో జరిగే అర్చనాదులు తీర్చిదిద్దాలంటూ చేసిన అభ్యర్థన మేరకు భగవద్రామానుజులవారు కేవలం మూడు సార్లు మాత్రమే తిరుమల కొండపైకి వచ్చారు. అది కూడా మోకా ళ్లతో పాకుతూ కఠోరదీక్షతో మాత్రమే కొండ మీదకు వెళ్లారు.

శ్రీనివాసుడికి శంఖచక్రాలంకరణ

పరమభక్తుడైన తొండమాన్ చక్రవర్తికి శత్రువుల నుంచి రక్షణగా

వాస్తు వీక్షణం

వాస్తు విద్వాన్, సాయిశ్రీ
గౌ॥డా॥ దంతూరి పండరీనాథ్

శ్రేష్ఠమైన ఆకృతులు

ఏ ఆకృతి గల స్థలమైతే, అందు నివ సించు వారికి మరియు యజమానులకు సత్ఫలితములనొసగుతుందో, అట్టి ఆకృతి గల స్థలములు **'ప్రశస్తాకృతులు'** లేదా **'శ్రేష్ఠమైన ఆకృతులు'** గల క్షేత్రములుగా నిర్ధారింపబడినవి. సత్ఫలితములంటే **'కష్టనష్టములు రావు'** అని కాదు. శ్రేష్ఠమైన ఆకృతులు, కర్మానుసారం కలుగు కష్టన ష్టములను తట్టుకుని నిలబడగలిగే శక్తిని కలుగజేస్తాయి. **భరింపనలవికాని మనస్తా పములు, మనో వికారములు, దారిద్ర్యము, అనారోగ్యములు, స్పర్థలు, అనేక రకముల దృష్టి దోషములు మొదలగువాటి 'తీవ్ర తలను తగ్గించి కాపాడబడటమే సత్ఫలిత ములుగా' అనుకోవచ్చును.** ధనం, ధాన్యం, పశు, పుత్ర, ఆరోగ్యం, ఆయుష్షు అభివృద్ధి చెందబడటం ముఖ్యమైన సత్ఫలితము లుగా భావించవచ్చును. శ్రేష్ఠమైన ఆకృతుల గురించి **'విశ్వకర్మ ప్రకాశిక'** వాస్తు గ్రంథంలో ఇలా తెలుపబడింది.

శ్లో॥ చతురశ్రా మహాధన్యా ద్విపాభా
ధనదాయినీ।
సింహాభా సుగుణాన్ పుత్రాన్ వృషాభా
పశువృద్ధిదా॥
వృత్తా సద్విత్తదా భూమిర్భ
ద్రపీఠనిభా తథా।
త్రిశూలయరూపా వీరాణా
ముత్పత్తర్థ సౌఖ్యదా॥
లింగాభా లింగినాం శ్రేష్ఠ ప్రసాద
ధ్వజ సిన్నిభా।
పదన్నోతిం ప్రకురుతే కుంభాభా
ధనవర్ధినీ॥

తా॥ మిక్కిలి శ్రేష్ఠమైన భూమి ఏదంటే... **'నాలుగు సమకోణములు కలిగిన భూమి'** అని చెప్పబడినది. **ఏనుగు ఆకారముగానున్న భూమి- ధనమును కలుగజేస్తుంది. సింహాకారము** గానున్న భూమి- మంచి గుణవంతులగు పుత్రులను కలుగజేస్తుంది. **వృషభాకారముగా**నున్న భూమి- పశువృద్ధిని కలుగజేస్తుంది. **వృత్తాకారాముగా** నున్న భూమి- యోగ్య మైన ధనమును కలుగజేస్తుంది. **భద్రపీఠా కారముగా**నున్న భూమి- ఐశ్వర్యమును కలుగజేస్తుంది. **త్రిశూలాకారముగా** నున్న భూమి- వీర పుత్రులను, ధనమును సౌఖ్యమును కలుగజేస్తుంది. **లింగాకార ముగా**నున్న భూమి- లింగాధారులకు, వీరశైవులకు ప్రశస్తమైనది. **ప్రాసాదాకా రము, ధ్వజాకారము, కుంభాకారము** గల భూమి అభివృద్ధిని, ధన వృద్ధిని, పదోన్నతిని కలుగజేస్తుంది.

విశ్లేషణ: నాలుగు సమకోణముల భూమి అంటే చతురస్రాకారము, లేదా దీర్ఘచతురస్రాకారము గల భూమి (AB). దీర్ఘచతురస్రాకారములో కూడ 1:2 నిష్ప త్తిలో ఉన్న భూమి శ్రేష్ఠమైనది(B). ఉత్తర ముఖము : తూర్పు ముఖము 1:2 నిష్ప- త్తిలో ఉన్న భూమి అతి శ్రేష్ఠమైనదిగా చెప్పబడినది(C).





పైన పేర్కొనబడిన ఆకృతులు క్షేత్రములకే గాని గృహములకు కాదు. ఉదా:- ఏనుగు ఆకారము గల భూమి యందు ఏనుగు ఆకా రము గల గృహమును నిర్మించజాలము. సమిష్ఠి భూమి యొక్క **'స్థూల ఆకారము'** గజ, సింహ, వృషభ ము॥ ఆకృతులతో ఉన్నప్పటికీ, గృహ నిర్మాణమునకు ఉపయోగపడు **'స్వల్ప స్థలములు'** చతురస్ర, లేదా దీర్ఘచతురస్రా కారములనే పోలి ఉండును. స్థూలాకార భూమి యొక్క మరియు గృహము యొక్క సమన్వయ ప్రభావంతో ఫలితాల హెచ్చు తగ్గులు అనుభవంలోకి వస్తాయి.

వచ్చేవారం... మరిన్ని శ్రేష్ఠాకృతులు

దంతూరివారి 'విశాఖ'లో వాస్తు పర్యటన: అక్టోబర్ నెల
విశాఖ: 02, 03 ఆది, సోమ
Cell: 988 544 6501, 988 544 9458

మీ ప్రశ్నలు పంపించవలసిన చిరునామా : వాస్తుసాయి సేవా ఆశ్రమం
వాస్తు వీక్షణం, 3-2-4, కింగ్స్‌వే, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - 500003.
For Personal Visits & Appointments
Cell: 988 544 6501, 988 544 9458
Ph : 040 - 2781 7446, email : saisrivastu@hotmail.com

తిరుమల శ్రీవారి ఆలయంలో మూలమూర్తితోపాటు మరో నలుగురు మూర్తులు ఉన్నారు. భోగ శ్రీనివాసునికి నిత్యసేవలు, కొలువు శ్రీనివాసునికి లెక్కల అప్పగింతలు, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇక భక్తుల కోర్కెలు తీర్చే భారం మాత్రం మూలమూర్తి వెంకన్నదే.

తిరుమల నంబి

ఆకాశగంగ తీర్థంతో తిరుమలనంబి వంశీయులు

తీర్థ జలాలతోనే శుక్రవారాభిషేకం

ఆలయంలోని శ్రీవారి శుక్రవారం అభిషేకంలో పాప వినాశతీర్థం, ఆకాశగంగ తీర్థం, బంగారు బావి తీర్థాలు ఉపయోగించవచ్చని రామానుజులు తీర్మానించారు. శుక్రవారం జలకైంకర్యం నిర్వహించే తిరుమలనంబి వంశీయులు ఘనంగా స్వాగత సత్కారాలతో ఆలయ చందన తాంబూలాదులతో సత్కరించాలని నిర్ణయించారు.

శ్రీవేంకటేశ్వరస్వామి తన శంఖుచక్రాలను బహూకరించారు. మళ్లీ తిరిగి ఇవ్వడానికి రాగా, వాటిని ఈ కలియుగంలో ధరించ నంటూ స్వామి స్వీకరించలేదు. అందువల్ల శంఖుచక్రాలు లేని తిరుమలలోని అర్చామూర్తి శివుడని వీరశైవులు వాదించారు. వారి వాదనను రామానుజులు ఖండించారు. వక్షఃస్థల మహాలక్ష్మితో విరాజిల్లుతూ ఉన్న ఈ స్వామి వారికి, తన తపశ్శక్తి చేత శంఖుచక్రాలను స్వయంగా స్వామివారే ధరించునట్లు చేసి ఆ అర్చామూర్తి సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అంశ అయిన శ్రీవేంకటేశ్వర స్వామివారే అని నిరూపించారు. తిరుమలను వైష్ణవ క్షేత్రంగా ప్రతిష్ఠించిన ఘనత శ్రీరామానుజులవారిదే.

బంగారు వ్యూహలక్ష్మి

శ్రీవారి వక్షఃస్థలంలో ఉన్న 'వ్యూహలక్ష్మి'ని భక్తులందరూ దర్శించడం కుదరదు. అందుకే రామానుజులు 'బంగారు లక్ష్మి' ప్రతిమను అలంకరింపజేశారు. ఆనాటినుంచి నియమబద్ధంగా వక్షఃస్థల లక్ష్మితో కూడి ఉన్న శ్రీనివాసునికి శుక్రవారంనాడు మాత్రమే అభిషేకం జరగాలని నిర్ణయించి అమలు చేయించిన ఘనత రామానుజుల వారిదే.

ఏడాదిపాటు సహస్రాబ్ది ఉత్సవాలు

రామానుజాచార్యులవారి సహస్రాబ్ది ఉత్సవాలను టీటీడీ ఏడాదిపాటు నిర్వహిస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద ఈ ఏడాది మే 10న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా సంచార ప్రచార రథాన్ని సిద్ధం చేశారు. రథం వెనుక వైపు శ్రీవేంకటేశ్వర స్వామివారు, రామానుజులవారు, పక్కభాగంలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన మలయప్పస్వామి, రామానుజులవారి ఉత్సవమూర్తులను ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ మే 10న ప్రారంభించిన ఈ సంచార రథం 108 దివ్యదేశాలలో పర్యటించి, రామానుజ తత్వానికి ప్రచారం కల్పించనుంది.

శ్రీవిల్లిపుత్తూరు గోదాదేవి మాలల అలంకరణ

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవంలో ఐదవ రోజున గరుడోత్సవంనాడు శ్రీ విల్లిపుత్తూరు గోదాదేవి ధరించిన పూలమాలను తెచ్చి శ్రీవారికి ధరింపజేసే ఏర్పాటుతోపాటు, తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోని ఆండాళ్ ధరించిన పూలమాలను, కనుమ పండుగ రోజున గోదాకళ్యాణం రోజున తిరుమలకు తెచ్చి శ్రీవారికి సమర్పించే ఏర్పాటును రామానుజులవారు చేశారు. తిరుమల శ్రీస్వామి పుష్కరిణి ఒడ్డున ప్రాచీనమైన యోగ నరసింహస్వామి శిలావిగ్రహం పూజాపురస్కారాలు లేకుండా ఉండేది. ఆ మూర్తిని ఆలయంలో ప్రతిష్ఠింపజేసి, నిత్యనివేదనాదులను ఏర్పాటు చేశారు శ్రీరామానుజులు.

గోవిందరాజస్వామి విగ్రహ ప్రతిష్ఠ

రామానుజుల వారు తిరుపతి పుణ్యక్షేత్రంలో గోవిందరాజ స్వామిని ప్రతిష్ఠించారు. తర్వాత ఆ ఆలయం ఉత్తరోత్తరాభివృద్ధిని కాంక్షిస్తూ, గోవిందరాజస్వామికి దక్షిణ దిక్కులో గోదాదేవిని ప్రతిష్ఠించారు. ఆ ఆలయం చుట్టూ నాల్గు విశాలమైన వీధులను ఏర్పరిచారు. అక్కడే ఆలయ పరివారానికి నివాసాలు ఏర్పాటు చేశారు. ఏయే దిక్కులలో ఎవరెవరు నివసించాలో, ధాన్యాగారం ఏ దిశలో ఉండాలో.. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని వ్యవస్థీకరించారు.

తిరుపతి నగర నిర్మాణ కౌశలం

కపిలతీర్థంలో నాలుగు మూలలా శ్రీసుదర్శన చక్రయంత్ర స్తంభాలు ప్రతిష్ఠించారు. దానిని 'చక్రత్తాళ్వార తీర్థం'గా మార్చుచేయ

జనబాహుళ్యంలోకి రామానుజ తత్వం



వైష్ణవ భక్తాగ్రేసరుడు రామానుజులవారి సహస్రాబ్ది ఉత్సవాల్లో పాల్గొనటాన్ని అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని టీటీడీ రూపొందించటం అభినందనీయం. రామానుజతత్వాన్ని జనబాహుళ్యంలోకి తీసుకెళ్లటం ద్వారా సమాజానికి మేలు జరుగుతుంది.

– సహస్రాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ నరసింహన్

సహస్రాబ్ది ఉత్సవాలు



ఆచార్య పరంపరలో అగ్రగణ్యులు భగవద్రామానుజులు ఏర్పరచిన పూజా విధానాలే నేటికీ తిరుమలలో కొనసాగుతున్నాయి. ఆ మహనీయుడు అవతరించి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేవస్థానం తరపున ఏడాదిపాటు రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నాము. 108 దివ్యదేశయాత్రలు, ధార్మిక ప్రవచనాలు, గ్రంథ ప్రచురణలు వంటి కార్యక్రమాల ద్వారా రామానుజుల భక్తితత్వాన్ని జనబాహుళ్యంలోకి తీసుకెళుతున్నాము.

– డాక్టర్ దొండపాటి సాంబశివరావు, ఈవో

సహస్రాబ్ది ఉత్సవాల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న గవర్నర్ నరసింహన్

● మూడు రోజుల పాటు సాగే పరిణయోత్సవంలో శ్రీదేవి, భూదేవి దంతపల్లకి, మలయప్ప స్వామి గజవాహనం, అశ్వవాహనం, గరుడ వాహనంపై ఊరేగుతూ పరిణయోత్సవంలో పూజలందుకుంటారు.

దంతో పాటు, తిరుపతికి గోవిందరాజస్వామి, కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాల అనంతరం ఈ 'చక్రత్తాళ్వార్ తీర్థం' లో 'చక్రస్నానం' అనే 'అవబృథస్నానం' జరిగే ఏర్పాటు చేశారు. తిరుపతిలో ఆళ్వారుల విగ్రహాలను ప్రతిష్ఠింపజేశారు. ఇలా తిరుమల, తిరుపతి ఆలయాలలో అర్చనాది కార్యక్రమాలను, ఆలయ వ్యవస్థను సమున్నతంగా తీర్చిదిద్ది భవిష్యత్తరాల వారికి అందించిన ఘనత రామానుజాచార్యుల వారికి దక్కుతుంది.

రామానుజ పరంపరే జీయర్ల వ్యవస్థ

తిరుమల శ్రీవారి ఆలయ పూజా కైంకర్యాలు, ఆగమ సంప్రదాయాలు, టీటీడీ పరిపాలన నిర్వహణలో మూడు రకాల వ్యవస్థలు అమలవుతున్నాయి. శ్రీరామానుజాచార్యులు నెలకొల్పిన జీయంగార్ల వ్యవస్థ ఆలయంలో నేటికీ ప్రామాణికంగా అమలవుతోంది. ఇక భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి పనులు, ఇతర విధాన నిర్ణయాలు తీసుకునేందుకు టీటీడీ ధర్మకర్తల మండలి ఏర్పాటైంది. టీటీడీ తీసుకునే నిర్ణయాలను అమలు చేయించడం కోసం కార్యనిర్వాహక వ్యవస్థ పనిచేస్తోంది.

తిరుమలలో జియ్యంగార్ల వ్యవస్థ ఇలా..

తిరుమలేశుని ఆలయంలో పూర్వం రాజులు ఒక్కొక్కరు ఒక్కో పద్ధతిలో పూజాకార్యక్రమాలను అమలు జరిపారు. రామానుజుల హయాం నుంచి తిరుమల ఆలయంలో పూజా కైంకర్యాలకు నిర్దిష్ట విధానాలను అమలు చేశారు. వైఖానస ఆగమం ప్రకారం ఆలయ నిర్వహణ జరిపించడం, స్వామివారికి నిత్య కైంకర్యాలు నిర్వహించే బాధ్యతను అర్చకులు నిర్వహించటం, అర్చకులంతా వైఖానసులై ఉండేలా చూడటం, అర్చకులు నిర్వహించే నిత్యపూజాకైంకర్య కార్యక్రమాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పర్యవేక్షించడానికి రామానుజాచార్యులు జీయంగార్ల వ్యవస్థకు రూపకల్పన చేశారు. జీయంగార్లు అంటే సన్యాసులు కారు. ఈ పదవికి వచ్చేవరకు సంసార సాగరాన్ని ఈదిన వారినే చినజీయర్ (ఉత్తరాధికారి)గా ఎంపిక చేస్తారు. ఈ జీయర్ వ్యవస్థలో అడుగుపెట్టిన మరుక్షణం నుంచి వీరు సన్యాసధర్మాలను తప్పక ఆచరించాలి.

మఠం పరిపాలన

శ్రీవారి ఆలయంలో వేకువజాము సన్నిధి గొల్ల ఆలయ తలుపులు తెరిచే కార్యక్రమం నుండి రాత్రి ఏకాంతసేవ ముగిసే వరకు అన్నిరకాల పూజాకార్యక్రమాలను పెద్ద జీయర్, చిన్నజీయర్ లేదా వారి ప్రతినిధులైన ఏకాంగులు దగ్గరుండి పర్యవేక్షించాలి. శ్రీవారి పూజలకు సంబంధించిన పువ్వులు మొదలుకొని అన్ని రకాల వస్తువులను వీరి చేతుల మీదుగానే అర్చకులకు అందజేస్తారు. జీయంగార్ల మఠాల నిర్వహణ, సిబ్బంది జీత భత్యాల కోసం టీటీడీ ఏటా కోటిన్నర రూపాయలు కేటాయిస్తోంది. ఈ వ్యవస్థలో పెద్ద జీయంగార్, చిన జీయంగార్, ఏకాంగులు, అధ్యాపకులు ఉంటారు.

జీయర్ స్వరూపమిది..

పెద్ద జీయంగార్: ఆలయ పూజాకార్యక్రమాల నిర్వహణలో ప్రధాన పర్యవేక్షకుడు.

చిన్న జీయంగార్: పెద్ద జీయంగారికి ప్రధాన సహాయకుడిగా పని చేస్తారు.

అధ్యాపకులు, ఏకాంగులు: బ్రహ్మచారులైన వీరు దివ్య ప్రబంధ పారాయణం చేస్తారు. వీరు వేద పాఠాలు చదువుతారు. పెళ్లయిన వారు కూడా ఉండవచ్చు. వీరు జీయంగార్లకు సహాయ

వేధించే నడుం నొప్పికి చెప్పేద్దాం గుడ్‌బై

డా. మధు వారణాశి, ఎం.డి
ప్రముఖ హోమియో వైద్యులు
ప్లాట్‌నెం 188,
వివేకానందనగర్ కాలనీ,
కూకట్‌పల్లి, హైదరాబాద్
ఫోన్ : 8897331110
8886 509 509

ఇటీవల నిర్వహించిన సర్వేల ప్రకారం, 80 నుంచి 90 శాతం మంది నడుం నొప్పితో బాధపడుతున్నారు. 40 శాతం మంది మెడ నొప్పితో బాధపడుతున్నారు. అమెరికాలో ఏటా ఈ నొప్పులకు చికిత్స కోసం 60 వేల కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నారు. దీనిబట్టి నడుం నొప్పి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా ఏ నొప్పి అయినా మూడు నాలుగు వారాలలో తగ్గిపోతుంది. అప్పటికీ తగ్గకపోతే తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి. వెన్ను నొప్పులలో డిస్క్ సమస్యలు, స్పాండిలోసిస్, కణుతులు, స్కొలియోసిస్, ట్యూమర్స్, సయాటికా సమస్యలు ఎక్కువగా ఉంటాయి. మన శరీర వ్యవస్థలో వెన్నెముక మూలస్తంభంమాదిరిగా పనిచేస్తుంది. వెన్నెముక పలు విభాగాల సమ్మేళనం. వెన్నెముకకు తోడుగా కండరాలు, లిగమెంట్లు, డిస్క్‌లు ఉంటాయి. వెన్నెముక సులభంగా వంగడానికి డిస్క్‌లు లిగమెంట్లు తోడ్పడతాయి. వెన్నుపూసల మధ్య రబ్బరు కుదురులాంటి ఒక పదార్థం ఉంటుంది. దీన్ని డిస్క్ అంటారు. వెన్నుపాము పొడవునా ఎన్నో నరాలు వెళుతుంటాయి. మెడభాగం నుంచి వెళ్లే నరాలు చేతుల్లోకి, నడుము నుంచి వెళ్లే నరాలు కాళ్లలోకి విస్తరిస్తాయి. వీటిలో కొన్ని నరాలు మూత్రకోశం, మలవిసర్జన భాగంతో పాటు లైంగిక భాగాల్లోకి విస్తరిస్తాయి. అందువల్లనే డిస్క్ సమస్యలు వచ్చిన వారికి లైంగికపరమైన సమస్యలు మొదలవుతాయి. డిస్క్‌లలో రెండు రకాల ఇబ్బందులు ఉంటాయి. ఒకటి డిస్క్ ప్రొలాప్స్, రెండవది డిస్క్ డీజెనరేటివ్ డిస్క్ డిసీజ్.

డిస్క్‌కు బయట ఉన్న పొర బలహీనమవడం వల్ల డిస్క్ వెనకకు జరిగి కాళ్లలోకి వచ్చే నరాలపై ఒత్తిడి తెస్తాయి. దీనివల్ల కాళ్లలో తిమ్మిర్లు, మొద్దుబారడం జరుగుతుంది. దీనిని స్లిప్ డిస్క్ అంటారు. ఒక్కోసారి యాన్యులస్ అనే పొర చిట్లి జెల్లీలాంటి డిస్క్ మెటీరియల్ బయటకు వస్తుంది. దీనిని డిస్క్ ప్రొలాప్స్ అంటారు. కాలును వంచకుండా తిన్నగా ఉంచి పైకి ఎత్తినపుడు కాలులో నొప్పి పెరిగితే దాన్ని డిస్క్ ప్రొలాప్స్ అంటారు. ఇక మెడప్రాంతంలో ఉండే పూసలను సర్వైకల్ వర్టిబ్రా అంటారు. వర్టిబ్రా మధ్యలో ఉన్న డిస్క్ అరిగి కొంచెం పక్కకు జరిగి అక్కడ ఉన్న నాడులను ఒత్తిడికి గురిచేస్తుంది. దీనివల్ల మెడనొప్పి వస్తుంది.

మెడనొప్పికి కారణాలు

మెడ కండరాలు ఒత్తిడికి లోనవడం, సర్వైకల్ స్పాండిలోసిస్, సర్వైకల్ డిస్క్ ప్రొలాప్స్, ధూమపానం, వంశపారంపర్యం, టిబి వల్ల ఎముకలలో మార్పులు చోటుచేసుకోవడం, సరియైన భంగిమలో కూర్చోకపోవడం, ఎక్కువ బరువులు ఎత్తడం వంటివి కారణాలుగా ఉంటాయి. దీనివల్ల సీ1, సీ2, సీ3, సీ4, సీ5, సీ6, సీ7 వర్టిబ్రాలలో సమస్యలు వస్తాయి. ఈ డిస్క్‌లలో సమస్యల వల్ల తలనొప్పి, మెడనొప్పి, తలతిరగడం, మెడ బిగుసుకుపోవడం, చేతులలో కాళ్లలో తిమ్మిర్లు రావడం, స్పర్శ తగ్గడం, మల, మూత్ర విసర్జనలో నియంత్రణ తప్పడం, మెడ కండరాలు బలహీనపడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. డిస్క్ సమస్యలు రావడానికి ముఖ్య కారణం అధిక బరువు, జీవన విధానంలో మార్పులు, వయసు పైబడటం, శక్తికి మించిన బరువులు ఎత్తడం, రోజంతా వంగి పనిచేయడం, వెన్నెముకకు దెబ్బలు తగలడం, ప్రయాణిస్తున్న వాహనం గోతుల్లో పడినపుడు డిస్క్‌లపై ఒత్తిడి పడినప్పుడు సయాటికా నొప్పి వస్తుంది. ఈ సయాటికా సమస్యతో బాధపడే వారి అవస్థ వర్ణనాతీతం. నడుమునొప్పి, కాలి వేళ్ల వరకు నొప్పి పాకడం, తిమ్మిర్లు, స్పర్శ తగ్గడం, వంగినా, లేచినా నొప్పి ఉండటం, అరికాళ్లలో మంటలు, పక్కకు వంగి నడవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

వ్యాధి నిర్ధారణ

ఎక్స్‌రే, సీటీస్కాన్, ఎమ్ఆర్ఐ స్కాన్ వంటి పరీక్షలు డిస్క్ సమస్యలను గుర్తించడానికి ఉపయోగపడతాయి.

పేషెంట్ అనుభవం

నా పేరు సరస్వతి. మా ఊరు అమలాపురం. నేను గత మూడేళ్లుగా తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాను. ఎంతో చలాకీగా తిరిగే నేను నిస్సహాయకురాలినయ్యాను. న్యూరోసర్జన్ నా యంఆర్ఐ రిపోర్టు చూసి డిస్క్ బల్జ్, నర్వ్ కంప్రెషన్ ఉందని చెప్పారు. దీనికి సర్జరీ ఒక్కటే మార్గమని చెప్పారు. డాక్టర్‌గారి ఇంటర్వ్యూ టీవీలో చూసి హైదరాబాద్‌కు వచ్చి చూపించుకున్నాను. డాక్టర్ మధువారణాశి గారు ఇచ్చిన ట్రీట్‌మెంట్‌తో నెలరోజుల్లోనే నొప్పి తగ్గిపోయింది. మూడు నెలల్లో 90 శాతం నొప్పి తగ్గిపోయింది. నా పని నేను చేసుకోవడం ప్రారంభించాను. ఒక ఏడాది పాటు నన్ను ట్రీట్‌మెంట్ తీసుకొమ్మన్నారు. ఇప్పుడు నేను ప్రశాంతంగా ఎలాంటి బాధ లేకుండా, హాయిగా ఉన్నాను. సర్జరీ అవసరం లేకుండా పోయింది. నాకు తిరిగి జన్మనిచ్చిన డాక్టర్ మధువారణాశిగారిని జీవితాంతం మరచిపోలేను.

ADVT

తిరుమల ఆలయంలో క్రీ.శ.1464కు పూర్వం నుండే పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. క్రీ.శ.1562 తర్వాత నిలిచిపోయిన ఈ ఉత్సవాలను తిరిగి 1962 నుండి టీటీడీ క్రమం తప్పకుండా ప్రతి ఏటా శ్రావణ మాసంలో మూడు రోజులపాటు వైదిక ఆచారాలతో నిర్వహిస్తోంది.



కులుగా పనిచేస్తారు.

తొలిపూజ, తొలి నివేదనం, తొలి దర్శనం

వేంకటాచల క్షేత్రంలో వెలసిన తొలిదైవం శ్వేతవరాహస్వామి. అందుకే 'ఆదివరాహక్షేత్రం' అనీ, 'శ్వేత వరాహక్షేత్రం' అని తిరుమల పేరు పొందింది. నిత్యం తొలిపూజ, తొలి నివేదన, తొలి దర్శనాదుల క్షేత్రంలోని పూర్వసంప్రదాయాన్ని రామానుజులవారు పునరుద్ధరించారు. శ్రీమహావిష్ణువు శ్వేతవరాహస్వామిగా అవతరించి హిరణ్యాక్షుణ్ణి సంహరించి, భూదేవిని ఉద్ధరించి ఇక్కడే నిలిచాడు.

ఆ తర్వాత కొంతకాలానికి శ్రీనివాసుడు వచ్చి తాను కలియుగాంతం వరకు ఇక్కడ ఉండడానికి వంద అడుగుల స్థలం దానంగా ఇమ్మని కోరుతూ, అందుకు ప్రతిఫలంగా యుగాంతం వరకు 'తొలిపూజ, తొలి నివేదన, తొలి దర్శనం' వరాహస్వామికి జరిగేటట్లుగా పత్రం రాసిచ్చాడు. ఈ క్షేత్ర సంప్రదాయం నిర్విఘ్నంగా అమలు జరిగేలా రామానుజులు ఇక్కడి విధివిధానాలను ఏర్పాటు చేశారు.

శ్రీవారి ఆలయంలో సన్నిధి భాష్యకారులు

సన్నిధి అంటే 'తిరుమల శ్రీవారి సన్నిధి' అని అర్థం. ఆలయం విమాన ప్రదక్షిణ మార్గంలో 'సన్నిధి భాష్యకారులు'గా రామానుజాచార్యులవారు కొలువై ఉన్నారు. శ్రీవారి కొప్పెర(హుండీ)కి ఎదురుగా తాళ్లపాక అరకు పక్కగా 'సన్నిధి భాష్యకారుల'ను దర్శించవచ్చు. శ్రీవారికి నివేదనం జరిగిన ప్రతిసారీ శ్రీవారి సన్నిధి భాష్యకారులకు నివేదింపబడు

తిరుమలలో బాగ్ సవారీ ఉత్సవం

శ్రీనివాసుడు పుష్పాలంకార ప్రియుడు. ఈ క్షేత్రంలోని పూలన్నీ శ్రీవారి పూజకే వినియోగించాలని క్షేత్ర సంప్రదాయం. పుష్పకైంకర్యం కోసం అనంతాళ్వార్ అనే శిష్యుణ్ణి శ్రీరంగం నుంచి తిరుమలకు రప్పించారు పరమభక్తాగ్రేసరులైన రామానుజాచార్యులు. పుష్పకైంకర్యం కోసం తోటను పెంచాడు అనంతాళ్వారు. ఆ తోటను చూడడానికి రాత్రిపూట శ్రీనివాసభగవానుడు, లక్ష్మీదేవితోపాటు వచ్చి తోటను పాడుచేశాడు. దాన్ని గమనించి రాత్రిపూట కాపుకాసిన అనంతాళ్వారు వారిద్దరినీ బంధించాడు. కాని స్వామి తప్పించుకొని పోగా, లక్ష్మీదేవిని కట్టివేసి, స్వామిని వెంబడిస్తూ పరుగెత్తాడు. ఆలయానికి అప్రదక్షిణంగా పరుగెత్తి, పరుగెత్తి చివరకు పూల తోట దగ్గరకే వచ్చి స్వామి అదృశ్యమయ్యాడు. లక్ష్మీదేవి మాత్రం చెట్టుకు బంధింపబడి ఉందని సంతోషించాడు. ఇంతలో తెల్లవారింది. ఆలయంలో స్వామివారి వక్షఃస్థలంలో లక్ష్మీదేవి కనిపించలేదని అర్చకులు ఆందోళనపడగా, శ్రీస్వామివారు 'అనంతాళ్వారులు ఆమెను పూలతోటలో బంధించాడని, సగౌరవంగా పిలుచుకొని రమ్మని' చెప్పాడు. వారు ఆలయం చేరుకోగానే, అమ్మవారు అదృశ్యమై శ్రీవారి వక్షఃస్థలం చేరుకొంది. ఈ గాథను స్మరిస్తూ ప్రతి సంవత్సరం బ్రహ్మోత్సవాల్లో 'బాగ్‌సవారి ఉత్సవం' ఏర్పాటు చేశారు రామానుజులవారు. 'బాగ్' అంటే తోట. సవారీ అంటే వ్యాహ్యాళి. తోటకు వెళ్లే ఉత్సవం కనుక ఇది 'బాగ్‌సవారీ' అంటారు. ఆ రోజు శ్రీనివాసుడు దేవేరులతో ఆలయానికి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు వెళ్లి పూజాకైంకర్యాలు అందుకుని, తిరిగి ఆలయం చేరుకుంటారు.

శంషాబాద్‌లో 216 అడుగుల పంచలోహ సమతామూర్తి

– వేయేళ్ల సందర్భంగా స్ఫూర్తికేంద్రం

తెలంగాణాలో హైదరాబాద్‌నగరం శంషాబాద్‌కు సమీపంలోని శ్రీరామాపురం వద్ద 216 అడుగుల ఎత్తున శ్రీరామానుజుల పంచలోహ విగ్రహం (సమతామూర్తి) రూపకల్పన సాగుతోంది. స్వామి వారికి వెయ్యేళ్లు నిండుతున్న సందర్భంగా శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి నేతృత్వంలో 'శ్రీ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం (స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ) స్థాపన జరుగుతోంది. వచ్చే ఏడాది విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. 45 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం నిర్మాణం పనులు 2022 నాటికి పూర్తయ్యేలా నిర్వాహకులు ప్రణాళికలు సిద్ధం చేశారు. అదే లక్ష్యంతో 2014లో పనులు ప్రారంభించారు ● ఈ ప్రాజెక్టు వ్యయం సుమారు రూ.1000 కోట్లు. ఈ విగ్రహం మొత్తం ఎత్తు 216 అడుగులు. ఈ విగ్రహం చైనాలోని నాన్జింగ్‌లో సిద్ధమవుతోంది. దాదాపు 1500 విడిభాగాల్లో మొత్తం సుమారు 700 టన్నుల బరువుతో సిద్ధమవుతోంది. విగ్రహ పీఠం భాగంలో 36 ఏనుగు బొమ్మలు ఉంటాయని, వాటిపై 27 అడుగుల పద్మపీఠం ఉంటుందని, ఈ పీఠంపై 108 అడుగుల రామానుజుల విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తారని, ఆయన చేతిలోని త్రిదండం 135 అడుగులు ఉంటుందని స్థపతి డీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు.

డీఎన్‌వీ ప్రసాద్
స్థపతి

● చైత్ర శుద్ధ త్రయోదశి నుంచి పున్నమి వరకూ మూడురోజుల పాటు తిరుమలలోని రాతి వసంత మంటపంలో వసంతోత్సవం నిర్వహిస్తారు. ఇది అత్యంత ప్రాచీన కాలం నుంచి వస్తున్న వేడుక.

తుంది. దీనిని 12వ శతాబ్దంలో అనంతాళ్వారులు శ్రీవారి ఆలయంలో ప్రతిష్ఠించారు.

తణ్ణీరముదు ఉత్సవం

తిరుమలలోని పాపవినాశం నుంచి తీర్థజలాన్ని తెస్తున్న తిరుమలనంబికి శ్రీనివాసుడు బోయ యువకుడిగా అడ్డుపడి 'నీళ్లివ్వ' అన్నాడు. 'శ్రీస్వామివారి కైంకర్యం కోసం తీసుక్శే జలాన్ని ఇవ్వకూడదు' అన్నాడు. కానీ, ఆ బోయవాడు వెనకనే నడుస్తూ, తన బాణంతో తిరుమలనంబి తలమీదనున్న కుండకు రంధ్రం చేసి దానినుండి జాలువారే నీటిని తాగాడు. ఖాళీ అయిన కుండను గమనించిన తిరుమలనంబి వెనక్కు తిరిగి బోయవాణ్ణి చూచి 'ఎంత పాపం చేశావు.. ఇప్పటికే ఆలస్యమైంది. తీర్థాన్ని మళ్లీ తేవాలి కదా?' అని చింతించారు. 'తాతా! బాధపడకు. ఇదిగో ఈ కొండవాలులో చూడు. స్వచ్ఛమైన జలం ఉంది' అంటూ బాణంతో కొట్టాడట. బాణం వల్ల పడిన రంధ్రం నుండి ఎగిసి పడిన జలాన్ని తీసుకొని తిరిగి బోయవానికోసం చూడగా అతడు అదృశ్యమయ్యాడట. దీనికి గుర్తుగా నేటికీ అదే రోజున తిరుమలలో 'తణ్ణీరముదు ఉత్సవం' జరుగుతుంది. దీన్ని కూడా రామానుజాచార్యులు ఏర్పాటు చేశారు.

తిరుచానూరు పంచమి

ప్రతి సంవత్సరం కార్తిక శుద్ధపంచమినాడు అనగా 'శ్రీ అలమేలుమంగ' అవతరించిన 'తిరుచానూరు పంచమి' రోజున మాత్రం తిరుమల శ్రీవారి పూలమాలలు, పసుపు, కుంకుమలతో కూడిన సారెను తిరుచానూరు పద్మావతి అమ్మవారికి పంపాలనే సంప్రదాయాన్ని కూడా రామానుజులవారే ఏర్పాటు చేశారు.

విజయకీలాద్రిపై 108 అడుగుల సుధామూర్తి ప్రతిపాదన

విజయవాడలోని విజయ కీలాద్రి పర్వతంపై 108 అడుగుల ఎత్తైన రామానుజుల సుధామూర్తి (సిమెంట్ విగ్రహం) ఏర్పాటు చేయాలని త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారు సంకల్పించారు. విగ్రహస్థాపన ప్రణాళిక దశలోనే ఉంది. ఇదే పర్వతం మీదున్న శిథిలావస్థకు చేరిన శ్రీవేంకటేశ్వర స్వామి, కోదండ రామస్వామి, భూ వరాహస్వామి, శ్రీకృష్ణ స్వామి, సుదర్శన చక్రత్తాళ్వారు, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, వైకుంఠ పెరుమాళ్, అష్టలక్ష్మి ఆలయాల జీర్ణోద్ధారణకు చేశారు.

పిసిఓడికి సరైన వైద్యం



స్త్రీలలో హార్మోన్ల అసమతుల్యత వల్ల వచ్చే ముఖ్యమైన సమస్య పాలిసిస్టిక్ ఒవేరియన్ డిసీజ్(పీసీఓడీ). దీనిని అండాశయంలో నీటిబుడగలు లేక నీటి తిత్తులు అని కూడా అంటారు. సంతాన లేమి సమస్యకు పీసీఓడీ ముఖ్య కారణ మవుతుంది.

లక్షణాలు

- నెలసరి సరిగ్గా రాకపోవడం, రుతుస్రావం ఎక్కువ కావడం లేక తక్కువ కావడం జరుగుతుంది.
- బరువు పెరుగుతారు. తక్కువ తిన్నా, వ్యాయామం చేసినా బరువు పెరుగుతూనే ఉంటారు.
- ముఖం మీద మొటిమలు వచ్చి అందం దెబ్బతింటుంది.
- జుట్టురాలిపోతుంది. పలుచబడుతుంది.

కారణం

పీసీఓడీ రావడానికి హార్మోన్ల అసమతుల్యత అని చెప్పుకోవచ్చు. సహజంగా స్త్రీలలో ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజన్ హార్మోన్‌తోపాటు ఆండ్రోజన్(పురుష హార్మోన్) ఉత్పత్తి అవుతుంటుంది. పీసీఓడీ ఉన్న స్త్రీలలో ఆండ్రోజన్ ఉత్పత్తి అధికంగా ఉంటుంది. దీనివల్ల హార్మోన్ల అసమతుల్యత లోపించి బరువు పెరిగి పాంక్రియాజ్ నుంచి ఉత్పత్తి అయ్యే ఇన్సులిన్ హార్మోన్ శరీరంలో నిలువ ఉండే గ్లూకోజ్ మీద ప్రభావం చూపించదు. దీనివల్లరక్తంలో చక్కెర నిల్వలు పెరిగిపోతాయి. ఫలితంగా కాలక్రమంలో మధుమేహం వచ్చే అవకాశం ఉంటుంది. ఈ విధంగా చక్కెరను కరిగించే ఇన్సులిన్ ఉత్పత్తి అయినప్పటికీ శరీరంలోని కణాలలో ఉన్న చక్కెర నిల్వలను పూర్తిగా ప్రభావితం చేయలేకపోవడాన్ని 'ఇన్సులిన్ రెసిస్టెంట్' అంటారు.

పరీక్షలు

అల్ట్రాసౌండ్ పెల్విస్, ఎఫ్ఎస్‌హెచ్,ఎల్‌హెచ్, ప్రొలాక్టిన్, టెస్టోస్టిరాన్ అనే పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకోవచ్చు.

హోమియో చికిత్స

పీసీఓడీలో ఏర్పడే హార్మోన్ల అసమతుల్యతను హోమియోవైద్యంలో సహజసిద్ధంగా పరిష్కరించవచ్చు. తత్వచికిత్స అనే ప్రత్యేకమైన చికిత్సద్వారా వ్యాధిగ్రస్తుల లక్షణాలు, మానసిక, శారీరక ధర్మాలు తెలుసుకుని చికిత్స తీసుకుంటే అత్యుత్తమ ఫలితాలు లభిస్తాయి. ఎటువంటి సైడ్ఎఫెక్ట్ ఉండవు. అంతేకాదు సంతాన సాఫల్య సమస్యల నుండి బయటపడవచ్చు. మందులతో పాటు నిపుణులైన సలహాల ద్వారా అధిక బరువు, ఇన్సులిన్ రెసిస్టెంట్ లాంటి సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు.

ADVT

హోమియో ట్రెండ్స్™
మీ అమూల్యమైన ఆరోగ్యం కోసం

అన్ని హార్మోన్ సమస్యలకు అత్యంత క్వాలిఫైడ్, అనుభవం, నిపుణత కలిగిన డాక్టర్ల పర్యవేక్షణలో అత్యుత్తమ ఫలితాలు

మా ప్రత్యేక చికిత్సలు

● పిసిఓడి ● థైరాయిడ్ సమస్యలు ● శృంగార సమస్యలు
● సంతానలేమి ● మధుమేహం ● బరువు, ఎత్తు సమస్యలు

అపాయింట్‌మెంట్ కొరకు : 7730001000/ 7730002000

బ్రాంచ్‌లు : హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, వైజాగ్

1985, ఏప్రిల్ 6వ తేదీన 2వేల మందితో ప్రారంభమైన శ్రీవారి నిత్యాన్నప్రసాద విభాగంలో నేడు లక్షమందికి అన్నప్రసాదాలు వడ్డిస్తున్నారు. ఉదయంపూట అల్పాహారం కూడా అందిస్తున్నారు. ఈ ట్రస్టుకు భక్తులు సుమారు రూ.800 కోట్లు విరాళాలు ఇచ్చారు.

శ్రీవారి పుష్పయాగానికి పువ్వులు తీసుకువెళ్తున్న శ్రీవారి సేవకులు

భక్తులే సేవకులు

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే యాత్రికులకు భక్తులే సేవ చేసే మహద్భాగ్యాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం కల్పించింది. ‘శ్రీవారి సేవ’ పేరుతో 2000వ సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 195 మందితో ప్రారంభమైన ఈ స్వచ్ఛంద సేవ కార్యక్రమాల్లో గత పదహారేళ్లలో దాదాపు ఏడున్నర లక్షల మందికి పైగా సేవకులు సాటి భక్తులకు విశేష సేవలందించారు.

స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు సాటి భక్తులే సేవలందించే మహదవకాశాన్ని శ్రీవారి సేవ పేరుతో టీటీడీ కల్పిస్తోంది.

సేవకులుగా నమోదు ఎలా చేసుకోవాలి?

● శ్రీవారి సేవకులుగా నమోదు చేసుకోవాలంటే నెల ముందుగా ‘ప్రజాసంబంధాల అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానాలు, టీటీడీ పరిపాలనా భవనం, కె.టి.రోడ్, తిరుపతి-517501, ఫోన్ నంబరు: 0877-2264392’ చిరునామాకు లేఖ రాయాలి. పరకామణి సేవ, లడ్డూప్రసాద సేవ తరహాలో సాధారణ సేవకు కూడా ఆన్‌లైన్ నమోదు సౌకర్యం కల్పించారు.

● నమోదు చేసుకున్న వారిని సేవకు ఆహ్వానిస్తూ ఉత్తర్వులు (ప్రొసీడింగ్స్) కాపీతోపాటు దరఖాస్తు పత్రం పంపుతారు. లేదా మొబైల్ ఫోన్‌కు సంక్షిప్త సమాచారం పంపుతారు.

డ్రెస్‌కోడ్: పురుషులు: తెలుపురంగు దుస్తులు – స్త్రీలు: మావిచిగురంచుతో కూడిన నారింజరంగు చీర, మావిచిగురంచు రవిక

శ్రీవారి సేవకులకు మార్గదర్శకాలు

● శ్రీవారి సేవకుల వయస్సు 18 నుండి 60 ఏళ్ల లోపు ఉండాలి ● సేవకు వచ్చే వారి సేవకులందరూ ఆరోగ్య ధ్రువీకరణ పత్రం (మెడికల్ సర్టిఫికెట్) కాపీ సమర్పించాలి ● దరఖాస్తులకు పాస్‌పోర్టు సైజు ఫొటో, గుర్తింపు కార్డు జత చేసి సేవాసదన్‌లో సమర్పించాలి ● సేవకులకు కాషాయ రంగు స్కార్ఫ్‌లు అందజేస్తారు. విధుల్లో ఉన్నప్పుడు శ్రీవారి సేవ స్కార్ఫ్‌లు ధరించాలి. సేవాకాలం ముగిసిన వెంటనే వాటిని తిరిగి సేవాసదన్‌లో అప్పగించాలి ● సేవకులకు ఉచిత బస కల్పిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటలకు డ్యూటీలు కేటాయిస్తారు. కనీసం ఆరుగంటలపాటు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలి ● బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండు రోజుల ముందే సేవకు హాజరై శిక్షణ తీసుకోవాలి ● ఎల్లప్పుడూ ‘గోవింద’ నామాన్ని స్మరిస్తూ, సాటి భక్తులను కూడా ‘గోవిందా, శ్రీనివాసా’ అని సంబోధించాలి ● తిరునామం, తిలకం లేదా కుంకుమ, చందనం బొట్టు ధరించాలి ● సాటి భక్తులలోనే స్వామి వారిని దర్శిస్తూ అంకితభావంతో సేవ చేయాలి ● శ్రీవారి సేవలో నిర్దేశించిన నియమ నిబంధనలు ఏదేని పరిస్థితుల్లో శ్రీవారి సేవకులు అతిక్రమిస్తే వారిని రెండేళ్ళ వరకు సేవకు అనుమతించరు ● తిరుమలలోని ఆస్థానమండపంలో ప్రతి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీవారి సేవకులకు శిక్షణ తరగతులు జరుగుతాయి.

24 విభాగాల్లో శ్రీవారి సేవ: తిరుమలలో ప్రధానంగా 24 విభాగాల్లో సేవలందిస్తున్నారు. వీటిలో నిఘా, ఆరోగ్య, అన్నదానం, ఉద్యానవనాలు, వైద్య, లడ్డూప్రసాదం, శ్రీవారి ఆలయం, రవాణా, కళ్యాణకట్ట, పుస్తక విక్రయ శాలలతోపాటు మరికొన్ని ఉన్నాయి.

అందించే సేవలివి: ● టీటీడీ పరిపాలనలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు ఈ సేవ ఎంతో దోహదం చేస్తోంది ● స్వామి దర్శనానికి వచ్చే క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో భక్తులరద్దీని క్రమబద్ధీకరిస్తారు ● క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో వేచి ఉండే భక్తులకు ఆహారం, మంచినీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తారు ● అన్నప్రసాద భవనంలో భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తారు ● భక్తులు వెంట తెచ్చుకున్న లగేజీని, బ్యాగులను స్కాన్ చేస్తారు ● ఉద్యానవన విభాగంలో పూల మాలలు తయారు చేస్తారు ● పుస్తక విక్రయ శాలల్లో పర్యవేక్షిస్తారు ● దర్శన క్యూలైన్లు, వైద్య శాలల్లో వయోవృద్ధులకు, రోగులకు సహకరి



శ్రీవారి వాహన సేవల్లో మొదట వాడింది బంగారు తిరుచ్చి. తొలిరోజుల్లో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఊరేగించారు. ఆ సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. వాటితోపాటు నిత్యం సాయం సంధ్యాసమయంలో ఆలయ వీధుల్లో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప దర్శనమిస్తున్నారు.

వీఐపీలూ శ్రీవారి సేవకులే!

శ్రీవారి సేవలో సాధారణ భక్తులే కాకుండా వీఐపీలు కూడా పాలు పంచుకున్నారు. క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్, జస్టిస్ ఈశ్వరయ్య, సినీహీరో చిరంజీవి కుటుంబ సభ్యుల వంటి వివిధ రంగాలకు చెందిన ఎందరెందరో దిగ్గజాలు శ్రీవారి సేవలో పాల్గొని సాటి భక్తులకు సేవ చేశారు.

శ్రీవారి సేవలో జస్టిస్ ఈశ్వరయ్య

శ్రీవారి సేవలో వీవీఎస్ లక్ష్మణ్

స్తారు ● ఉచిత చిన్న లడ్డూలు తయారు చేస్తారు ● లడ్డూ టోకెన్లు మంజూరు చేస్తారు ● వృత్తి నిపుణులైన వైద్యులు, ఇంజనీర్లు, మేనేజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు ఇతర నిపుణులు అవసరమైనపుడు ఆయా విభాగాల్లో సేవలందిస్తున్నారు.

ఇతర సేవా విభాగాలు: సాధారణ సేవతోపాటు టీటీడీ కొన్ని అర్హతలు, మార్గదర్శకాలు పాటిస్తూ పరకామణి సేవ, లడ్డూప్రసాద సేవ లాంటి ప్రత్యేక సేవలు ప్రవేశపెట్టింది.

పరకామణి సేవ: శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన కానుకలను పరకామణి సేవకులు లెక్కించాల్సి ఉంటుంది. 2012లో ప్రారంభించిన ఈ సేవలో 2016, జూన్ 23 వరకు 402 బృందాల్లో 42,558 మంది సేవలందించారు. అలాగే సర్వదర్శనం, దివ్యదర్శనం భక్తులకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో లడ్డూ కౌంటర్లలో 2013, జనవరి 13న ప్రారంభమైన సేవలో 2016, జూన్ 23 వరకు 359 బృందాల్లో 18,014 మంది సేవలందించారు.

సేవకులకు టీటీడీ ప్రత్యేక వసతులు

బస: పురుషులు, మహిళలు కలిపి మొత్తం 2300 మంది శ్రీవారి సేవకులకు బస ఉంది. శ్రీవారి సేవాసదన్‌లో సుమారు 700 మంది పురుష సేవకులకు, పీఏసీ-3లో 1600 మంది మహిళా సేవకులకు బస ఉంది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు, వేసవి సెలవులు, వైకుంఠ ఏకాదశి లాంటి రద్దీ రోజుల్లో 5000 మంది శ్రీవారి సేవకులను ఆహ్వానిస్తారు. ఇందుకోసం అదనంగా పీఏసీ-2లో కొన్ని గదులను కూడా ఆ సమయంలో వినియోగిస్తారు. వారం రోజుల పాటు తోటి భక్తులకు సేవ చేస్తే ఎనిమిదోరోజు సుపథం మార్గం గుండా శ్రీవారి ఉచిత దర్శనం కల్పించి, రాయితీపై లడ్డూలు అందజేస్తారు.

ఈ సేవలను మరింతగా విస్తరిస్తాం..!

భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వచ్ఛందంగా సేవ చేస్తున్నారు. ఇందులో రైతులు, వ్యాపారులు, యువత, మహిళలు, ఇంజనీర్లు, వైద్యులు, ఉపాధ్యాయులు, బ్యాంకర్లు... ఇలా ఎవరికి వారు స్వామి సన్నిధిలో ఏడు రోజుల పాటు సాటి భక్తులకు సేవచేసి అలౌకికమైన ఆనందాన్ని పొందుతున్నారు. పదహారేళ్లకాలంలో ఏడు న్నర లక్షలమంది స్వచ్ఛందంగా భక్తులు సేవ చేసిన ఘనత టీటీడీకే దక్కింది. ఈ స్వచ్ఛంద సేవాకార్యక్రమాన్ని మరింత విస్తృతం చేయాలని సంకల్పించాము.

- కె.ఎస్.శ్రీనివాసరాజు, తిరుమల జేఈఓ

తిరుపతిలో శ్రీవారి సేవ

● 2014, మార్చి 7న తిరుపతిలోని విష్ణు నివాసం వసతిగృహంలో శ్రీవారి సేవ కార్యాలయం ప్రారంభించారు ● ఇప్పటివరకు 49,988 మంది శ్రీవారి సేవకుల సేవలందించారు. తిరుపతిలో మూడు షిఫ్టుల్లో శ్రీవారి సేవకులకు సేవావిధులు నిర్వహించాలి ● టీటీడీ స్థానిక ఆలయాలతోపాటు అన్నప్రసాదం, గోసంరక్షణశాల, మార్కెటింగ్ విభాగం, కేంద్రీయ వైద్యశాల, రిసెప్షన్ విభాగం, విష్ణు నివాసంలో ఎస్కలేటర్ వద్ద సేవలందిస్తున్నారు. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం, కపిలేశ్వరస్వామి ఆలయం, కోదండ రామాలయం, లక్ష్మీనారాయణస్వామి ఆలయం, తిరుచానూరులోని పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాస మంగాపురంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సేవలందిస్తున్నారు.

శ్రీసత్యసాయి సేవాసమితి శిక్షణ: ● శ్రీవారి సేవకుల్లో సేవానిరతి, ధర్మచింతన మరింతగా పెంచడం ద్వారా భవిష్యత్తులో వారిని హిందూ ధర్మ రథసారథులుగా తీర్చిదిద్దాలని టీటీడీ భావిస్తోంది. ఇందులో భాగంగా పుట్టపర్తిలో అత్యున్నత ప్రమాణాలతో భక్తులకు సేవలందిస్తున్న శ్రీసత్యసాయి సేవాసమితి సహకారంతో తిరుమల, తిరుపతిలో శ్రీవారి సేవకులకు ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక గంట పాటు శిక్షణ ఇస్తున్నారు. ఈ సమయంలో ధ్యానం, భజన, 30 నిమిషాలపాటు 'సేవ' ప్రాశస్త్యంపై తెలుగు, తమిళం, కన్నడం, హిందీ భాషల్లో ఉపన్యాసం ఉంటుంది. సేవకులు భక్తులతో మెలిగే విధానం, తిరుమలలో చేయాల్సినవి, చేయకూడనివి తదితర విషయాలపై శిక్షణ ఇస్తున్నారు ● టీటీడీలో విభాగాలవారీగా అందించాల్సిన సేవలపై టీమ్ లీడర్లకు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆ టీమ్ లీడర్లు గ్రూపులోని సేవకులకు అవగాహన కల్పిస్తారు.

రూ.70 కోట్లతో సేవాసదన్: తిరుమలలో సుమారు 4 వేల మంది సేవకులకు బస కల్పించేలా రూ. 70 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో త్వరలో శ్రీవారి సేవాసదన్ నిర్మించనున్నారు. ●

లడ్డూలు అందిస్తూ...

అన్నప్రసాద వితరణ చేస్తూ...

కానుకలు లెక్కిస్తూ...

తిరుమల శ్రీవారి ఆలయంలోని జయవిజయులు ఉన్న బంగారువాకిలి దాటిన తర్వాత రాములవారి మేడ ఉంది. శ్రీవారి అలంకరణలో వాడే ఆభరణాలను ఇక్కడే రహస్య అలమరాలో భద్ర పరుస్తారు. వీటిని ఆలయ డిప్యూటీ ఈవో, పేష్కార్ పర్యవేక్షిస్తారు. ఏ రోజు ఏ ఆభరణం, ఏ ఉత్సవంలో ఏయే ఆభరణాలు అవసరమో.. అర్చకుల సూచన మేరకు వాటిని సమకూరుస్తుంటారు.

టీటీడీ ఈఓ డాక్టర్ దొండపాటి సాంబశివరావు

సామాన్య భక్తులకూ సకల సదుపాయాలు!

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారిగా డాక్టర్ దొండపాటి సాంబశివరావు బాధ్యతలు స్వీకరించి సుమారు రెండుసంవత్సరాలవుతోంది. ఈ రెండేళ్ల పాలన కాలంలో ఆయన ఎన్నెన్నో సంస్కరణలను తీసుకువచ్చారు. స్వామిని సందర్శించుకోవడానికి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఎంతోదూరం నుంచి వచ్చే సామాన్య భక్తులకు ఏ లోటూ లేకుండా ఉండేందుకు, వారికి సకల సదుపాయాలను కల్పించేందుకు రకరకాల సంక్షేమ పథకాలను తీసుకొచ్చారు. వాటి అమలులో కూడా అంతే నిబద్ధతతో పని చేస్తున్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాక్షి ఫన్‌డే ప్రత్యేకసంచికతో ఆయన పంచుకున్న అనుభూతులు, అనుభవాల సమాహారమిది...

● టీటీడీ ఈవోగా దాదాపు రెండేళ్లు పూర్తి చేసుకున్నారు కదా, దీనిపై మీ స్పందన?

చాలా సంతోషంగా ఉంది. ప్రభుత్వ పరంగా బయటప్రాంతంలో పనిచేయటానికి, ధార్మిక సంస్థలో పనిచేయటానికి చాలా వ్యత్యాసం ఉంటుంది. భక్తుల మనోభావాలతో ముడిపడిన సంస్థను నడిపించటం కత్తిమీద సాములాంటిదే. అయినప్పటికీ పరిధి దాటకుండా, వివాదాల జోలికి వెళ్లకుండా జాగ్రత్త తీసుకుంటున్నాము. సామాన్య భక్తులకు టీటీడీ సదుపాయాలు అందాలన్న లక్ష్యంతోనే ధార్మిక సంస్థ కార్యక్రమాలు సాగుతున్నాయి. అదే సందర్భంలో టీటీడీ ఉద్యోగుల సంక్షేమానికీ ప్రాధాన్యత ఇస్తున్నాము.

● 2015లో రెండు బ్రహ్మోత్సవాలు పర్యవేక్షించారు కదా, ఈసారి ఏ మార్పులు తీసుకొస్తారు?

గత ఏడాది వచ్చిన రెండు బ్రహ్మోత్సవాలను చక్కగా నిర్వహించాం. ఈసారి కూడా ఉత్సవాల్లో మార్పులు ఉండవు కానీ, గతంలో జరిగిన లోపాలను సవరించుకుంటూ, వాహన సేవల్లో ఉత్సవమూర్తిని భక్తులందరూ దర్శించుకునే ఏర్పాట్లు పెంచాం. అదేసమయంలో ఆలయంలో మూలవర్ల దర్శనమూ త్వరగా లభించేలా ఏర్పాట్లు చేశాం.

● గరుడ వాహన సేవను రాత్రి 7.30 గంటలకే ప్రారంభిస్తున్నారట..?

నిజమే! వాహన సేవలు ఉదయం 9 నుండి 11 గంటలవరకు, తిరిగి రాత్రి 9 నుండి 11 గంటల వరకు నిర్వహించటం సంప్రదాయం. విశేషమైన గరుడవాహనసేవను దర్శించేందుకు వచ్చే లక్షలాది మంది భక్తుల కోసం కేవలం గరుడ వాహన సేవను రాత్రి 8 గంటలకే నిర్వహించటం దశాబ్దకాలంగా అమలవుతోంది. ప్రస్తుతం అంతకంటే రెట్టింపు స్థాయిలో భక్తులు వస్తున్నారు. అందరికీ సంతృప్తికర దర్శనం కల్పించడం అసాధ్యం. పోనీ 8 గంటల నుండి అర్ధరాత్రి దాటే వరకు కొనసాగిస్తే ఆలయంలో ఏకాంతసేవ నిర్వహణకు అడ్డంకులు ఉన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని పండితుల సూచన మేరకు రాత్రి 7.30 గంటలకే వాహనసేవ ప్రారంభించాలని నిర్ణయించాం. ఈ విధానం వల్ల లక్షలాది మంది భక్తులు గరుడ వాహన సేవను దర్శించే అవకాశం ఉంది.

● ఆలయంలో మూడు క్యూలైన్ల విధానం అమలు తీరు ఎలా ఉంది?

చక్కగా ఉంది. దీనివల్ల భక్తులకు స్వామి దర్శనం సంతృప్తిగా లభిస్తోంది. తోపులాటలు తగ్గాయి. స్వామిని దర్శించుకునే భక్తుల శాతం 10 శాతానికి పైగా పెరిగింది. ఆలయంలో ఈ మూడు క్యూలైన్ల విధానం అమలుపై మరింత దృష్టి పెట్టాం. తోపులాటలు లేకుండా, సంతృప్తికరమైన దర్శనం కల్పించడంలో ఉన్న అవకాశాల

బంగారు వర్ణంలో కళ్లు మిరుమిట్లు గొలుపే ఆనంద నిలయానికి తొలిసారిగా క్రీ.శ. 1245లో విజయ నగర రాజు నరసింగదేవరాయలు, వరుసగా క్రీ.శ.1369లో సాళువ మాంగి దేవమహారాజు, క్రీ.శ.1417లో మల్లన మంత్రి, క్రీ.శ.1518 సెప్టెంబరు 9వ తేదీన విజయనగర సామ్రాజ్యాధిపతి శ్రీ కృష్ణ దేవరాయలు బంగారు పూత పూయించారు.

న్నింటినీ తప్పక అమలు చేస్తాం.

● **మరి రూ. 300 టికెట్ల ఆన్‌లైన్ బుకింగ్..?**

రూ.300 టిక్కెట్లకు విశేష స్పందన ఉంది. ఇలా టికెట్లు పొందిన భక్తులకు కేవలం రెండు గంటల్లోనే స్వామి దర్శనం లభిస్తోంది. ఈ ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా 2015-2016 మధ్య కాలంలో 57,12,737 మంది టికెట్లు పొందారు. వారంతా స్వామిని సంతృప్తిగా దర్శించుకున్నారు. టికెట్లు పొందినవారిలో తమిళనాడు 32.40 శాతం, ఆంధ్రప్రదేశ్ 24.77 శాతం, కర్ణాటక 14.75 శాతం ఉంది. దక్షిణభారతదేశంలో 85.36 శాతం, మిగిలిన ప్రాంతంలో 14.64 శాతం బుకింగ్ జరిగింది. పోస్టాఫీసుల ద్వారా 2,42,634 టికెట్లు పొందారు. మొత్తం 109 దేశాల్లోని ప్రవాస భారతీయుల్లో అత్యధికంగా ఈ రూ.300 టికెట్ల అవకాశాన్ని వినియోగించుకుంటున్నారు. ఇక తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ సుపథం ద్వారా సింగపూర్, మలేషియా, శ్రీలంక, అమెరికా, ఇంగ్లండ్, గల్ఫ్ దేశాల్లో మొత్తం 65, 864 మంది ప్రవాస భారతీయులు శ్రీవారిని దర్శించుకున్నారన్నారు.

● **మీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి...**

● ఇంటర్నెట్ ద్వారా భక్తులకు శ్రీవారి ఆర్జిత సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించడంతో పాటు ప్రతినెలా మొదటి శుక్రవారం వేలాది సేవాటికెట్లు విడుదల చేస్తున్నాం.

● ఆన్‌లైన్‌లో ముందస్తుగా గదులు బుక్ చేసుకునే సదుపాయం కల్పించాం. ఆక్యుపెన్సీ శాతాన్ని బాగా పెంచాం. భక్తులకు సదుపాయంతోపాటు స్వామికి ఆదాయం కూడా పెరిగింది.

● తిరుమలలోని పీఏసీ-1, 2, 3, 4 తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం కాంప్లెక్స్‌లలో కాషన్ డిపాజిట్ లేకుండా లాకర్ల వసతి కల్పిస్తున్నాం. దాతలకు, ముందస్తుగా గదులు బుక్ చేసుకునే భక్తులకు డిపాజిట్‌ను రద్దు చేశాం. ●టీటీడీకి విరాళాలు అందిస్తున్న దాతల సౌకర్యార్థం డోనార్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రారంభించాం. దాతలు 48 గంటలలోపు డిజిటల్ పాసుపుస్తకం పొందేలా, ట్రస్టుల వారీగా ఇ-రిజిస్ట్రేషన్ చేసుకునేలా సౌకర్యం కల్పించాం. ●తిరుమలకు వచ్చే భక్తులకు త్వరగా, పారదర్శకంగా సేవలు అందించేందుకు టీసీఎస్ సహకారంతో నెక్స్‌జెన్ వెబ్‌సైట్‌ను ప్రారంభించాం. ● సేవా టికెట్లు, గదుల ముందస్తు బుకింగ్ గడువును 60 నుంచి 90 రోజులకు పెంచాము. ● భక్తులు సులభంగా కానుకలు సమర్పించేందుకు ఈ-హుండీ ప్రవేశ పెట్టాం. దీనిద్వారా కానుకలు సమర్పించే భక్తులకు పేమెంట్‌గేట్ వే చార్జీలు (కమీషన్ చార్జీలు) రద్దు చేశాం. ● 2015, మార్చి 21న ప్రారంభమైన ఈ-పబ్లికేషన్స్‌లో 3700 గ్రంథాలున్నాయి. ● 5 భాషల్లో వెలువడుతున్న సప్తగిరి మాస పత్రికను 2016, జనవరి నెల నుండి రంగుల్లో అందిస్తున్నాం. ● శ్రీవేంకటేశ్వరస్వామికి షేర్లు, సెక్యూరిటీల రూపంలో విరాళాలు సమర్పించాలనుకునే భక్తులకోసం డీమ్యాట్ ఖాతా

టీటీడీ ఈఓ దొండపాటి సాంబశివరావుకు స్వామి వారి తిలకం దిద్దుతున్న ఆయన సతీమణి

పరకామణి కానుకల లెక్కింపులో అధికారులు, సిబ్బందితో కలిసి పనులు పర్యవేక్షిస్తున్న టీటీడీ ఈఓ దొండపాటి సాంబశివరావు

ప్రారంభించాం. ● టీటీడీ కాల్ సెంటర్‌కు ఫోన్ చేయాలనుకుంటున్న భక్తుల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు: 18004253333333, 18004254141

భవిష్యత్ ప్రాధాన్యతాంశాలు

తిరుమలకు వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యత పెంచటం; అదే సందర్భంలో వీఐపీలకు వారి స్థాయిని బట్టి ప్రోటోకాల్ నిబంధనలు చక్కగా అమలు చేయటం. తిరుమలలో యాత్రిసదన్లను అభివృద్ధి చేయటంతోపాటు వాటి సంఖ్యను పెంచటం. తిరుమల క్షేత్రంలో వందశాతం పారిశుద్ధ్యం నిర్వహించే చర్యలు అమలు చేయటం. భక్తులందరికీ రుచికరమైన అన్నప్రసాదాలు వితరణ చేయటం. నీటి ఆదాను పెంచటం. వృథానీటిని సమృద్ధిగా ఉద్యానవనాలకు వినియోగించటం. విద్యుత్ వాడకంలో భాగంగా ఎల్‌ఈడీ బల్బుల వినియోగం పెంచడం. సోలార్ విద్యుత్‌ను వినియోగంలోకి తీసుకురావడం, తద్వారా పర్యావరణానికి మేలు జరిగే చర్యలు చేపట్టడం.

అందుబాటులో ఉంచాం. వీటితోపాటు కొత్తగా వాట్స్ యాప్ నంబరు: 9399399399, ఈ-మెయిల్: Helpdesk@tirumala.orgను ప్రవేశపెట్టాం. ● శ్రీనరసింహస్వామి సన్నిధి ఎదురుగా గల లక్ష్మీదేవి విగ్రహం వద్ద నూతన హుండీని, ఆలయం ఎదురుగా శ్రీవారి వెండి, బంగారు, రాగి డాలర్ల విక్రయకేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ● శ్రీవారి శిలావిగ్రహాలను రెండు నెలల్లో, పంచలోహ విగ్రహాలను మూడు నెలల్లో తయారు చేసి దరఖాస్తు చేసుకున్న వారికి అందించేందుకు ఏర్పాట్లు చేశాం. రాతి విగ్రహాలను ఎస్‌సీ, ఎస్‌టీ కాలనీల్లో ఆలయాలకు ఉచితంగా, ఇతరులకు 75 శాతం సబ్సిడీపై అందిస్తున్నాం. అదేవిధంగా పంచలోహ విగ్రహాలను ఎస్‌సీ, ఎస్టీ, కాలనీల్లోని ఆలయాలకు 90 శాతం సబ్సిడీపై ఇతరులకు 75 శాతం సబ్సిడీ అందిస్తున్నాం. ● రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం భక్తులకోసం కొత్తకాంప్లెక్స్‌ను పూర్తిచేశాం. ఇక్కడ భక్తుల సౌకర్యార్థం లగేజి డిపాజిట్ కౌంటర్, అల్పాహారం, టీ, కాఫీ తదితర వసతులను ఏర్పాటు చేశాం. ఇదే తరహాలోనే కాలినడక భక్తుల సౌకర్యార్థం దివ్యదర్శనం కాంప్లెక్స్ నిర్మించాం. ఆధునిక వసతులు కల్పిస్తాం. ● తిరుపతి, తిరుమలలోని అన్ని వసతిగృహాల్లో పరిశుద్ధ తాగునీటి కోసం ఆర్వో జలప్రసాద కేంద్రాలు ఏర్పాటు చేశాం. ●శ్రీవారి భక్తులకు ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అల్పాహారం అందిస్తున్నాం. ● కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించే హాళ్లను అత్యాధునిక వసతులతో అభివృద్ధి చేశాం. భక్తుల సౌకరార్థం గాలి, వెలుతురు, పరిశుభ్రత మెరుగ్గా ఉండేలా వేచి ఉండే గదిని, టోకెన్ మంజూరు కౌంటర్లను ప్రారంభించాం. ● కల్యాణవేదికలో వివాహాలు చేసుకునేందుకు ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ప్రారంభించాం. కల్యాణంలో పాల్గొనే వారికి వసతి, దర్శనం, లడ్డూప్రసాదాలను ఉచితంగా ఇస్తున్నాం. ● తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రిలో రూ.40 కోట్ల వ్యయంతో అదనంగా ఎనిమిది ఆపరేషన థియేటర్లు, ఓపీ బ్లాక్‌ల నిర్మాణాన్ని పూర్తి చేశాం. స్విమ్స్‌లో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఏటా రూ.25 కోట్లు ఆర్థిక సాయం అందించాం. ● మధురైలోని అరవింద నేత్ర వైద్యశాల శాఖను ఏర్పాటు చేసేందుకు తిరుపతిలో స్థలాన్ని కేటాయించాం. ఈ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. ● ఎస్వీబీసీకి నూతన స్టూడియో, పరిపాలనా భవనాలను రూ.14.70 కోట్లతో తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తాం. త్వరలో ఎస్వీబీసీ తమిళ ఛానల్‌ను ప్రారంభిస్తాం. ●

తిరుమల కొండ

తన్మయత్వం

స్వామిసేవలో నేను సైతం

సప్తవర్ణాల సోయగం




భక్తిసోపానం – ముక్తిమార్గం

జనంలోకి చిరుత


దేవదేవుని దర్శనానికి వెల్లువలా భక్తజన సందోహం

దివ్యకాంతుల దివిటి

మోహాస్త్ర భారతీయం

ప్రకృతి ప్రకోపం

వెంకన్నకు విరామం

పదచిత్రాలు

అలసితిమి సొలసితిమి

వెంకన్న సన్నిధిలో వెల్లువెత్తిన వరుణుడు

ఆప్యాయతకు హద్దులేదు

నిలువెత్తు స్వామి

బాలభానుడి తొలి వెలుగులు

బ్రహ్మకడిగిన పాదము
బ్రహ్మము తానెని పాదము

1944 ఏప్రిల్ 10న తిరుమల తొలి ఘాట్‌రోడ్డు ఏర్పాటైంది. అప్పటి మద్రాసు ఉమ్మడి బ్రిటిష్ గవర్నర్ అక్తర్‌హోప్ నేతృత్వంలో ప్రముఖ ఇంజనీర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య నేతృత్వంలో తొలి ఘాట్‌రోడ్డు రూపకల్పన చేశారు. టీటీడీ ట్రాన్స్‌పోర్టు సంఘం ఆధ్వర్యంలో తొలిరోజుల్లో నల్లరంగులోని బుడ్డ బస్సులు నడిచాయి.

స్వర్ణరథంపై సువర్ణకాంతులతో సప్తగిరీశుడి దర్శనం

బ్రహ్మాండపతికి బ్రహ్మోత్సవాలు

స్వామికి తొలిసారిగా బ్రహ్మదేవుడు ఈ ఉత్సవాలు నిర్వహించడం వల్ల ఇవి బ్రహ్మోత్సవాలుగా ప్రసిద్ధి పొందాయి. బ్రహ్మోత్సవ సమయంలో ఉదయం, రాత్రివేళల్లో స్వామి ఒక్కో వాహనంపై ఊరేగుతూ దివ్యదర్శనంతో భక్తులను కటాక్షిస్తాడు.

వేంకటేశ్వరుడు అర్చామూర్తిగా ఆవిర్భవించింది ఆశ్వయుజ మాసంలో వచ్చే శ్రవణ నక్షత్ర శుభ ముహూర్తాన. అందుకే దసరా నవరాత్రులలో ఓ శుభముహూర్తాన చక్రస్నానం నాటికి తొమ్మిది రోజుల ముందు మొదలయ్యేవిధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం.

అంకురార్పణతో ఆరంభం...

వెంకన్న బ్రహ్మోత్సవాలు అంకురార్పణ కార్యక్రమంతో ఆరంభమవుతాయి. శ్రీవేంకటేశ్వర స్వామివారి సర్వసేనాధిపతి విష్వక్సేనుడు. బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందురోజు రాత్రి ఆలయానికి నైరుతి దిశలో ఉన్న వసంతమండపానికి మేళతాళాలతో చేరుకుంటారు. నిర్ణీత పునీతప్రదేశంలో భూదేవి ఆకారంలోని లలాట, బాహు, స్తనప్రదేశాల నుంచి మృత్తికను తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకుంటారు. దీన్నే 'మృత్సంగ్రహణం' అంటారు. యాగశాలలో ఈ మట్టితో నింపిన తొమ్మిది పాలికలలో(కుండలు) –నవధాన్యాలను పోసి, వాటిని మొలకెత్తించే పని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికంతా

అంకురార్పణం

బ్రహ్మోత్సవాల్లో తొలిఘట్టం ధ్వజారోహణం. గరుడుడి రూపాన్ని చిత్రీకరించిన పతాకాన్ని (ధ్వజపటం) ధ్వజస్తంభంపై ఎగురవేస్తారు. దీన్నే ధ్వజారోహణం అంటారు. బ్రహ్మోత్సవాలు ముగిసాక ధ్వజపటాన్ని కిందకు దించుతారు. దీన్నే ధ్వజావరోహణం అంటారు. బ్రహ్మోత్సవాల్లో దేవతలకు ఆహ్వానం పలికేది ధ్వజస్తంభంపైన ఉండే ఈ ధ్వజపటమే. ఏడు అడుగుల నూతన ధవళ వస్త్రాన్ని స్వచ్ఛమైన పసుపు నీళ్ళతో కలిపి గరుడ బొమ్మను కళాకారులు చిత్రీకరిస్తారు.

ధ్వజారోహణం

పెద్ద శేషవాహనం

శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

తేది	ఉదయం	రాత్రి
03.10.2016	ధ్వజారోహణం (సా.6గం.)	పెద్ద శేషవాహనం
04.10.2016	చిన్నశేషవాహనం	హంసవాహనం
05.10.2016	సింహవాహనం	ముత్యపుపందిరి వాహనం
06.10.2016	కల్పవృక్షవాహనం	సర్వభూపాల వాహనం
07.10.2016	మోహినీ అవతారం	గరుడవాహనం
08.10.2016	హనుమంత వాహనం	
సాయంత్రం	స్వర్ణరథోత్సవం	గజవాహనం
09.10.2016	సూర్యప్రభ వాహనం	చంద్రప్రభ వాహనం
10.10.2016	రథోత్సవం	అశ్వ వాహనం
11.10.2016	చక్రస్నానం	ధ్వజావరోహణం

సోముడు (చంద్రుడు) అధిపతి. శుక్లపక్ష చంద్రునిలా పాలికలలో నవధాన్యాలు దినదినాభివృద్ధి చెందేలా నిత్యం నీరుపోసి అవి మొలకెత్తేలా జాగ్రత్తపడతారు. అంకురాలను ఆరోపింప చేసే కార్యక్రమం కాబట్టి దీనినే అంకురార్పణ అంటారు.

ధ్వజారోహణం

బ్రహ్మాండనాయకునికి నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు సకల దేవతామూర్తులను ఆహ్వానిస్తారు. స్వామివారి వాహనం గరుడుడు కాబట్టి, ఒక నూత్నవస్త్రం మీద గరుడుని బొమ్మని చిత్రీకరిస్తారు. దీన్ని 'గరుడ ధ్వజ పటం' అంటారు. దీన్ని ధ్వజస్తంభం మీద కట్టేందుకు నూలుతో చేసిన కొడితాడును సిద్ధం చేస్తారు. ఉత్సవ మూర్తులైన మలయప్ప, శ్రీదేవి, భూదేవిల సమక్షంలో గోధూళి లగ్నమైన మీన లగ్నంలో కొడితాడుకు కట్టి పైకి ఎగురవేస్తారు. ధ్వజస్తంభం మీద ఎగిరే గరుడ పతాకమే సకల దేవతలకు స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానపత్రం. అష్ట దిక్పాలకులు, భూత, ప్రేత, యక్ష, రాక్షస, గంధర్వగణాలకు ఇదే ఆహ్వానం. ఈ ఆహ్వానాన్ని అందుకుని ముక్కోటి దేవతలు స్వామివారి బ్రహ్మోత్సవాలను తిలకించి ఆనందిస్తారని పురాణాలు చెబుతున్నాయి.

పెద్ద శేషవాహనం

ధ్వజారోహణం అయిన రోజు రాత్రి స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా సర్వాలంకార భూషితుడై తిరుమల ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగుతారు. స్వామివారు కొలువుదీరింది శేషాద్రి. ఆయన పానుపు శేషుడు. అందుకే ఉత్సవాలలో శేషుడికి అత్యంత ప్రాధాన్యమిస్తూ తొలిరోజు ఆ వాహనం మీదే ఊరేగుతాడు స్వామి.

చిన్నశేషవాహనం

రెండోరోజు ఉదయం స్వామివారు తన ఉభయ దేవేరులతో కలసి ఐదు శిరస్సుల చిన్న శేష వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. పెద్ద శేషవాహనాన్ని 'ఆదిశేషుడి'గా, చిన్నశేషవాహనాన్ని 'వాసుకి'గా భావించవచ్చు.

హంసవాహనం

రెండోరోజు రాత్రి స్వామివారు సర్వ విద్యా ప్రదాయిని అయిన శారదామాత రూపంలో హంస వాహనంపై ఊరేగుతారు. హంస పాలు, నీళ్లను వేరు చేసినట్లే గుణావగుణ విచక్షణ జ్ఞానానికి సంకేతంగా స్వామి హంస వాహనాన్ని అధిరోహిస్తారు. ఇహలోక బంధ విముక్తుడైన జీవుని ఆత్మను హంసతో పోల్చుతారు. అలాంటి హంసపై పరమ హంస అయిన శ్రీనివాసుడు ఊరేగడం నయనానందకరం. హంస అనే శబ్దానికి అంధకారాన్ని తొలగించి వెలుగునిచ్చే పరిశుద్ధమైన మనోమందిరమని కూడా అర్థం ఉంది. కోర్కెలనే అంధకారాన్ని వీడి శాశ్వతమైన పరబ్రహ్మ చెంతకు చేరే ముక్తి మార్గం వైపు నడవాలని స్వామి తన భక్తులకు చాటుతారు.

సింహవాహనం

మూడోరోజు ఉదయం సింహ

చిన్నశేషవాహనం

హంసవాహనం

సింహవాహనం

ముత్యపుపందిరి వాహనం

బ్రహ్మోత్సవాల్లో పూటకో వాహనంపై ఊరేగుతూ క్షణం తీరికలేకుండా భక్తకోటికి దర్శనమిచ్చే స్వామికి ఆలయంలో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనంతో సేద తీరుస్తారు. ఆలయంలోని రంగనాయక మండపంలో బ్రహ్మోత్సవాల్లో మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సుగంధపరిమళాలు వెదజల్లే పూలు, పండ్లతో మండపాన్ని విశేషంగా అలంకరిస్తారు. ఈ ఉత్సవాన్ని బ్రహ్మోత్సవాల్లో చేయడం ఆనవాయితీగా వస్తోంది.

వాహనమెక్కి స్వామి భక్తులకు దర్శనమిస్తాడు. జంతువులకు రాజైన సింహాన్ని సైతం తానే నంటూ మనుషులలో జంతు స్వాభావికమైన ప్రవృత్తిని అదుపు చేసుకోవాలని స్వామివారు లోకానికి చాటుతారు.

ముత్యపు పందిరి వాహనం

మూడోరోజు రాత్రి శ్రీస్వామివారికి జరిగే సుకుమారసేవ ముత్యపు పందిరి వాహనం. ముక్తి సాధనకు మంచిముత్యం లాంటి స్వచ్ఛమెన మనసు కావాలని ఈ వాహనం ద్వారా స్వామివారు చాటి చెబుతారు. శ్రీనివాసుడు ముత్యపు పందిరిపై మనోజ్ఞంగా దర్శనమిస్తూ భక్తులకు కనువిందు చేస్తారు.

కల్పవృక్ష వాహనం

కల్పవృక్షం కోరిన వారికి మాత్రమే వరాలు ఇస్తుంది. తన భక్తులకు అడగకుండానే వరాలు ఇచ్చే వేల్పు వెంకటాద్రివాసుడు. కల్పవృక్షం.. అన్నం, వస్త్రాలు, కోర్కెలు మాత్రమే తీర్చగలదు. కానీ స్వామివారు శాశ్వతమైన కైవల్యాన్ని ప్రసాదించే కల్పతరువు. ఈ విషయాన్ని తన భక్తకోటి గ్రహించాలనే స్వామివారు నాలుగోరోజు ఉదయం సువర్ణకాంతులీనే కల్పవృక్ష వాహనంపై సర్వాలంకార భూషితుడై ఊరేగుతాడు.

సర్వభూపాల వాహనం

లోకంలోని భూపాలురు అంటే రాజులందరికీ భూపాలుడు తానేనని ప్రపంచానికి చాటుతూ శ్రీవేంకటేశ్వరుడు నాలుగోరోజు రాత్రి సర్వభూపాల వాహనం మీద కొలువుదీరుతారు. సర్వభూపాల వాహన సేవ, సందర్శన భాగ్యం జీవుల్లో అహంకారాన్ని తొలగించి శాశ్వతమైన ఫలాన్ని ఇస్తుంది.

మోహినీ అవతారం

బ్రహ్మోత్సవాలలో అత్యంత ప్రధానమైనది ఐదోరోజు. ఆ రోజు ఉదయం మోహినీ అవతారంలో స్వామివారు భక్తజనానికి సాక్షాత్కరిస్తారు. అన్ని వాహనసేవలు వాహన మండపం నుంచి ప్రారంభమైతే, మోహినీ అవతారం మాత్రం శ్రీవారి ఆలయంలో నుంచే పల్లకిపై ప్రారంభమవుతుంది. పరమ శివుడిని సైతం సమ్మోహపరచి, క్షీర సాగర మథనం నుంచి వెలువడిన అమృతాన్ని దేవతలకు దక్కేలా చేసిన అవతారమిది. ఈ అవతార సందర్శనం వల్ల మాయామోహాలన్నీ తొలగిపోతాయని ప్రతీతి.

గరుడవాహనం

స్వామివారి వాహనం గరుత్మంతుడు. ఐదోరోజు రాత్రి తనకు నిత్యసేవకుడైన గరుత్మంతుడి మీద ఊరేగుతారు. స్వామివారి మూలమూర్తి మీద ఉన్న మకరకంఠి, లక్ష్మీహారం, సహస్ర నామ మాల ధరించి మలయప్ప స్వామి భక్తులను అనుగ్రహిస్తారు. గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరు నుంచి పంపే తులసిమాలను, నూతన గొడుగులను

కల్పవృక్ష వాహనం

సర్వభూపాల వాహనం

మోహినీ అవతారం



ప్రతిరోజూ వేకువజామున 2.30 గంటలకు తిరుమలేశుని ఆలయ తలుపులు తెరిచేది యాదవుడు. ఆ తర్వాతే రోజువారి కార్యక్రమాలు మొదలవుతాయి. జీయంగార్ సమక్షంలో గర్భగుడి తలుపుల తెరిచి దీపం వెలిగించి శ్రీవారిని దర్శించుకుంటారు. మొదటి తాంబూలం యాదవుడు తీసుకున్న తర్వాతే ఆలయంలో యథాప్రకారం రోజువారి కార్యక్రమాలు ప్రారంభిస్తారు.

గరుడ వాహనం

హనుమంత వాహనం

గజ వాహనం

సూర్యప్రభ వాహనం

గరుడవాహనంలో అలంకరిస్తారు.

హనుమంత వాహనం

ఆరోరోజు ఉదయం జరిగే సేవ ఇది. త్రేతాయుగంలో తనకు సేవ చేసిన భక్త శిఖామణి హనుమంతుడిని వాహనంగా చేసుకుని స్వామివారు తిరువీధుల్లో ఊరేగింపుగా వెళతారు. హనుమంతుని భక్తి తత్పరతను ఈ కాలం వారికి చాటి చెబుతూ, రాముడు, కృష్ణుడు, వేంకటేశ్వరుడు అన్నీ తానేనని ఈ సేవ ద్వారా స్వామివారు తెలియజేస్తారు.

గజ వాహనం

గజేంద్ర మోక్షం ఘట్టంలో ఏనుగును కాపాడిన విధంగానే, శరణు కోరే వారిని కాపాడతానని చాటి చెప్పడానికి శ్రీనివాసుడు ఆరోరోజు రాత్రి ఈ వాహనంపై ఊరేగుతారు. గజ వాహనారూఢుడైన స్వామిని దర్శిస్తే ఏనుగంత సమస్య కూడా చీమలా తొలగిపోతుందని భక్తుల విశ్వాసం.

సూర్యప్రభ వాహనం

బ్రహ్మోత్సవాలలో ఏడోరోజు ఉదయం సప్త అశ్వాలపై భానుడు రథసారథిగా ఎర్రటి పూలమాలలు ధరించి స్వామి ఈ వాహనం మీద ఊరేగడం ద్వారా సూర్యభగవానుడికి తానే ప్రతిరూపమని చాటి చెబుతారు.

చంద్రప్రభ వాహనం

ఏడోరోజు రాత్రి తెల్లటి వస్త్రాలు, పువ్వుల మాలలు ధరించి స్వామి చంద్రప్రభ వాహనంపై విహరిస్తారు. సూర్యుడి తీక్షణత్వం, చంద్రుని శీతలత్వం రెండూ తన అంశలేనని ఈ రెండు వాహనసేవల ద్వారా స్వామి లోకానికి తెలియజేస్తారు.

రథోత్సవం

గుర్రాల వంటి ఇంద్రియాలను మనస్సు అనే తాడుతో కట్టి రథం వంటి శరీరాన్ని రథికుడైన ఆత్మ ద్వారా అదుపు చేయాలనే తత్త్వజ్ఞానాన్ని స్వామి ఎనిమిదో రోజు తన రథోత్సవం ద్వారా తెలియజేస్తారు. స్వామివారి

చంద్రప్రభ వాహనం

రథోత్సవం

అశ్వవాహనం

చక్రస్నానం

ధ్వజావరోహణం

రథ సేవలో పాల్గొన్న వారికి పునర్జన్మ ఉండదని భక్తుల విశ్వాసం.

అశ్వవాహనం

ఎనిమిదో రోజు రాత్రి అశ్వవాహనం మీద స్వామి ఊరేగుతారు. చతురంగ బలాలలో అత్యంత ప్రధానమైనది అశ్వబలం. కలియుగాంతంలో శ్రీనివాసుడు అశ్వవాహనం మీద వచ్చి దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేస్తాడని చాటి చెప్పడమే దీని ఉద్దేశం.

చక్రస్నానం

ఎనిమిది రోజుల పాటు వాహన సేవల్లో అలసిపోయిన స్వామి సేద తీరడం కోసం తొమ్మిదో రోజు ఉదయం చక్రస్నానం జరుపుతారు. వరాహస్వామి ఆలయం ఆవరణలో వివిధ సుగంధ ద్రవ్యాలతో ఉభయ నాంచారులతో స్వామికి అభిషేక సేవ జరుగుతుంది. అనంతరం శ్రీవారికి మరోరూపమైన చక్రత్తాళ్వార్‌కు వరాహస్వామి పుష్కరిణిలో స్నానం చేయించడంతో ఉత్సవాలు ముగుస్తాయి. చక్రత్తాళ్వార్ స్నానమాచరించే సమయంలో కోనేటిలో స్నానం చేస్తే సకల పాపాలు, దీర్ఘరోగాలు నశించి కష్టాలు తీరుతాయని విశ్వాసం.

ధ్వజావరోహణం

చక్రస్నానం జరిగిన రోజు సాయంత్రం ఆలయంలోని ధ్వజస్తంభం మీద దేవతామూర్తులను ఆహ్వానిస్తూ ఎగురవేసిన ధ్వజపటాన్ని ఆవరోహణం చేస్తారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన ఉత్సవ సంబరాన్ని వీక్షించి ఆనందించిన దేవతామూర్తులకు ఈ విధంగా వీడ్కోలు చెబుతూ బ్రహ్మోత్సవాలను ముగిస్తారు.

1950లో తోమాల సేవరూ.13, అర్చన రూ.7, ఏకాంత సేవ రూ.13, కల్యాణోత్సవం రూ.500 ఉంది. ప్రస్తుతం పెరుగుతున్న భక్తులకు అనుగుణంగా ఆయా ఆర్జిత సేవల టికెట్ల ధరలను టీటీడీ పెంచింది.

భక్తులే కాదు.. విరాళాలూ వెల్లువే!

ధార్మిక సంస్థ అయిన టీటీడీ ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలతోపాటు ఎన్నెన్నో సామాజిక, సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ పేదల బతుకుల్లో వెలుగులు నింపుతోంది. టీటీడీ ఏర్పాటైన నాటినుంచి ఇప్పటివరకు భక్తులకు ఉపయోగకరమైన ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. కొండకు వచ్చే ప్రతి భక్తుడు ఉచితంగా భోజనం చేయడానికి అన్నదానం, కార్పొరేట్ వైద్యం అందుకోలేని నిరుపేద రోగుల కోసం ప్రాణదానం, కన్నవారి ఆదరణకు నోచుకోని అనాథ పిల్లల కోసం బాలమందిరం, నా అన్నవాళ్ళు లేని వృద్ధుల పునరావాసం కోసం కరుణాధామం, వినికిడి శబ్దానికి నోచుకోని చెవిటి చిన్నారుల కోసం శ్రవణం ప్రాజెక్టుల ద్వారా ధార్మికసంస్థ ఆపన్న హస్తం అందిస్తోంది. ప్రాథమికస్థాయి నుంచి యూనివర్శిటీ స్థాయి వరకు విద్యాదానం, ఆసుపత్రుల ద్వారా నిరుపేదలకు ఉచితవైద్యం అందిస్తోంది. ఇందుకోసం వెంకన్న భక్తులు పెద్ద మొత్తంలో విరాళాలు సమర్పిస్తూ టీటీడీ పథకాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వేల రూపాయలతో ప్రారంభమైన అనేక పథకాలు నేడు సుమారు రెండువేల పైబడటం విశేషం. టీటీడీ పథకాల కోసం భక్తులు ఇచ్చే విరాళాల మొత్తానికి భారత ఆదాయపన్ను చట్టం అధికరణం 80 (జి) కింద పన్ను మినహాయింపు ఉంది. రూ.లక్ష,ఆపైన విరాళం ఇచ్చే దాతలకు టీటీడీ తిరుమలలో బస, శ్రీవారి దర్శనం, ప్రత్యేక బహుమానాలు అందజేస్తోంది.

టీటీడీ ట్రస్టులివి...

1. శ్రీవేంకటేశ్వర నిత్య అన్నప్రసాదం ట్రస్టు
2. శ్రీవేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు
3. శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టు
4. శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టు
5. శ్రీబాలాజీ వికలాంగుల శస్త్రచికిత్స, పరిశోధన, పునరావాస సంస్థ (బర్డ్)
6. శ్రీవేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టు
7. శ్రీ శ్రీనివాస శంకర నేత్రాలయ ట్రస్టు
8. శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకం
9. శ్రీవేంకటేశ్వర పురాతన ఆలయ వారసత్వ పరిరక్షణ ట్రస్టు
10. శ్రీవేంకటేశ్వర బాలమందిరం ట్రస్టు

టీటీడీ ఈవో పేరుతోనే డీడీ, చెక్‌లు

ఈ ట్రస్టులకు విరాళాలు ఇవ్వాలనుకుంటున్న దాతలు డిమాండ్ డ్రాఫ్టు, చెక్కులను కార్యనిర్వహణాధికారి, టీటీడీ, తిరుపతి పేరుతో సమర్పించాలి.

- రూ. కోటి, అంతకుమించి విరాళాలిచ్చే దాతతోపాటు అతని కుటుంబ సభ్యులకు (ఐదుగురు) రూ.2,500 అంతకుమించి అద్దెతో వీఐపీ సూట్ కేటాయిస్తారు. దీనిని ఒక సంవత్సరంలో మూడు రోజులు ఉచితంగా పొందవచ్చు.
- దాతతోపాటు అతని కుటుంబ సభ్యులు

తిరుపతి నుండి తిరుమలకు కాలినడక మొక్కులతో వెళ్లే భక్తులకు టీటీడీ దివ్యదర్శనం పేరుతో ప్రత్యేకంగా స్వామి దర్శనానికి అనుమతి ఇస్తోంది. ఇలా అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గాల్లో సాధారణ రోజుల్లో 15 వేలు, సెలవులు, ఉత్సవాల రోజుల్లో 40 వేల వరకు వస్తున్నారు. పెరటాశి మాసం (తిరుమల శనివారాల్లో) ఈ సంఖ్య యాభైవేల వరకు ఉంటుంది.

ఐదుగురికి ఒక సంవత్సరంలో మూడు రోజులు ఉచితంగా వీఐపీ బ్రేక్ కల్పిస్తారు. మూడు రోజులపాటు సుప్రభాత దర్శనం కల్పిస్తారు. దాత అభీష్టం మేరకు సంవత్సరంలో ఒకరోజు తిరుమల ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులచే ఆశీర్వచనం అందజేస్తారు. సంవత్సరంలో ఓసారి ప్రసాదంగా పది పెద్ద లడ్డూలు, పది మహాప్రసాదం ప్యాకెట్లు ఇస్తారు.

● సంవత్సరానికి ఒకసారి ఒక శాలువా, ఒక రవికగుడ్డ బహూకరిస్తారు.

● దాత మొదటిసారి తిరుమలను సందర్శించినపుడు శ్రీవారి ప్రతిమలతో కూడిన వెండి పతకంతో పాటుగా ఒక ఐదు గ్రాముల బంగారు డాలరు ఇస్తారు.

● దాతలు తమ పేరుతో విరాళం ఇస్తే ఆ దాత జీవితకాలం; సంస్థలు, సమిష్టి దాతలతో విరాళం ఇస్తే 20 సంవత్సరాల పాటు టీటీడీ సదుపాయాలు అందుతాయి. ఈ పథకానికి ఆదాయపు పన్ను మినహాయింపు ప్రయోజనాలు వర్తిస్తాయి. దాత కోరిన విధంగా ఒకసారి శ్రీనివాస మంగాపురంలో సర్వకామప్రద లక్ష్మీ శ్రీనివాస మహాయజ్ఞం నిర్వహిస్తారు.

లక్ష, అంతకు మించి విరాళాలిచ్చే దాతలకు...

● దాతతోపాటు అతని కుటుంబ సభ్యులకు (ఐదుగురు) సంవత్సరంలో ఒకరోజు రూ.100 అద్దె గది ఉచితంగా కేటాయిస్తారు.

● దాత, కుటుంబ సభ్యులకు (ఐదుగురు), సంవత్సరంలో ఒకరోజు సుపథం ప్రవేశం ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు.

● ఏడాదిలో ఒకసారి ఆరు చిన్నలడ్డూలు, శాలువా, జాకెట్టు పీస్ బహూకరిస్తారు.

రూ.ఐదు లక్షలు, అంతకు మించి విరాళాలిచ్చే దాతలకు...

● దాతతోపాటు అతని కుటుంబ సభ్యులకు (ఐదుగురు), సంవత్సరంలో మూడు రోజులు డోనర్స్ కౌంటరులో ఉచిత లేదా అద్దె చెల్లింపు ప్రాతిపదికపై వీఐపీ వసతి కల్పిస్తారు.

● దాతకు, అతని కుటుంబ సభ్యులకు (ఐదుగురు), మూడు రోజులు సుపథం ప్రవేశం ద్వారా శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు.

● సంవత్సరంలో ఒకసారి పది చిన్న లడ్డూలు, ఒక శాలువా, ఒక రవిక బట్ట బహూకరిస్తారు. దాతకు మొదటిసారి శ్రీవారి ప్రతిమలతో కూడిన ఒక వెండి పతకం, ఐదు మహాప్రసాదం ప్యాకెట్లు అందజేస్తారు.

రూ.పది లక్షలు, అంతకు మించి...

● దాతకు అతని కుటుంబ సభ్యులకు (ఐదుగురు) రూ.500 అద్దె వీఐపీ సూట్ గది యేటా మూడు రోజులు ఉచితంగా కేటాయిస్తారు.

● దాతకు, వారి కుటుంబ సభ్యులకు (ఐదుగురు) సంవత్సరంలో మూడు రోజులు బ్రేక్ లేదా ప్రారంభ సమయంలో శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు.

● సంవత్సరంలో ఒకసారి ప్రసాదంగా ఇరవై (20) చిన్న లడ్డూలు, ఒక శాలువా, ఒక జాకెట్టు పీస్ బహూకరిస్తారు.

● దాత మొదటిసారి తిరుమలను సందర్శించినపుడు శ్రీవారి ప్రతిమలతో కూడిన ఒక వెండి పతకంతో పాటుగా ఐదు గ్రాముల బంగారు డాలరు ఇస్తారు.

వ్యక్తిగత దాతలు సదుపాయాలిలా పొందాలి

● దాతలు సంబంధిత ట్రస్టు ద్వారా పొందిన పాసు పుస్తకాన్ని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద చూపించాలి.

● దాతతోపాటు ఐదు మందిని శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. వారి వివరాలు ముందస్తుగా పేర్కొనవలెను. వారి ఫొటో గుర్తింపు కార్డులను చూపించాలి.

● పాసుపుస్తకం, ఇన్‌కమ్ ట్యాక్స్ సర్టిఫికేట్

దాతల విభాగంలో విరాళాలు సమర్పిస్తున్న భక్తులు

ఆ దాతపేరుతోనే ఇస్తారు.

● ప్రతిసంవత్సరమూ దాత జీవిత సర్టిఫికేట్‌ను దాతల విభాగం, టీటీడీకి సమర్పించాలి.

● దాత ఏవైనా కారణాలచేత తిరుమలకు వచ్చి ప్రసాదాలు, బహుమానాలు, దర్శనాలు స్వీకరించలేకపోతే వారి లైఫ్ సర్టిఫికేట్, సంతకంతో కూడిన గుర్తింపు పత్రాన్ని నిర్దేశిత వ్యక్తికి సూచించినట్లయితే వారికి సౌకర్యాలు కల్పిస్తారు. ఈ వివరాలు ముందస్తుగా తిరుమలలోని దాతల విభాగంలో తెలిపి, వారి అనుమతి పొందాలి.

● దాతతోపాటు పేర్కొన్న నలుగురు సభ్యుల పేర్లు జీవితకాలంలో మూడుసార్లు మాత్రమే తగిన కారణాలు తెలిపి టీటీడీ కార్యనిర్వహణాధికారి అనుమతితో మార్పు చేసుకోవచ్చు.

● ముందస్తుగా దాతలకు తెలపకుండానే పై సవరణలలో ఎలాంటి మార్పులు, చేర్పులు చేసుకోవడానికైె టీటీడీకి సర్వహక్కులు కలవు.

కంపెనీలు, ట్రస్టులు, సంస్థలు సదుపాయాలిలా పొందాలి

పాతపద్ధతి ప్రకారం, ఐదుగురు సభ్యులతో కూడిన కంపెనీ, ట్రస్టు, సంస్థలకు ఈ క్రింద పేర్కొన్న షరతులు వర్తిస్తాయి.

● కేవలం డైరెక్టరు, మేనేజింగ్ డైరెక్టరు, మేనేజింగ్‌ట్రస్టీ, ఎవరైనా భాగస్వాములు, ఉద్యోగస్థులు వారి కుటుంబసభ్యులకు మాత్రమే ఈ సదుపాయాలు వర్తిస్తాయి.

● డైరెక్టరు, మేనేజింగ్ డైరెక్టరు లేక కంపెనీ సెక్రటరీ, మేనేజింగ్ ట్రస్టీ లేక సంస్థలోని ఇతర సభ్యులు కేవలం ఐదుమంది పేర్లను పేర్కొంటూ గుర్తింపు పత్రాలు జతపరచి అధికారిక పత్రాలు సమర్పించాలి. ఈ పత్రాలను 15 రోజులలోపు తిరుమలలోని దాతల విభాగంలో అందజేసి ముందస్తు అనుమతి పొందాలి.

● డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్, మేనేజింగ్ ట్రస్టీలు, భాగస్వాములు, ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు తగు గుర్తింపుకార్డు చూపించగలిగితేనే వారిని దర్శనానికి అనుమతిస్తారు. ఇట్టి సంస్థలు మనుగడలోనే ఉన్నట్లు దాతల విభాగానికి తగు పత్రాల్ని సమర్పించాలి.

● ఈ సంస్థలకు సంబంధించిన పై వారు ఏ కారణం చేతనైనా తిరుమలకు వచ్చి దర్శనం, ప్రసాదం, బహుమానం తీసుకోని ఎడల ఆ సంస్థలకు సంబంధించిన సర్టిఫికేట్‌ను, అధికారిక గుర్తింపు పత్రాన్ని నిర్దేశిత సంతకంతో ఎవరికి ఆ సౌకర్యాలు కలుగజేయాలో తిరుమలలోని దాతల విభాగానికి ముందే తెలుపుతూ వారి నుండి ఉత్తర్వులు ముందే పొందాలి.

● దాత ఆ సంస్థలకు సంబంధించిన చిరునామాతో విరాళాలు ఇచ్చినపుడు వారికి ఆ సంస్థల పేర్లతోనే పాసుపుస్తకం, ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపు సర్టిఫికేట్ ఇస్తారు.

● ఈ సవరణలు 05-11-2011 తర్వాత విరాళాలిచ్చిన దాతలకు వర్తిస్తాయి.

విరాళాలను డిమాండు డ్రాఫ్టు లేదా చెక్కు ద్వారా మాత్రమే అందజేయాలి. డీడీతో పాటుగా దాత రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలను జతచేస్తూ, దాతకు సంబంధించిన వివరాలు అంటే- దాతతో కలుపుకుని ఐదుగురి కుటుంబ సభ్యులపేర్లు, బంధుత్వం, వారి వయస్సు, చిరునామా తెలియజేయాలి.

● తిరుమలలో విరాళాలను ఇవ్వడానికి (చెక్కు లేదా డిమాండ్ డ్రాఫ్టు ద్వారా మాత్రమే) ఉపకార్యనిర్వహణాధికారి కార్యాలయం, డోనార్ సెల్, టీటీడీ, తిరుమల వద్ద సంప్రదించండి. (ఫోను నెంబర్లు- 0877-2263472, 3727) ●

శ్రీవేంకటేశ్వర స్వామిని తమ ఇంటి అల్లుడిగా, పద్మావతి అమ్మవారు ఇంటి అడబిడ్డగా తాళ్ళపాక అన్నమయ్య వంశీకులు కల్యాణోత్సవం నిర్వహిస్తున్నారు. తొలుత తాళ్ళపాక అన్నమయ్య మనువడు తిరు వేంకటనాథన్ క్రీ.శ. 17.7.1546లో తిరుమల శ్రీవారికి వైవాహికోత్సవం (కల్యాణోత్సవం) నిర్వహించారు.



స్వామి సన్నిధి... శుభకార్యాలకు పెన్నిధి

ఆపదమొక్కులవాడికి భక్తులు వివిధ రూపాల్లో మొక్కులు చెల్లిస్తుంటారు. నిత్యపెళ్లికొడుకైన ఆ స్వామి సన్నిధిలో వివాహబంధంతో ఒక్కటవుతుంటాయి కొత్తజంటలు. మరికొందరు భక్తులు నామకరణం, అన్నప్రాశసన, చెవులు కుట్టించడం, అక్షరాభ్యాసం, కేశఖండన, ఉపనయనం, సత్యనారాయణస్వామి వ్రతం చేయిస్తూ తరిస్తున్నారు భక్తకోటి. ఇందుకు టీటీడీ పౌరోహిత సంఘం కల్యాణ వేదిక కేంద్రమైంది.

పురోహిత సంఘం

తిరుమలలో సనాతన హైందవ సంప్రదాయానికి లోబడి వైదిక కర్మలు నిర్వహించేందుకు టీటీడీ పౌరోహిత సంఘం ఉంది. ఇక్కడ నిష్ణాతులైన పురోహితులు ఉన్నారు. మొత్తం 120 మంది పౌరోహితులు, మంగళవాయిద్యాలు వాయించటం, చెవిపోగులు కుట్టడం వంటి వాటిలో నాయీ బ్రాహ్మణుల 24 గంటలూ మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు.

వెంకన్న సన్నిధిలో ముహూర్తంతో పనిలేదు!

దేవదేవుని సన్నిధి అయిన తిరుమల క్షేత్రంలో నిత్యం పెళ్లి మంత్రాలు వినిపిస్తాయి. బాజాభజంత్రీలు మోగుతూనే ఉంటాయి. ఇలా తిరుమలలో రోజూ వివాహాలు జరుగుతూనే ఉంటాయి. శుభలగ్నాలతో పనిలేకుండా కూడా పెళ్లి వేడుకలు సాగుతుండటం ఇక్కడి ప్రత్యేకత.

ఉచిత 'కల్యాణం'

● భారతీయ ఆశ్రమ ధర్మాలకు ఊపిరైన వివాహ బంధం పటిష్టతకు టీటీడీ గట్టి పునాదులు వేసింది. అదే తరహాలోనే 'కల్యాణం' పేరుతో కొత్త పథకానికి టీటీడీ ఈవో డాక్టర్ దొండపాటి సాంబశివరావు శ్రీకారం చుట్టారు.

అన్నప్రాశన

చెవులు కుట్టడం

అక్షరాభ్యాసం

వివాహానికి కావాలసిన వాటినన్నిటినీ ఉచితంగా సమకూర్చుటం వల్ల ధార్మిక ప్రచారంతో పాటు మానవసేవకూ మార్గం ఏర్పడుతుందని టీటీడీ భావించింది.

● తిరుమల కల్యాణవేదిక పౌరోహిత సంఘం కేంద్రంగా 2016, ఏప్రిల్ 25 నుండి 'కల్యాణం' పథకానికి శ్రీకారం చుట్టారు. పురోహితుడు, మంగళవాయిద్యాలు, పెళ్లివేడుక వీడియో విద్యుత్ చార్జీలకు రూ.860 వసూలు చేసే విధానాన్ని రద్దు చేశారు.

● వివాహం సందర్భంగా శ్రీవారి కానుకగా పసుపు, కుంకుమ, అక్షింతలు, కంకణాలు అందజేస్తారు. ఇదే సందర్భంగా రూ.300 టికెట్ల క్యూలైను నుండి కొత్తజంటలతోపాటు వారి అమ్మానాన్నలు, బంధుమిత్రులు మొత్తం 6 మందిని శ్రీవారి దర్శనానికి అనుమతిస్తారు. కొత్త జంటకు శ్రీవారి ప్రసాద బహుమానంగా పది చిన్న లడ్డూలు అందజేస్తారు.

● చట్టప్రకారం వధూవరులు మేజరై ఉండాలి. వారి వయసు తెలిపే 10వ తరగతి మార్కుల జాబితా, ప్రభుత్వ గుర్తింపు కార్డులు చూపాలి. పెళ్లికి పెద్దల అంగీకారం ఉండాలి. వధువు, వరుడి తల్లిదండ్రులు లేదా కుటుంబ పెద్దలు హాజరు కావాలి.

● ఫొటోమెట్రిక్ పద్ధతిలో అందరూ వేలి ముద్రలు వేసి రిజిస్టర్ చేసుకున్నాకే పెళ్లి వేడుక నిర్వహిస్తారు. పెళ్లి తర్వాత ఎస్ఎంసీలోని 232 కాటేజీలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందవచ్చు.

● పౌరోహిత సంఘంలో సామూహిక పెళ్లి వేడుక నిర్వహించుకునేందుకు టీటీడీ కొత్తగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించింది. www.ttdseva online.com ద్వారా భక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు.

తిరుమలలో 23 మఠాలు, ప్రైవేట్ సత్రాలు, టీటీడీకి సంబంధించిన శంకుమిట్ట కాటేజీ (ఎస్ఎంసీ) 6, ట్రావెల్స్ బంగ్లా కాటేజీ (టీబీసీ) 2 కల్యాణ మండపాల్లోనూ పెళ్ళిళ్లు చేసుకోవచ్చు.

వీటికి మాత్రమే నగదు చెల్లించాలి?

టీటీడీ పౌరోహిత సంఘం కల్యాణవేదికలో వివాహాలు మాత్రం ఉచితం. అయితే, మిగిలిన వాటికి నగదు చెల్లించాలి. వీటి నిర్వహణకోసం కేవలం గంట ముందు వచ్చి నగదు చెల్లించి రశీదు పొందితే చాలు టీటీడీ అవసరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. నగదు చెల్లింపు వివరాల్లోకి వెళితే..., ఉపనయనం:రూ.300, చెవులు కుట్టించడం: రూ.50, అన్నప్రాశన–రూ.200,

హుండీలో భక్తులు సమర్పించిన కానుకల్ని లెక్కించే ప్రాంతాన్ని పరకామణి అంటారు. కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, బంగారు ఆభరణాలు వేరు చేస్తారు. వజ్రాలు, విలువైన రత్నాలు, బంగారు ఆభరణాలు, గోల్డ్ బిస్కెట్లు, డాలర్ల విలువ కట్టి తిరుమలలో ఉన్న బ్యాంకులలో భద్రపరుస్తారు.

నామకరణం-200, కేశఖండన-రూ.200, అక్షరాభ్యాసం:రూ.200, సత్యనారాయణ స్వామి వ్రతం:రూ.300, నవగ్రహ హోమం: రూ.300, రూ.100, ప్రార్థనావివాహం-రూ.200.

నామకరణం

హిందువులు నిర్వహించే షోడశ కర్మలలో నామకరణం, అన్నప్రాశన, కర్ణవేధ, కేశఖండన, అక్షరాభ్యాసం, ఉపనయనం అతిముఖ్యమైనవి. వీటన్నింటినీ వెసులుబాటును బట్టి ఇండ్లలోనూ, లేదా ఎవరికి ఎక్కడ మొక్కుబడి ఉంటే అక్కడి దేవాలయాలలోనూ నిర్వహిస్తుంటారు. అయితే తిరుమలలో ఆయా కార్యక్రమాలు చేయిస్తామని మొక్కుకున్నవారు తిరుమలకు వచ్చి, ఆయా కార్యక్రమాలను జరిపించుకోవడాన్ని ఒక వేడుకగా నిర్వహించుకోవడం పరిపాటి. ముఖ్యంగా తమ పిల్లలకు ఏవైనా గండాలు లేదా ఆపదలు కలిగితే, అటువంటప్పుడు వారు సవ్యంగా ఉంటే ఆయా కార్యక్రమాలను తిరుమల స్వామివారి సన్నిధిలో జరిపించుకుంటామని మొక్కుకుంటారు. స్వామి వారి అనుగ్రహంతో వారికి ఆ గండాలు లేదా ఆపదలు గడిచి, గట్టెక్కిన తర్వాత తిరుమల వచ్చి మొక్కుబడులు తీర్చుకోవడం పరిపాటి. సాధారణంగా ఈ కార్యక్రమాలను తిరుమల పౌరోహిత సంఘంలో నిర్వహిస్తారు. అలా నిర్వహించుకోవడాన్ని స్వామివారి ఆశీస్సులతో కూడిన అనుగ్రహంగా, తమ అదృష్టంగా భక్తులు భావిస్తారు.

సత్యనారాయణ స్వామి వ్రతం

దక్షిణాది రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక చోట్ల శ్రీసత్యనారాయణస్వామి వ్రతం చేయించే సంప్రదాయం ఉంది. ఈ పూజకు చాలా ఆదరణ ఉంది. విష్ణుమూర్తి అంశయైన శ్రీ సత్యనారాయణ స్వామి అంటే హిందువులందరికీ అపారమైన భక్తి విశ్వాసాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరిజిల్లా అన్నవరంలో సుప్రసిద్ధ సత్యనారాయణ స్వామి దేవాలయం ఉంది. అనేకమంది కుటుంబంతో సహా ఆ దేవాలయానికి వెళ్లి అక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం, పూజలు చేస్తారు. ఈ కార్యాన్ని తిరుమల పౌరోహిత సంఘంలోనూ నిర్వహిస్తారు.

ప్రార్థనా వివాహం (మరుమాంగల్యం)

హిందూ సంప్రదాయబద్ధంగా వివాహం చేసుకున్న జంటలకు అనేక రకాల దోషాల నివారణ కోసం ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తారు. వివాహం జరిగినా సంతానం లేకపోతేనో, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక సమస్యలవంటి కారణాలతో ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తారు. తొలుత కొత్తమాంగల్యం ధరిస్తారు. అనంతరం వివాహం సందర్భంగా కట్టిన తాళి మంగళసూత్రాన్ని శ్రీవారి హుండీలో సమర్పిస్తారు. అలా చేయడం వల్ల వివాహబంధంలోని ఆటంకాలు తొలగినట్లుగా భావిస్తారు.

శ్రీవారి సేవలో తరించిన హైందవేతరులు

సనాతన హైందవ క్షేత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని హిందువులతోపాటు హైందవేతరులు కూడా సేవించి తరించారు. వారు నిర్దేశించిన వాటిలో చాలావరకు టీటీడీ కూడా అనుసరిస్తూ భక్తులకు విశిష్ట సేవలు అందిస్తోంది.

శ్రీవారి ఆలయంలో మన్రో గంగాళం

● మద్రాసు ప్రెసిడెన్సీ గవర్నరుగా ఉన్న సర్ థామస్ మన్రో తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతుండడంతో అతని కార్యదర్శుల్లో ఒకరు తిరుమలేశునికి మొక్కుకోమని సలహా ఇచ్చారు. ఆ సలహాను స్వీకరించటంతోనే మన్రో కడుపునొప్పి తగ్గింది ● మొక్కుని తీర్చుకునేందుకు ప్రతిరోజూ ఒక గంగాళానికి సరిపడా మిరియాల పొంగలిని భక్తులకు ప్రసాదంగా అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు మన్రో. అందుకోసం మన్రోగంగాళం పేరుతో, చిత్తూరు జిల్లాలోని వాయల్పాడు తాలూకా, కోటబయలు అనే గ్రామం నుంచి వచ్చే ఆదాయాన్ని వినియోగించేలా ఒక శాశ్వత నిధి ఏర్పాటు చేశారు ● ఆ నిధితో ఏర్పాటు చేసిన ప్రసాదాల పంపిణీ వ్యవస్థ తిరుమల ఆలయంలో నేటికీ నిర్విఘ్నంగా అమలవుతోంది.

వెంకన్నపై లార్డ్ విలియమ్స్ భక్తి విశ్వాసాలు ● బ్రిటిష్‌ప్రభుత్వంలోని ఉన్నతాధికారి లార్డ్ విలియమ్స్ దీర్ఘకాలిక రోగంతో బాధపడేవాడట. తనకు నయమైతే శ్రీవేంకటేశ్వరుని దర్శిస్తానని మొక్కుకొనమన్న ఓ హిందూ అధికారి సూచన మేరకు విలియమ్స్ స్వామివారికి

భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్న పోటు అర్చకుడు

మన్రో గంగాళం

దణ్ణం పెట్టుకున్నాడట. ఆ వ్యాధి ఆ రోజు నుండి క్రమంగా నయమైంది ● దాంతో లార్డ్ విలియమ్స్ 'చలివందిలి' పేరుతో తిరుపతి నుండి తిరుమలకు వచ్చే కాలిబాటలోని తొలిమైలులో (నేరేడు మాకుల ప్రాంతం) చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇది కాలినడకలో వచ్చే భక్తుల దాహార్తిని తీర్చింది ● ఈ సేవను ఇప్పటికీ టీటీడీ కొనసాగిస్తోంది ● షేక్ హుస్సేన్ అనే భక్తుడు తన తాత, తండ్రుల సంకల్పం మేరకు స్వామివారికి ఒక్కొక్కటి 23 గ్రాముల బరువు కలిగిన 108 బంగారుపూలను బహూకరించారు. ప్రతి మంగళవారం గర్భాలయ మూలమూర్తికి అష్టదళ పాద పద్మారాధన సేవలో ఈ బంగారు పుష్పాలే వాడతారు ● స్వామి సన్నిధిలో బీబీ నాంచారమ్మ అనే మహ్మదీయ భక్తురాలు సేవ చేసినట్టు చరిత్ర. ఈమె భక్తి పారవశ్యంపై రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి ● మొగలు చక్రవర్తులైన అక్బర్, జహంగీర్ చిత్రాలు ఉన్న 500 నాణేలతో ఉన్న దండను శ్రీవారికి సమర్పించారు ● కింగ్‌జార్జ్, విక్టోరియా రాణి చిత్రం ఉన్న 492 నాణేలతో మరో హారాన్ని తయారు చేశారు. 1972కు ముందు ఈ హారాలనే వినియోగించేవారు ● నాదస్వర చక్రవర్తి షేక్ చిన మౌలానా నాదస్వర విద్వాంసులుగా సేవలందించారు. ఆయన ఏకైక కుమార్తె బీబీ జాన్ కుమారులు షేక్ ఖాసీం, షేక్ బాబు తిరుమలేశుని ఆలయం నాదస్వర విద్వాంసులుగా సేవలు అందిస్తున్నారు.



వైష్ణవుల్లో వడగలై, తెంగలై అనే రెండు తెగలు ఉన్నాయి. వడగలై వారు ఆంగ్లంలోని 'యు' ఆకారంలో ఊర్ధ్వపుండ్రాలు (నామం) దిద్దుకుంటారు. తెంగలైవారు 'వై' ఆకారంలో తిరునామం ధరిస్తారు. శ్రీవారి నుదుటన దిద్దే నామం యు, వై ఆకారాలకు మధ్యస్థంగా తమిళ అక్షరంలో 'ప' ను పోలి ఉంటుంది. ఈ నామాన్ని 'తిరుమణికావు' అని అంటారు.

వైభవోత్సవాల వైభోగం



వైభవోత్సవాల కోసం టీటీడీ నిర్మించిన నమూనా ఆలయంలోని మూలమూర్తి

ఏడుకొండల స్వామి ఏడాది పొడవునా 450 కి పైగా ఉత్సవాలు, సేవలు అందుకుంటారు. ఇవి పూర్వం నుండి ఆయా మాసాల్లో నిర్దిష్టంగా ఆచరణలో ఉంటూ నేటికీ నిర్విఘ్నంగా సాగుతున్నాయి. తిరుమలలో ఏటేటా పెరిగిపోతున్న భక్తులందరికీ స్వామి దర్శనం కల్పించలేని తరుణంతోపాటు సప్తగిరుల దరిచేరలేని వారి కోసం, శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారే ఊరూరూ వెళ్లి తన దర్శనభాగ్యాన్ని కటాక్షిస్తున్నారు. 'వైభవోత్సవాలు' పేరుతో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యక్రమాలు నిర్వహిస్తూ, తిరుమలేశుని వైభవ ప్రాశస్త్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటుతున్నారు. లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ధార్మిక సంస్థ ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేస్తోంది.

నమూనా ఆలయంలో నిత్య, వార, విశేష సేవలు

తిరుమల శ్రీవారి ఆలయంలోని గర్భాలయ మూలమూర్తి తరహాలోనే నమూనా ఆలయం నిర్మిస్తారు. ఈ ఆలయ నిర్మాణంలో ఆగమ శాస్త్రం, ఆలయవాస్తు నిబంధనలు తప్పక పాటిస్తారు. తర్వాత ఆగమోక్తంగా పూజలతో మూలమూర్తి విగ్రహ ప్రతిష్ఠ చేస్తారు. తర్వాత తిరుమల ఆలయ తరహాలోనే ప్రతినిత్యం వేకువ జాము సుప్రభాతం నుండి రాత్రి ఏకాంత సేవ వరకు గర్భాలయ మూలమూర్తి, శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి పూజాకైంకర్యాలు, నిత్య, వార, విశేష సేవలు నిర్వహిస్తారు. తిరుమల ఆలయ తరహాలోనే భక్తులకు మూలమూర్తి సర్వదర్శనం కల్పిస్తారు. తిరుమలకు రాలేని భక్తులతోపాటు నగరాల్లో ఉండే భక్తులు వైభవోత్సవాల్లో విశిష్ట సేవల్లో దేవదేవుని దివ్యమంగళరూపాన్ని దర్శించి ఆనంద పరవశులవుతున్నారు.

రెండేళ్లలో ఐదునగరాల్లో వైభవోత్సవాలు

'శ్రీవారి వైభవోత్సవాలు' సాగరతీరనగరం విశాఖపట్నంలో 2014 జూలై 21వ తేదిన ప్రారంభించి ఎనిమిది రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రెండోవిడత గుంటూరులో 2015, ఏప్రిల్ 10 నుండి 18 వరకు,

నామధారణకు 16 తులాల పచ్చ కర్పూరం, ఒకటిన్నర తులాల కస్తూరి వాడతారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే శుక్రవారాల్లో 32 తులాల పచ్చకర్పూరం, మూడు తులాల కస్తూరి వాడతారు.

మూడోవిడత నెల్లూరులో ఆగస్టు 8 నుండి 16వ తేది వరకు, నాల్గోవిడత దేశరాజధాని న్యూఢిల్లీలో అక్టోబరు 30 నుండి నవంబరు 8వ తేది వరకు, ఇక ఐదోవిడత హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7 నుండి 12 వరకు వేడుకగా నిర్వహించారు. శ్రీవారి వైభవోత్సవాల నిర్వహణ కోసం వినతులు వెల్లువలా అందుతున్నప్పటికీ సమయాభావం, సిబ్బంది, వనరుల కూర్పు వంటి అంశాలతో ధార్మిక సంస్థ ఆచితూచి అడుగులు వేస్తూ కార్యక్రమాలకు నిర్వహిస్తోంది.

సుప్రభాత సేవతో శ్రీవారి మేల్కొలుపు

'కౌసల్యా సుప్రజారామా, పూర్వా సంధ్యా ప్రవర్తతే.. ఉత్తిష్ఠ నరశార్దూలా! కర్తవ్యం దైవమాహ్నికమ్''... ఈ వేకువ స్వాగతాన్ని తిరుమలకు వచ్చిన ప్రతి భక్తుడూ విని తరించాలనుకుంటాడు. ఇది దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామి వారిని మేల్కొలిపే దివ్యమంగళకర సుప్రభాతం.

నిత్యపూజల్లో ఇదే ప్రథమసేవ. నిత్యం వేకువజాము మూడు గంటలకు ప్రారంభమవుతుంది. ఆలయ అర్చకులు, జియ్యంగార్లు, ఏకాంగులు, శ్రీనివాసుని అనుగ్రహం పొందిన యాదవ వంశీకుడు (సన్నిధి గొల్ల) దేవాలయం వద్దకు చేరుకుంటారు. సుప్రభాతం పఠించే అధ్యాపకులు, తాళ్ళపాక అన్నమాచార్యుల వారి వంశీకుడు తంబురా పట్టుకుని మేలుకొలుపు పాట పాడేందుకు ముందుగా లోపలికి వెళతాడు. వెంటనే అర్చకులు కౌసల్యా సుప్రజా రామా.. అంటూ సుప్రభాతం పఠిస్తారు. ఆ తర్వాత వరుసగా వేంకటేశ్వర స్తోత్రం, ప్రపత్తి, మంగళాశాసనం ఆలపిస్తారు.

అదే సమయంలో తాళ్ళపాక వంశీయుడు తంబురా మీటుతూ ''మేలుకో శృంగార రాయా..'' అంటూ గర్భాలయంలో కొలువై ఉన్న మూలమూర్తిని మేల్కొలుపుతాడు. పరిచారకులు స్వామి వారి ముందు తెరను వేస్తారు. ప్రధాన అర్చకులు శ్రీవారికి నైవేద్యం పెట్టి తాంబూలం సమర్పించి, నవనీత హారతి ఇస్తారు. తర్వాత భక్తులను శ్రీవారి విశ్వరూప దర్శనానికి అనుమతిస్తారు.

తోమాలసేవతో అలంకరణ

తమిళంలో 'తోడుత్తమలై' అంటే దారంతో కట్టిన పూలమాల అని అర్థం. కాలక్రమంలో 'తోమాల'గా మారి అదే తోమాల సేవగా మారి ఉండవచ్చని అర్చకుల అభిప్రాయం. తోమాల సేవనే 'భగవతీ ఆరాధన' అని కూడా అంటారు. ఈ సేవలో భాగంగా వేంకటేశ్వర స్వామిని పూల మాలలతో అలంకరించటమే ఈ సేవ విశిష్టత.

కొలువుతో లెక్కల అప్పగింత

తోమాల సేవ తర్వాత పదిహేను నిమిషాల పాటు తిరుమామణి మండపంలో కొలువు శ్రీనివాసమూర్తికి దర్బార్ నిర్వహిస్తారు. బలి బేరానికి రాజోచిత మర్యాదలు నిర్వహించి ఆనాటి గ్రహ సంచార క్రమాన్ని ఆరోజు జరిపించబోయే ఉత్సవ విశేషాల గురించి విన్నవిస్తారు. ముందు రోజు కొప్పెర (హుండీ) కానుకల ఆదాయం వివరాలు, కరెన్సీనోట్లు ఎన్నెన్ని, నాణాల విలువ ఎంత... వంటివి స్వామి వారికి తెలియజేస్తారు. అనంతరం నువ్వులు, బెల్లం కలిపి దంచిన పిండిని స్వామికి నైవేద్యంగా పెడతారు.

సహస్ర నామార్చనతో స్వామి వైభవం

బ్రహ్మాండ పురాణంలోని స్వామి వారి వెయ్యి నామాలతో స్తుతిస్తూ చేసే అర్చన ఇది. ఈ అర్చన పూర్తయ్యాక శ్రీవారి పాదాల మీద ఉన్న పువ్వులు, తులసి దళాలతో శ్రీవారి దేవేరులకు పూజలు నిర్వహిస్తారు. ఈ సమయంలో మిరాశీదారు వరాహ పురాణంలోని లక్ష్మీ సహస్ర నామాలను పఠిస్తారు. తరువాత నక్షత్ర హారతి, కర్పూర హారతి ఇవ్వటంతో సహస్ర నామార్చన ఘట్టం పూర్తవుతుంది.

స్వామికి నివేదన

మేలుకొలుపు, అభిషేకాలు, కొలువు కూటం, సహస్ర నామార్చన పూర్తయ్యాక స్వామి వారికి నైవేద్యం పెడతారు. నైవేద్య సమర్పణకు ముందుగా శయన మంటపాన్ని శుభ్రం చేసి బంగారు వాకిలి తలుపులు మూసేస్తారు. తిరుమామణి మంటపంలోని గంటలు మోగిస్తారు. అర్చకులు మాత్రం లోపల ఉండి స్వామి వారికి అన్నప్రసాదాలైన పులిహోర, పొంగలి, దద్ధోజనం, చక్కెర పొంగలితోపాటు పిండివంటలైన లడ్డు, వడలు, అప్పాలు, దోసెలు, పోళీలు కులశేఖరపడి (స్వామివారికి ముందుమెట్టు) ఇవతల ఉంచి సమర్పిస్తారు. తర్వాత వరాహ పురాణంలో వేంకటేశ్వరుడిని స్తుతిస్తూ ఉన్న నూటఎనిమిది(108) నామాలను అర్చకులు అష్టోత్తర శతనామావళి పఠిస్తారు. నివేదన తర్వాత వైష్ణవాచార్య పురుషులు సన్నిధిలో దివ్యప్రబంధం పారాయణం చేస్తారు. దీన్నే శాత్తుమొర అంటారు.

ఏకాంత సేవ (పవళింపు సేవ)

నిత్యం అర్ధరాత్రి వేళ స్వామికి ఏకాంత సేవ నిర్వహిస్తారు. దీన్నే పవళింపుసేవ అంటారు. ముఖమంటపంలో రెండు వెండి గొలుసులతో కట్టిన ఊయలలో భోగ శ్రీనివాస మూర్తిని శయనింపచేసి పాలు, పండ్లు, బాదం పప్పు నైవేద్యంగా సమర్పిస్తారు.

రాత్రిపూట స్వామివారిని పూజించేందుకు వచ్చే బ్రహ్మదేవుని కోసం తగినంత నీటిని వెండి

సుప్రభాత సేవ

తోమాల సేవ


కొలువు


సహస్రనామార్చన



తిరుమలలోని శిలాతోరణం సహజ సిద్ధంగా ఏర్పడింది . ఆసియా, ఐరోపా ఖండాల్లో అద్వితీయమైంది. ప్రపంచంలో మరో రెండు మాత్రమే ఇలా సహజసిద్ధంగా ఏర్పడినట్టు గుర్తించారు. ఈ శిలాతోరణం 25 అడుగుల పొడవు, 10 అడుగుల ఎత్తు కలిగిన సహజ భౌగోళిక అంశంగా పేర్కొనవచ్చు.

కల్యాణోత్సవం

సహస్ర దీపాలంకార సేవ

ఏకాంత సేవ

గిన్నెలలో ఉంచుతారు. ఏడుకొండలవాడిని నిద్రపుచ్చేందుకు అన్నమయ్య కీర్తనలు ఆలపిస్తారు. 'తాళ్ళపాక వారి లాలి'గా ప్రసిద్ధి పొందింది.

విశేష పూజతో స్నపన తిరుమంజనం

శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ మలయప్పకు ప్రతి సోమవారం ఉదయం జరిగే ప్రధాన సేవ విశేషపూజ. ఈ పూజను కల్యాణోత్సవ మండపంలో నిర్వహిస్తారు. దీక్షాధారులైన వైఖానస అర్చకులు వేదికపై నవకలశాలు ప్రతిష్ఠిస్తారు. తిథి వార నక్షత్ర సహితంగా సంకల్పంతో హోమాన్ని నిర్వహిస్తారు. మంగళవాయిద్యాల, వేదఘోష నడుమ శుద్ధజలంతో శ్రీదేవి, భూదేవి, మలయప్పను స్నానపీఠంపై వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. పెరుగు, తేనె, కొబ్బరినీరు, పసుపు, చందన ద్రవ్యాలతో అభిషేకం చేస్తారు. అనంతరం తెరల మాటున ఉత్సవమూర్తులను కొత్త వస్త్రంతో తుడిచి పట్టువస్త్రం, పూలమాలతో అలంకరిస్తారు. పెద్దవడలు, లడ్డూలు, అన్న ప్రసాదాలు నివేదిస్తారు. తెరలు తీసి కర్పూర నీరాజనం సమర్పిస్తారు.

అష్టదళ పాదపద్మారాధన సేవ

108 బంగారు పుష్పాలతో ప్రతి మంగళవారం గర్భాలయ మూలమూర్తికి జరిగే సేవనే 'అష్టదళ పాద పద్మారాధన' అంటారు. వైఖానస అర్చకులు గర్భాలయ మూలమూర్తికి అర్ఘ్య పాద్యాచమనాది అనుష్టాన ఉపచారాలు సమర్పిస్తారు. స్వామి పాదపద్మాల చెంత కూర్మాసనంపై కూర్చుని అర్చనకు సిద్ధమవుతారు. ఆలయ పెద జీయంగార్ అందించిన బంగారు పద్మాలను స్వీకరించి 'ఓం శ్రీ వేంకటేశాయనమః' అంటూ అష్టోత్తర శతనామాలను ఉచ్చరిస్తూ స్వామి పాదపద్మాలకు అర్చన ప్రారంభిస్తారు. శ్రీవేంకటేశ అష్టోత్తర శతనామావళిని శ్రావ్యంగా పఠిస్తారు.

సహస్ర కలశాభిషేకం

అత్యంత ప్రాచీనమైన సహస్ర కలశాభిషేకం ప్రతి బుధవారం బంగారు వాకిలిలో ప్రధానసేవగా నిర్వహిస్తారు. సహస్ర కలశాభిషేకంలో భోగ శ్రీనివాసమూర్తితోపాటు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారి సేనాధిపతి విష్వక్సేనుడు పాల్గొంటారు. తూర్పు అభిముఖంగా భోగ శ్రీనివాసమూర్తిని ఆసీనుల్ని చేసి, గర్భాలయ మూలవిరాట్టును అనుసంధానిస్తూ సన్నని బంగారు తీగ లేదా పట్టుదారంతో కడతారు. శ్రీ భోగశ్రీనివాసమూర్తికి జరిగే సేవ సాక్షాత్తూ మూలవిరాట్టుకు జరిగినట్లన్న భావన. నేలపై ధాన్యం (వడ్లు)పోసి, 1008 వెండి కలశాలను సుగంధద్రవ్యాలు కలిపిన జలంతో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందన ద్రవ్యాలతో భోగ శ్రీనివాసమూర్తికి, విష్వక్సేనులవారికి అభిషేకిస్తారు. చివరగా అన్ని మూర్తులకు తులసి మాలలు అలంకరించి నవకలశాలలోని జలంతో బంగారు పళ్లెంతో సహస్రధారాభిషేకం చేస్తారు.

విశేషపూజ

అష్టదళ పాదపద్మారాధన

నేత్ర దర్శనం/తిరుప్పావడ సేవ

తిరుమల క్షేత్రంలో ప్రతి గురువారం రోజున శ్రీవారి దర్శనానికి విశిష్టత ఉంది. మూలమూర్తి దర్శనం, సమర్పించే నివేదనలు, అలంకారాలు విభిన్నంగా ఉంటాయి. ప్రతి గురువారం వేకువజామున రెండవ అర్చన తర్వాత మూలమూర్తి ఎలాంటి ఆభరణాలు, అలంకారాలు లేకుండా నిరాడంబర స్వరూపంతో దర్శనమిస్తారు. ఆభరణాలే కాకుండా నొసటన పెద్దగా ఉండే పచ్చకర్పూరపు తిరునామం (ఊర్ధ్వపుండ్రాలు) బాగా తగ్గిస్తారు. జగత్తునంతటినీ తన విశాల నేత్రాలతో వీక్షించే స్వామి నేత్రాలను దర్శించుకునే మహద్భాగ్యం ఆ రోజు మాత్రమే భక్తులకు కలుగుతుంది.

శ్రీవేంకటేశ్వర స్వామివారికి ప్రతి గురువారం రెండో అర్చన జరిగిన తర్వాత నివేదనోత్సవాన్ని 'తిరుప్పావడసేవ' నిర్వహిస్తారు. దీనినే అన్నకూటోత్సవమని కూడా అంటారు. శ్రీవేంకటేశ్వర స్వామికి బంగారు వాకిలి వద్ద నుండి నేరుగా సమర్పించే అన్ననివేదన ఇది. బంగారు వాకిలి ముందు గరుడాళ్వారుకు ఎదురుగా నాలుగు స్తంభాల మధ్య నేలపై వెదురు చాపలపై 6 బస్తాల బియ్యం (450 కిలోలు) తో తయారు చేసిన పులిహోర 'రాశి'గా నైవేద్యాన్ని సమర్పిస్తారు.

తిరుమల ఆలయంలోని శాసనాలకు అక్షరరూపం ఇచ్చారు. 1922 నుండి 1933 వరకు విశేష కృషి చేసి శాసనాలను ఆంగ్లంలోకి తర్జుమా చేశారు. తిరుమలలో లభించిన 649శాసనాలు, తిరుపతి గోవింద రాజస్వామి ఆలయంలో లభించిన 340 శాసనాలు, వివిధ ఆలయాల్లో లభించిన 170 శాసనాలు మొత్తం 1150 శిలాశాసనాలు టీటీడీ భద్రపరిచింది.

అభిషేకంతో మూలమూర్తి దివ్యమంగళరూపం

ప్రతి శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పవిత్రబ్రహ్మ ముహూర్తంలో శ్రీవేంకటేశ్వర స్వామివారికి జరిగే విశేషసేవ ‘అభిషేకం’. వక్షఃస్థల మహాలక్ష్మితోకూడి స్వయంభువుగా వెలసిన మూలవిరాట్టుకు నిర్వహిస్తారు. ప్రాచీనకాలం నుంచే అభిషేక సేవ నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. తొలుత జీయంగార్లు భక్తి ప్రపత్తులతో బంగారు శంఖంతో ఆకాశగంగ తీర్థాన్ని అర్చకులకు అందిస్తారు. ‘‘హరిః ఓం సహస్రశీర్షా పురుషః’’ అని పురుష సూక్తాన్ని పఠిస్తూ స్వామి శిరస్సుపై అభిషేకిస్తారు. వేదపండితులు పంచసూక్తులు, పంచోపనిషత్తులు పారాయణం చేస్తారు.

తర్వాత ఆవుపాలు, బంగారు బావి శుద్ధ జలంతో అభిషేకిస్తారు. తర్వాత పసుపు ముద్దలను వక్షఃస్థల మహాలక్ష్మికి సమర్పిస్తారు. అనంతరం స్వామికి కౌపీన వస్త్రాన్ని తీసివేసి పరిమళం పచ్చకర్పూరం, చందనం, కుంకుమపువ్వు) శిరసాదిగా పూసి హారతి సమర్పిస్తారు. తర్వాత బంగారు బావి జలంతో స్వామిని శిరాది పాదపర్యంతంగా అభిషేకించిన తర్వాత మరోసారి ఆకాశగంగ తీర్థంతో అభిషేకిస్తారు. సాలగ్రామ మాల, లక్ష్మీహారం.. క్లుప్తంగా ఆభరణాలు అలంకరిస్తారు. ఒక పట్టువస్త్రంతో శిరస్సుకు కిరీటంగా చుడతారు. నుదుటిపై పచ్చ కర్పూరంతో ఊర్ధ్వపుండ్రాన్ని (తిరునామం) తీర్చిదిద్దుతారు. ఆ తర్వాత ‘పచ్చ కర్పూరపు హారతి’ సమర్పిస్తూ తెరను తొలగించటంతో ఆ వెలుగుల్లో దేదీప్యమానంగా ప్రకాశించే ఆ స్వామి దివ్యమంగళరూపాన్ని దర్శించుకున్న భక్తకోటి తన్మయత్వానికి లోనవుతుందనటంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

శ్రీవారికి పుష్ప నివేదన

ప్రతిసంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తర్వాత కార్తీకమాసంలో స్వామివారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున విశిష్టమైన పుష్పయాగాన్ని నిర్వహించడం సంప్రదాయం. పూర్వం నుంచే పుష్పయాగాన్ని నిర్వహించేవారని క్రీ.శ.15వ శతాబ్దంలో తాళ్లపాక అన్నమాచార్యుల వారు తన కీర్తనల్లో ప్రస్తావించారు. తామర, మల్లి, చామంతి, సంపంగి, గులాబి, మరువం, దవనం, తులసి, గన్నేరు, నందివర్ధనం వంటి 20 రకాలకుపైగా సంప్రదాయ పుష్పాలను పుష్పయాగానికి వినియోగిస్తారు. పుష్పాధిపతిని ఆవాహనం చేసి 12 పర్యాయాలు యాగం పూర్తి చేసి ఉత్సవవర్లకు తిరుమంజనం, అభిషేకం, నైవేద్య, హారతులు పూర్తి చేస్తారు.

జగత్కల్యాణచక్రవర్తికి నిత్య కల్యాణోత్సవం

తిరుమల ఆలయంలో ప్రతినిత్యం సంపంగి ప్రాకారంలోని వేంకటరమణ స్వామి కల్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవిసమేత మలయప్పకు కల్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. మధ్యాహ్న వేళ శుభఘడియల్లో వైఖానస ఆగమోక్తంగా విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అంకుర్పారణతో జగత్కల్యాణ చక్రవర్తి నిత్య కల్యాణోత్సవం వేడుకకు శ్రీకారం చుడతారు. అర్ఘ్య పాద్యాచమనాది ఉపచారాలు, నూతన వస్త్రసమర్పణ, కంకణాల ప్రతిష్ట, తర్వాత ఉత్సవవర్లకు కల్యాణ కంకణ ధారణ, అగ్నిహోమం చేస్తారు. తాళ్లపాక వంశీయులు కన్యాదానం చేయగా, నిర్ణీత శుభఘడియల్లో మాంగల్యధారణ చేయిస్తారు. ఇక చివరగా పసుపు కలిపిన బియ్యాన్ని తలంబ్రాలు (అక్షతారోపణం) పోసిన తర్వాత నిత్యనూతన వధూవరులకు ప్రత్యేక హారతులు, నివేదనలు చేసి కార్యక్రమాన్ని ముగిస్తారు.

వైభవోత్సవాల్లో దాతల సహకారం

టీటీడీ నిర్వహించే కార్యక్రమాలకు తొలి నుండి దాతలు వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. టీటీడీ వైభవోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించటంలో ధార్మిక సంస్థలతోపాటు ఎందరెందరో దాతలు తెరవెనుక సంపూర్ణ సహకారం అందించారు. భూరి విరాళాలు సమర్పించి ఉత్సవాల నిర్వహణలో భాగస్వామ్యమై భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించారు.

అభిషేకం

సహస్ర కలశాభిషేకం

తిరుప్పావడ సేవ

పుష్పయాగం

వసంతోత్సవం



శ్రీవారికి ప్రతి గురువారం పూలంగిసేవ విశేష కుసుమాలతో అలంకరిస్తారు. మూలవిరాట్టు పాదాల నుండి శిఖపై కిరీటం వరకు అలంకరణలో వివిధ రకాల పూలమాలలు వినియోగిస్తున్నారు. సాలిగ్రామ మాలలు, శిఖామణి, శంఖు, చక్రం, కంఠహారం, అలంకార బిట్లు, 25 రకాల పూల కుచ్చులు అలంకరణలో వాడుతున్నారు. ఈ పూలంగి సేవ కోసం రోజువారి దిట్టంకంటే అదనంగా మరో 60 కేజీల పుష్పాలు వినియోగిస్తారు.

ఆలయం పక్కనే హథీరాం మఠం వద్ద శ్రీవారు, హథీరామ్‌జీ పాచికలాడుతున్న విగ్రహ మూర్తులు

మహంతులే మార్గదర్శకులుగా...

ఐదువందల ఏళ్ళ కిందట ఢిల్లీకి సుమారు 40 కిలోమీటర్ల దూరంలోని ‘క్రేడల్‌క్రేల’ గ్రామంలో రామానంద మఠం ఉండేది. ఆ మఠాధిపతి అభయ ఆనంద్‌జీ. ఈయన శిష్యుడే హథీరాంజీ. దక్షిణభారత దేశ యాత్రలో భాగంగా వేంకటాచలానికి చేరుకున్నాడు. శ్రీవేంకటేశ్వర స్వామిని అయోధ్య రాముడి అంశగా భక్తితో కొలుస్తూ ప్రసన్నం చేసుకున్నాడు. బావాజీ భక్తికి ముగ్ధుడైన స్వామి నిత్యం ఆనంద నిలయం దాటి హథీరాం మఠం విడిదికి వెళ్లి, బావాజీతో పాచికలాడేవారట. అయితే ఆటలో తానే ఓడిపోయి భక్తుని గెలిపిస్తూ ఆనందించేవారట. తిరుమలలో హథీరాంజీ స్థాపించిన మఠం ఆలయానికి ఆనుకుని ఆగ్నేయదిశలో ఉంది.

90 ఏళ్ల మహంతుల పాలన

క్రీ.శ.13వ శతాబ్దం తర్వాత విజయనగర రాజులు, ఆ తర్వాత 1843 ముందు వరకు ఈస్టిండియా కంపెనీ మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలోని ఉత్తర ఆర్కాటు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ పాలన సాగింది. 1843 ఏప్రిల్ 21 నుంచి 1933 వరకు 90 ఏళ్లపాటు ఆలయ పాలన హథీరాం మఠం మహంతుల చేతుల్లోనే సాగింది. 1843 జూలై 10 తేదీన హథీరాం మఠం తరపున శ్రీవారి ఆలయానికి తొలి ధర్మకర్తగా మహంత్ సేవాదాస్ బాధ్యతలు చేపట్టారు. ఆణివార ఆస్థానం రోజున బ్రిటీషు ప్రభువుల నుండి శ్రీవారి ఆలయ ఆస్తిపాస్తులు, స్వామికి అలంకరించే తిరువాభరణాలు, ఉత్సవమూర్తులు, ఉత్సవవర్ల ఊరేగింపులో వాడే వాహనాలు, కైంకర్యాల్లో వినియోగించే పురాతన వస్తువులు, వస్త్రాలు, పాత్రలు, ఆలయానికి సంబంధించిన అన్ని రికార్డులు సేవాదాస్‌కు అప్పగించారు. ఇందుకు తార్కాణంగానే తిరుమల ఆలయ లెక్కల అప్పగింతలు వంటి కార్యక్రమాలన్నీ ‘ఆణివార ఆస్థానం’ రోజునే నిర్వహించే ఆచారాన్ని టీటీడీ అమలు చేస్తుండటం విశేషం.



మహంత్ ప్రయాగదాస్

మహంతుల అధికారిక ముద్ర ‘విష్వక్సేన’

మహంతుల అధికారిక ముద్ర (సీలు) విష్వక్సేనుడు. సేవాదాస్ హయాంలోనే పుష్కరిణిలోని ‘జలకేళి మండపోత్సవం’ పేరుతో తెప్పోత్సవం ప్రారంభించారు. రెండవ ధర్మకర్తగా బాధ్యతలు తీసుకున్న ధర్మదాస్ తిరుపతి కపిల తీర్థం పుష్కరిణి, సంధ్యావందన మండపాన్ని జీర్ణోద్ధారణ చేశారు. 1878లో తిరుమల ఆలయంలోని పడికావలి గోపురం (మహద్వార గోపురం)కు మరమ్మతులు చేయించారు.

ప్రయాగదాస్ హయాంలో అభివృద్ధి వేగవంతం

మహంతుల పాలనలో చివరి విచారణకర్తగా బాధ్యతలు చేపట్టిన మహంత్ ప్రయాగదాస్ హయాంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పన వేగవంతం అయ్యాయి. 1900 సంవత్సరం నుంచి 1933లో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆవిర్భవించే వరకు 33 సంవత్సరాల పాటు ఆయన పాలన సాగింది. ఆ కాలంలో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, పనులు నేటి తరం టీటీడీ పాలకులకు కూడా మార్గదర్శకంగా నిలిచాయి. 1908లో ఆనంద నిలయం శిఖరంపై బంగారు కలశాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు సులభంగా తిరుమలకు వచ్చేందుకు ప్రధాన మార్గాలైన అలిపిరి, శ్రీవారి మెట్టు, కాలిబాట మార్గాలు అభివృద్ధి చేశారు. జంతుదాడుల నుంచి రక్షించుకోవటంతోపాటు వెలుతురు కోసం అటవీ కాలిబాటల్లో వాషింగ్‌టన్ (ఆధునిక బల్బులు) విద్యుత్ బల్బులు ఏర్పాటు

1801 నుండి 1843 వరకు బ్రిటన్‌లోని ఈస్టిండియా కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ నార్త్ ఆర్కాట్ జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సాగింది. పాలకుల చేతిలో టీటీడీ ఉంది. శ్రీవారి ఆలయ పాలనకు వారే పటిష్టమైన పునాదులు వేశారు. కఠినమైన నిబంధనలు, క్రమశిక్షణ పద్ధతులు అమలు చేశారు. నాటి బ్రిటీష్ బ్రూక్‌కోడ్ టీటీడీకి మార్గదర్శంగా ఉంది.

చేయించారు. అలిపిరిమార్గంలో గాలిగోపురం నిర్మించారు. తిరుమల, తిరుపతిలో ధర్మసత్రాలు నిర్మించారు. రహదారులు, తాగునీరు, శుభ్రత, ఆరోగ్యం, వైద్య సదుపాయం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించి పనులు వేగవంతం చేయించారు. పరిపాలన సౌలభ్యం కోసం తిరుపతిలో పాత హుజూరు ఆఫీసు నిర్మాణం, మద్రాసులో దేవస్థానం ముద్రణాలయం, తిరుపతిలో శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల నిర్మాణం, వేదపాఠశాల విస్తరణ, ఓరియంటల్ కళాశాల, ఆయుర్వేద పాఠశాల నిర్మాణాలు చేపట్టారు. మూలమూర్తి, ఉత్సవమూర్తులకు ఆభరణాలు, కిరీటాలు వంటి విలువైన నగలు తయారు చేయించారు. దేవాలయాల శిలాశాసనాలు పరిశోధన చేయించారు. 1933లో అప్పటి ఉమ్మడి మద్రాస్ ప్రభుత్వం ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఏర్పాటు చేయటంతో మహంతుల పాలన ముగిసింది.

ప్రస్తుత మహంత్ అర్జున్ దాస్

శ్రీవారికి మహంతుల 'నిత్యహారతి'

మహంతు బాబాజీ పేరుతో తిరుమల ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత సేవలో గోక్షీర నివేదనం, నవనీత హారతి సమర్పించే ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఆ నాటి నుంచి నేటి హథీరాం మహంత్ అర్జున్‌దాస్ లేదా మఠానికి చెందిన సాధువులు/బైరాగులు ప్రతిరోజూ వేకువజాము సుప్రభాతవేళకు ముందు ఆలయానికి వెళ్లి సంప్రదాయంగా హారతి అందజేస్తున్నారు. ఇక గోకులాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత మలయప్ప స్వామివారు హథీరాంమఠానికి విడిదికి వచ్చి ప్రత్యేక పూజలందుకుంటారు. మఠం మహంతుకు ఆలయ మర్యాదలు పరివట్టం, తీర్థం, శఠారి మర్యాదలు అందజేస్తారు.

మహంతుల కాలంలోనే స్థానికులకు కొండమీద స్థలాలు

అప్పటి వాతావరణ పరిస్థితుల వల్ల తిరుమలకొండ మీద ఆలయంలో పనుల నిర్వహణ కోసం సిబ్బంది కొరత ఉండడంతో సదుపాయాల్లేక భక్తులు ఇబ్బంది పడేవారు. దాంతో మహంతులు చొరవ తీసుకుని తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, వెంకటగిరి తదితర సమీప గ్రామ ప్రాంతాల్లో దండోరా వేసి అక్కడివారిని తిరుమలకు రప్పించారు. వారికి స్థలాలను, అనుభవ హక్కులు ఇచ్చారు. స్థిరనివాసం కల్పించారు. వ్యాపారాలకు అనుమతులిచ్చారు. కొండకు వచ్చే భక్తులకు అండగా ఉంటూ జీవనం సాగించుకునేందుకు స్థానికులకు మహంతులు భరోసా ఇచ్చారు.

	విచారణ కర్త	పాలన కాలం	సం.
1.	మహంతు సేవాదాస్	1843–1864	21
2.	మహంతు ధర్మదాస్	1864–1880	16
3.	మహంతు భగవాన్‌దాస్	1880–1890	10
4.	మహంతు మహావీర్‌దాస్	1890–1894	04
5.	మహంతు రామకృష్ణదాస్	1894–1900	06
6.	మహంతు ప్రయాగదాస్	1900–1933	33

రూ.వేల కోట్లలో మఠం ఆస్తులు

హథీరాం మఠం నేతృత్వంలో దేశవ్యాప్తంగా ఆస్తులు ఉన్నాయి. వీటి విలువ వేల కోట్లలో ఉంటుందని అనధికారిక లెక్కలు. ప్రధానంగా తిరుమల, తిరుపతిలో మఠాలతోపాటు ఆలయాలు ఉన్నాయి. వాటితోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో విలువైన ఆస్తులు ఉన్నాయి. మఠం నిర్వహణా బాధ్యతను 1962 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దేవాదాయశాఖ నిర్వహిస్తోంది.

మఠాధిపతిగా అర్జున్‌దాస్

హథీరాం మఠం మహంతుగా అర్జున్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 1987లో మహంతుగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఆయన్ను బాధ్యతల నుండి తప్పించింది. ఆ తర్వాత కోర్టు ఉత్తర్వులతో 2007లో తిరిగి మఠం మహంత్‌గా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి మహంత్ అర్జున్‌దాస్ కొనసాగుతున్నారు.

స్వామి సేవకు వేళాయెరా!

● రెండువేల ఏళ్ళ చరిత్ర కలిగిన తిరుమలేశుని ఆలయంలో అర్చక వ్యవస్థకు 1800 సంవత్సరాల చరిత్ర ఉంది. స్వామి ఆత్మసాక్షాత్కారంగా విఖనసముని తొలిసారిగా పూజా కైంకర్యాలు నిర్వహించినట్టు ఐతిహ్యం. ఆ తర్వాత ఆలయంలో మొదటిసారిగా భరద్వాజ గోత్రానికి చెందిన గోపీనాథ్ దీక్షితులు వేంకటేశుడికి పూజాకైంకర్యాలు నిర్వహించారు. తర్వాత కౌశిక గోత్రానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వచ్చారు. 1996 వరకు శ్రీవారి ఆలయంలో అర్చక మిరాశీ వ్యవస్థ కొనసాగింది. ఆలయ వ్యవహారాలు, నగల రక్షణ బాధ్యత వీరి చేతుల్లోనే ఉండేది. 1977 నుంచి ప్రస్తుతం భరద్వాజ గోత్రంలో అర్చక పైడిపల్లి, అర్చక గొల్లపల్లి, కౌశిక గోత్రంలో అర్చక పెద్దింటి, అర్చక తిరుపతమ్మగారి అనే నాలుగు కుటుంబాలు శ్రీవారి ఆలయంలో అర్చక వ్యవస్థను కొనసాగిస్తున్నాయి.

● భరద్వాజ గోత్రానికి చెందిన అర్చక గొల్లపల్లి రమణ దీక్షితులు, పైడిపల్లి శ్రీనివాస నారాయణ దీక్షితులు, కౌశిక గోత్రానికి చెందిన పెద్దింటి శ్రీనివాసమూర్తి దీక్షితులు, అర్చక తిరుపతమ్మగారి శ్రీనివాస నరసింహ దీక్షితులు ఇప్పుడు శ్రీవారి ఆలయంలో ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తున్నారు.

తిరుమల ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

● వీరు వేకువజామున 1గంటకు నిద్రలేస్తారు. చల్ల నీటి స్నానం చేసి మడి కట్టుకుంటారు. ద్వాదశి ఊర్ధ్వపుండ్రాళ్లు (నామాలు) పెట్టుకుంటారు.

● అర్చక నిలయంలో కొలువైన విఖనస ముని వద్ద ప్రార్థన చేస్తారు. సన్నిధి గొల్ల దివిటీ చేతబట్టి అర్చకులను ఆలయానికి తీసుకెళతారు. జీయర్ ఆదేశాలతో సన్నిధి గొల్ల ఆలయ తలుపులు తీస్తారు. గోవింద గోవింద అంటూ అర్చకులు ఆలయ ప్రవేశం చేస్తారు.

● గర్భాలయంలో కైంకర్య పూజా విధులు నిర్వహిస్తున్నందున మూలమూర్తిపై ఎక్కడ నోటి గాలి, లాలాజలం పడుతుందో? అని శిరోవస్త్రం (నోటికి వస్త్రం కట్టుకుంటారు).

● జీయర్ ఇచ్చే పుష్పాలను స్వామికి అలంకరించి, హారతులు సమర్పిస్తారు. వారపు, పర్వదినాల్లో విశేష అలంకరణ చేస్తారు. వేకువజామున 2.30 గంటలకు సుప్రభాతంలో మేల్కొలుపు నుంచి తిరిగి అర్ధరాత్రి 1.30 గంటలకు పవళింపు (ఏకాంత) సేవ వరకు నిత్య కైంకార్యల్లోనూ అర్చకులు పాత్ర విశేషంగా ఉంది. ఇలా అర్చకులు స్వామి సేవకులుగా సపర్యలు చేస్తూ పరమానందం పొందుతున్నారు.

12వ శతాబ్దంలో వెండి వాకిలి గోపురం, విమాన ప్రదక్షిణం నిర్మించారు. తర్వాత 13వ శతాబ్దం నుండి మహద్వార గోపురం, సంపంగి ప్రదక్షిణం నిర్మించారు. మహద్వారంపై నిర్మించిన గోపురాన్ని 'మహద్వార గోపురం', 'సింహద్వార గోపురం', 'పడికావలి గోపురం' అనే పేర్లతో పిలుస్తారు.

తరాలు మారినా... సంప్రదాయాలు మారలేదు!

అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వర స్వామివారి కైంకర్యంలో ఎన్నెన్నో సంప్రదాయాలు తరతరాలుగా కొనసాగుతున్నాయి. ఉత్సవ ప్రియుడైన స్వామివారి బ్రహ్మోత్సవాల నిర్వహణలో భక్తులు వందలయేళ్లుగా ప్రత్యేక కానుకలు సమర్పిస్తూ తమ భక్తి ప్రపత్తులు చాటుతున్నారు. వీటిలో తమిళనాడులోని శ్రీవిల్లిపుత్తూరు మాలలు, చెన్నయ్ నుండి గొడుగులు, తెలంగాణ రాష్ట్రంలోని గద్వాల సంస్థానం నుండి ఏరువాడ జోడు పంచెలు ప్రధానమైనవిగా పేర్కొనవచ్చు. వాటి విశేషాల గురించి తెలుసుకుందామా!!

తరాలుగా తిరుమలేశుని సేవలో చెన్నయ్ గొడుగులు

తిరుమలేశుని బ్రహ్మోత్సవాల సందర్భంగా చెన్నయ్ (నాటి చెన్నపట్నం) నుండి గొడుగులు సమర్పించే సంప్రదాయం వందలయేళ్లుగా వస్తోంది. చెట్టియార్లు, హిందూధర్మార్థ ట్రస్టుతో పాటు ఎన్నెన్నో కుటుంబాలు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నాయి.

నాడు దివిటీ వెలుగుల్లో...

సౌకర్యాలు అంతగా లేని నాటి రోజుల్లో దివిటీల వెలుగుల ఎడ్లబండ్లు, కాలినడకన ఊరేగింపుగా తీసుకొచ్చేవారట. దశాబ్దమున్నరకాలంగా గొడుగుల సమర్పణలో అనేకరకాల వివాదాలు చోటు చేసుకోవటంతో తిరుమల ఆలయ మర్యాదలు లేకుండా కేవలం భక్తులు గొడుగులు సమర్పిస్తే తీసుకోవటం ఆనవాయితీగా వస్తోంది. ఈ కారణంగా అనేకమంది భక్తులు శ్రీవారికి ఛత్రిలు సమర్పిస్తున్నారు. ఇందులో హిందూ ధర్మార్థ సమితి గత 12 ఏళ్లుగా గొడుగులు సమర్పించే కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహిస్తోంది.

- శ్రీవారి బ్రహ్మోత్సవం తొలిరోజు చెన్నయ్‌లోని చెన్నకేశవాలయం నుంచి 11 గొడుగులతో భక్తబృందం కాలినడకన బయలుదేరుతారు. తొలుత తిరుచానూరు అమ్మవారికి రెండు గొడుగులు సమర్పిస్తారు. తర్వాత గరుడసేవ రోజున ఆలయం వద్ద మరో 9 గొడుగులు సమర్పిస్తారు. స్వామివైభవం, దర్పానికి ప్రతీకగా ఆలయాల్లో గొడుగులను వాడే సంప్రదాయాన్ని వెయ్యేళ్ల క్రితమే భగవద్రామానుజుల వారు ఆరంభించినట్టు చరిత్ర.

లోకకల్యాణం కోసమే గొడుగుల సమర్పణ

లోకకల్యాణం కోసం పదకొండేళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. వందల కిలోమీటర్ల నుంచి కాలిబాటలో వీటిని తీసుకొస్తాం. మార్గంలో అడుగడుగునా పూజలు అందుకుంటాయి. ఈ గొడుగులు స్వామి వారికి సమర్పించటం వల్ల సకాలంలో వర్షాలు కురిసి, అందరూ క్షేమంగా ఉంటారని పెద్దల విశ్వాసం. ఎంతో భక్తి ప్రపత్తులతో ఈ కార్యక్రమాన్ని దీక్షగా నిర్వహిస్తున్నాం. ఈ యజ్ఞానికి టీటీడీ యాజమాన్యం సంపూర్ణంగా సహకరిస్తోంది.

- ఆర్ఆర్. గోపాలన్
చైర్మన్, హిందూ ధర్మార్థ ట్రస్టు



వరాహస్వామివారిదే తొలి దర్శనం... భక్తజన కోటి ఆరాధనలు అందుకుంటున్న తిరుమల క్షేత్రంలో ఆది దైవం శ్రీ వరాహస్వామి. అందుకే ఈ పుణ్యతీర్థాన్ని ఆది వరాహ క్షేత్రమని పిలుస్తుంటారు. వైకుంఠం వదిలి భూలోకం వచ్చిన శ్రీనివాసునికి వరాహ స్వామివారే స్థలాన్ని ప్రసాదించారు. దీనికి ప్రతిఫలంగా భక్తుల తొలి దర్శన భాగ్యాన్ని వరాహస్వామి పొందారు. తొలి దర్శనం, తొలి పూజ, తొలి నైవేద్యం వరాహస్వామికే అందుతున్నాయి.

4 నుండి 10 అడుగుల ఎత్తు వరకు...

శ్రీవారికి సమర్పించే గొడుగులను 4 నుండి 10 అడుగుల ఎత్తు వరకు తయారు చేస్తారు. గరుడసేవ కోసం 10 అడుగులు, ఇతర వాహనాలకు 9 అడుగులు, సూర్య, చంద్రప్రభ వాహనాలకు 7.5 అడుగులు, బంగారు తిరుచ్చి వాహనాలకు 4 నుండి 6 అడుగుల ఎత్తులో తయారు చేస్తారు. ఇవి ఒక్కొక్కటి రూ.5 వేల నుండి రూ.50 వేల వరకు ధర పలుకుతాయి. వీటి అలంకరణకు వెండి కలశాలు, ఇతర సామగ్రి వాడతారు.

తరతరాలుగా గొడుగుల తయారీలోనే...

● తిరుమలతోపాటు తమిళనాడులోని ప్రముఖ దేవాలయాలకు గొడుగులు తయారు చేసే కుటుంబాలలో ప్రధానంగా చిన్నస్వామి షా కుటుంబాన్ని చెప్పొచ్చు ● ఈయన పూర్వీకులది మహారాష్ట్రలోని సౌరాష్ట్ర ప్రాంతం. వలసల ద్వారా చెన్నయ్‌లోని చింతాద్రిపేటలోని అయ్యామెదలువీధిలో స్థిరపడ్డారు. చిన్నస్వామి కుమారుడు స్వామి షా, మనుమలు గజేంద్రషా, సుబ్రమణి షా. ఈ కుటుంబ సభ్యులు శ్రీవారి బ్రహ్మోత్సవాలకు మూడు నెలల ముందు చెన్నయ్ ప్యారిస్‌లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేసి భక్తి శ్రద్ధలతో గొడుగుల తయారీపై దృష్టిపెడతారు. ఇలా తిరుమల, తిరుపతి దేవస్థానం (టీటీ డీ), మధుర మీనాక్షి, శ్రీరంగంలోని రంగనాథస్వామి ఆలయం, తిరువళ్లూరు వీర రాఘవస్వామి, కాంచీపురం వరదరాజస్వామి, చెన్నయ్‌లోని పార్థసారథి స్వామి ఆలయం, తిరువణ్ణామలైలోని అరుణాచలేశ్వరుడు, అన్నవరం సత్యనారాయణ స్వామి, ద్వారకా తిరుమల, నెల్లూరు రంగనాథ స్వామి ఆలయాలకు కూడా వీరు గొడుగులు సమర్పించారు.

పూర్వం వీటిని కాగితంతో తయారు చేసేవారట. తాజాగా కంప్యూటర్ ఎంబ్రాయిడరీ పద్ధతి, డిజిటల్, బోల్డ్ సిల్క్, ప్యూర్‌సిల్క్ పద్ధతుల్లో గొడుగులు సిద్ధమవుతున్నాయి. వాటిపై ఆయా ఆలయాల సంప్రదాయాలకు అనుగుణంగా వివిధ రకాల బొమ్మల అల్లికలు చేస్తున్నారు. ఊరేగింపులో ఉత్సవ మూర్తి పక్కనే గొడుగులు ఉండేలా తయారీదారులు జాగ్రత్త పడతారు.

చెన్నైలో భక్తజనసందోహంలో గొడుగుల ఊరేగింపు

అప్పటి ఈఓ ఎల్.వి.సుబ్రహ్మణ్యంకు గొడుగులు, పట్టువస్త్రాలు అందజేస్తున్న గోపాలన్‌జీ

మహద్భాగ్యం

తిరుమల వెంకన్నను దర్శించుకోవడమే మహాభాగ్యం. అటువంటి స్వామికి మరింత దర్పాన్ని తీసుకొచ్చే గొడుగులను మా ఇంటి నుండి తీసుకు వెళ్లటం మహద్భాగ్యం... గర్వకారణంగా, పూర్వజన్మ సకృతంగా భావిస్తాం.

– గజేంద్రషా, చెన్నయ్

పూర్వజన్మ సుకృతం

ఈ భాగ్యం పూర్వజన్మసుకృతం. ఇంతకంటే ఆనందం లేదు. తిరుపతికి వెళ్లినప్పుడు స్వామి ఊరేగింపులో మా చేత తయారైన గొడుగుల చూసి ఆనందించే క్షణాలు విలువ చెప్పలేము.

– సుబ్రమణి షా, చెన్నయ్

జగన్మోహనుడి అలంకరణలో శ్రీవిల్లిపుత్తూరు పుష్పమాలలు, చిలుక

ప్రతియేటా బ్రహ్మోత్సవం గరుడ రోజున శ్రీవిల్లిపుత్తూరు నుండి గోదాదేవి అమ్మవారికి అలంకరించిన పూలమాలలను తిరుమలేశునికి అలంకరించటం సంప్రదాయం.

● గోదాదేవి శ్రీవిల్లిపుత్తూరులోని వటపత్రశాయి శ్రీమహావిష్ణువును శ్రీకృష్ణునిగా, తనను గోపికగా భావించి రోజుకొకటి చొప్పున నెల రోజులపాటు పాశురాలను గానం చేశారు. ఆమె నిష్కల్మష భక్తికి మెచ్చిన శ్రీరంగనాథుడు ఆమెను పరిణయమాడారు. నాటినుంచి గోదాదేవి (ఆండాళ్)గా ప్రసిద్ధి పొందారు ● దానికి గుర్తుగానే తిరుమల శ్రీవారి ఆలయంలో ధనుర్మాసంలో నెలరోజులపాటు సుప్రభాతం బదులు గోదాదేవి 'తిరుప్పావై' పఠిస్తారు ● బ్రహ్మోత్సవం ఐదోరోజు అలంకార ప్రియుడైన మలయప్ప స్వామివారు మోహినీ రూపంలో శ్వేతవర్ణ పట్టు శేషవస్త్రం, శిఖపై కొప్పు, వజ్రాలు పొదిగిన బంగారు వాలు జడ, ఎదపై పచ్చలహారం, కుడిచేతిలో బంగారు చిలుకను, ఎడమవైపు శ్రీవిల్లి పుత్తూరు చిలుకను ధరించి ఆసీనులై జగన్మోహనాకారంగా భక్తలోకాన్ని సమ్మోహపరుస్తూ దివ్యమంగళరూపంలో దర్శనమివ్వటం సంప్రదాయం ● ఐదోరోజు రాత్రి ఉత్కృష్టమైన గరుడవాహన సేవలో గర్భాలయ మూలవిరాట్టుకు అలంకరించే మకర కంఠి, లక్ష్మీహారం, సహస్ర నామమాల ధరించి మలయప్పస్వామి తనకు నిత్యసేవకుడైన గరుత్మంతుడిపై ఊరేగుతూ అశేష భక్తజనాన్ని అనుగ్రహిస్తారు. అదేసందర్భంగా గోదాదేవి పనుపున శ్రీవిల్లి పుత్తూరు ఆలయం నుండి వచ్చిన తులసిమాలలు అలంకరిస్తారు.

శ్రీవిల్లిపుత్తూరులోని గోదాదేవి, రంగమన్నార్ స్వామి

తిరుమలలో ఊరేగింపుగా శ్రీవిల్లిపుత్తూరు పుష్పమాలలు

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈస్టిండియా కంపెనీ పాలన కాలంలో 1821, జూలై 25న హుండీ ఏర్పాటు చేశారు. ఆలయ పరిపాలనా విధానాలను నిర్దేశించే చట్టం బ్రూస్‌కోడ్-12 ఆధారంగా ఉంది. 1958 నవంబర్ 28వ తేదీన శ్రీవారి ఆలయానికి ఒకరోజు ఆదాయం మొట్టమొదటిసారి లక్ష రూపాయలు దాటింది.

ఏరువాడ జోడు పంచెలు చూపించి ఆలయ పెదజీయర్ ఆశీస్సులు అందుకుంటున్న మహంకాళి కరుణాకర్

ఏడుకొండల వెంకన్నకు ఏరువాడ జోడు పంచెలు

తెలంగాణాప్రాంతంలోని మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ సంస్థానాధీశుల కాలం నుంచి తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి చేనేత ఏరువాడ జోడుపంచెలు సమర్పించటం సంప్రదాయం. తిరుమలేశుని బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ జోడు పంచెలు గద్వాల్ సంస్థానం నుండి కానుకగా అందే సంప్రదాయం నాలుగు వందల యేళ్ల నుండి నేటికీ కొనసాగుతుండటం విశేషం.

ఏరువాడ జోడు పంచెలంటే?

ఏరు అంటే నదీపరివాహక ప్రాంతం అని అర్థం. మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్ నగరం పవిత్రమైన తుంగభద్ర, కృష్ణానది మధ్య ఉంది. ఈ రెండు నదుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో చేనేత మగ్గాలపై జోడుపంచెలు తయారు చేయటం సంప్రదాయం. అందుకే ఈ పంచెలు ఏరువాడ జోడు పంచెలుగా ప్రసిద్ధి పొందాయి.

గద్వాల సంస్థానాధీశుల వారసత్వం

గద్వాల సంస్థానాధీశులలో ఒకరైన సీతారాంభూపాల్ తన ఇష్టదైవమైన తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారికి ఏరువాడ జోడు పంచెలు సమర్పించటం సంప్రదాయం. అదే సంప్రదాయం వారి వంశీయులు కొనసాగిస్తున్నారు. ప్రస్తుత గద్వాల్ సంస్థానాధీశురాలు శ్రీలతాభూపాల్ వీటిని తిరుమలేశునికి కానుకగా సమర్పించారు.

41 రోజుల పాటు దీక్షతో జోడు పంచెలు

● గద్వాల సంస్థానాధీశుల విజ్ఞప్తి మేరకు ఐదేళ్లుగా గద్వాల లింగంబాగ్ కాలనీలోని చేనేత పంచెల తయారీ నిర్వాహకుడు మహంకాళి కరుణాకర్ తన ఇంటిమీద తయారు చేశారు. వీటిని ఇప్పటికే సిద్ధం చేశారు.

గర్భాలయ మూలమూర్తికి అలంకరించిన తర్వాత సుగంధ పరిమళాలతో ఏరువాడ పంచెలు

● సాక్షాత్తు కలియుగ దేవదేవునికి అలంకరించే వస్త్రాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక మగ్గంతో ఐదుమంది సహచర చేనేత కార్మికులు గద్దె మురళి, సాక సత్యన్న, దామర్ల షణ్ముఖరావు, కరుణాకర్, మేడం రమేష్‌తో కలిసి సిద్ధం చేశారు.

● మొత్తం 41 రోజుల పాటు దీక్షతో ఈ జోడు పంచెలు తయారు చేశారు.

11 గజాల జోడు పంచెలు

గద్వాల ఏరువాడ పంచె 11 గజాల పొడవు, రెండున్నర గజాల వెడల్పు ఉంటుంది. 15 అంగుళాల వెడల్పు అంచుతో తయారు చేశారు. ఈ జోడు పంచెలపై రాజకట్టడాల గుర్తుగా ఎనిమిది కోటకొమ్మ అంచులతో కళాత్మకంగా తయారు చేశారు. ఒక్కోపంచెను తయారు చేయడానికి 20 రోజులు పడుతుంది.

పూర్వజన్మసుకృతం

గద్వాల సంస్థానం ఆచారం ప్రకారం మా ఇంట్లో తయారైన జోడుపంచెలు సాక్షాత్తు తిరుమల గర్భాలయ మూలమూర్తి అలంకరణకు వాడుతుండటం మా పూర్వజన్మసుకృతం. ఆ ఆనందాన్ని మాటలతో వర్ణించలేము.

- మహంకాళి కరుణాకర్

బ్రహ్మోత్సవాల్లో మూలమూర్తికి అలంకరణ

● గద్వాల సంస్థానం నుండి అందిన ఈ పంచెలను ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలకు ముందు అలంకరిస్తారు. అలా స్వామివారికి అలంకరించిన వాటిలో ఓ పంచెను శేషవస్త్రంగానూ, శ్రీవారి ప్రసాదాలను కానుకగా గద్వాల సంస్థానానికి పంపటం తిరుమల ఆలయ సంప్రదాయం. ●

తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక సంచిక కథనాలు, అరుదైన ఫొటోల సేకరణ

సహదేవ కేతారి

సీనియర్ స్టాఫ్ రిపోర్టర్, సాక్షి, తిరుమల

ఫొటోలు: కె.మోహన్‌కృష్ణ, సాక్షి, తిరుమల

కొన్ని ఫొటోలు, సమాచార సౌజన్యం: టీటీడీ ప్రజాసంబంధాల విభాగం

నిజరూప దర్శన భాగ్యం

దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామివారిని నిజరూపంలో దర్శించుకునే భాగ్యం భక్తులకు గురువారం మాత్రమే దక్కుతుంది. ప్రతి గురువారం వేకువజామున రెండవ అర్చన తర్వాత ఎలాంటి ఆభరణాలు, అలంకారాలు లేకుండా స్వామి నిరాడంబర స్వరూపంతో దర్శనమిస్తారు.



గురువారం నాటి దర్శనాన్నే నేత్రదర్శనం అని అంటారు. ఎలాంటి ఆభరణాలు లేకుండా కేవలం ధోవతి, పై వల్లెవాటు, మెడలో కంటెలు, నొసటన సన్నని నామం, బుగ్గన పచ్చకర్పూరపు చుక్క, తలకు చుట్టూ సొగసుగా చుట్టిన తలగుడ్డ (పరివీటం, పరివేష్ఠనం) తో నగుమోముతో దేదీప్యమానంగా దర్శనమిస్తాడు స్వామి.

ఆభరణాలే కాకుండా నొసటన పెద్దగా ఉండే పచ్చకర్పూరపు నామాన్ని (ఊర్ధ్వపుండ్రాలు) బాగా తగ్గిస్తారు. ఆ రోజంతా భక్తులు శ్రీవారి నేత్రాలను దర్శించుకునే మహద్భాగ్యం కలుగుతుంది. ఆ రోజు ఆభరణాల బదులు 24/ 4 కొలతలు గల పట్టుధోవతి ధరింపచేస్తారు. 12/ 2 కొలతలతో పట్టు ఉత్తరీయాన్ని యజ్ఞోపవీతంగా అలంకరిస్తారు. స్వామివారి శిరస్సుపై కిరీటాన్ని తీసి ఒక పట్టువస్త్రాన్ని కిరీటం తరహాలో తలపాగాను చుడతారు. మెడలో వక్షఃస్థల బంగారు అలమేలు మంగహారం అలంకరిస్తారు. స్వామికి బంగారు శంఖచక్రాలు, బంగారు కర్ణభూషణాలు, సాలిగ్రామ హారాలు అలంకరిస్తారు. కాళ్లకు కడియాలు, పాదాలకు బంగారు తొడుగులు అలంకరిస్తారు. ఇలా ద్వాపర యుగంలో నల్లని కృష్ణయ్యే వెంకటాద్రిలో గోవిందుడయ్యా అన్న రీతిలో దర్శనమిస్తారు. భక్తుల్లో కొందరికి తాము చేసిన తప్పుల్ని సరిదిద్దుకోవాల్సిందిగా హెచ్చరించినట్టుగా స్వామివారికి గోచరిస్తారు.
గురువారం మాత్రం ఆలయంలోనే కాదు, తిరుమలలో కూడా ఏ చిన్న తప్పు చేయడానికి సిబ్బంది భయపడతారు.

RNI Reg No.APTEL/2008/23482

తిరుమల తిరుపతి దేవస్థానములు: తిరుపతి

శ్రీ వేంకటేశ్వర నిత్య అన్నదానం ట్రస్టు

తి.తి.దే తిరుమలలో శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకం ద్వారా యాత్రికులందరికీ ఉచితంగా భోజన సౌకర్యం కల్పించుచున్నది. మానవ సేవయే మాధవసేవ. ఆకలితో అలమటించే అన్నార్తులకు అన్నదానం చేయడం, ఋత్వికులు చేసే యజ్ఞయాగాదులతో సమానమైన ఫలితాన్ని ఇస్తుంది. అన్ని దానాలలోకెల్లా గొప్పదైన అన్నదానాన్ని ఇట్టి పవిత్ర స్థలాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు ఉచితంగా అందివ్వడమనేది ఒక పుణ్యకార్యం. ఈ పవిత్ర కార్యానికి అధిక సంఖ్యలో విరాళాలిచ్చి తితిదే అన్నదాన పథకం నందు మీరూ స్వచ్ఛందంగా భాగస్వాములవ్వండి.

ఈ పథకం 1984లో చిన్న తరహాగా ప్రారంభించబడినది. నేడు శ్రీవేంకటేశ్వర నిత్య అన్నదాన పథకం కింద తిరుమల మరియు తిరుచానూరులలో భక్తులందరికీ కడుపునిండుగా భోజనాన్ని ఉచితంగా తిరుమల తిరుపతి దేవస్థానములు కల్పించుచున్నవి. ప్రతిరోజూ సుమారు 60,000 మందికిపైగా భక్తులు ఈ అన్నదానం పథకం కింద ఉచిత భోజన సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారు. అంతేగాకుండా తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్సు నందు స్వామి వారి దర్శనార్థం వేచియున్న భక్తులకు నిరంతరాయంగా ఆహారపొట్లాలు అందించబడుచున్నవి. శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయ సన్నిధిలో రోజుకు సుమారు 2000 మంది భక్తులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించబడుతుంది.

వితరణ చేసే విధానం: విరాళాలను ఏదేని షెడ్యూలు బ్యాంకు నుంచి "ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీవేంకటేశ్వర అన్నదానం ట్రస్టు, తి.తి.దే., తిరుపతి" వారి పేరున డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కు రూపములో తీసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీవేంకటేశ్వర అన్నదానం ట్రస్టు, తి.తి.దే పరిపాలన భవనం, తిరుపతి-517501 వారికి పంపవచ్చును.

ఈ పథకంలో కనీస విరాళం రూ.1000/-, రూ.లు 1000/- కంటే తక్కువగా పంపిన విరాళాలను దాతకు ఎట్టి సమాచారం లేకుండానే శ్రీవారి హుండీ ఖాతాకు జమచేయబడును.

శ్రీ వేంకటేశ్వర బాలమందిర్ ట్రస్టు

"మానవసేవయే మాధవసేవ" నే పరమావధిగా భావించి అట్టి లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు గాను తి.తి.దేవస్థానములు వివిధ సామాజిక మరియు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టుచున్నది. అనాథలకు మరియు ఆర్తులకు చేయూతనివ్వాలనేదే తి.తి.దే లక్ష్యం. ఈ సంస్థలో తల్లిదండ్రులు లేని, అదేవిధంగా తండ్రి/తల్లి చనిపోయిన తండ్రి/తల్లి పిల్లల సంరక్షణను చేపట్టలేని బాలురు మరియు బాలికలను ఈ సంస్థలో చేర్చుకుంటున్నది. శ్రీవేంకటేశ్వర బాలమందిర్ నందు చేర్చుకొనిన పిల్లలకు ఒకటవ తరగతి నుంచి వసతి, భోజనం, దుస్తులు మరియు విద్యను తి.తి.దే సమకూర్చుచున్నది. తి.తి.దే చే నడపబడుచున్న పాఠశాలలు మరియు కళాశాలల యందు గ్రాడ్యుయేషన్ వరకు పిల్లలకు విద్యనందిస్తోంది. వారు స్వతహాగా బతకగలిగే స్థాయికి తీసుకురావడమే తి.తి.దే లక్ష్యం.

అనాథలకు ఆపన్నహస్తాన్ని అందించి ధన్యజీవులవ్వండి.

శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టు

సంక్షిప్త వివరం : భగవంతుడు చేసి చూపాడు. మనమూ నిర్వర్తిద్దాము. గోమాతను పరిరక్షించి పోషించేందుకు, తి.తి.దే వారు శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టు స్థాపించి గోవు వలన చేకూరే ఆర్థిక ప్రయోజనాలే కాకుండా హైందవ సాంప్రదాయం ప్రకారం గోవుకున్నటువంటి మహోన్నత స్థానాన్ని, దాని వైశిష్ట్యతను కూడా ప్రస్ఫుటంచేయుచున్నారు. గోసంతతిని రక్షించి, లాలించి పోషించేందుకు తి.తి.దే వారు సర్వసౌలభ్యములతో కూడిన ఆధునిక గోశాలను తిరుపతిలో స్థాపించేందుకు ప్రతిపాదన చేసియున్నారు. మానవాళికి గోవు భగవంతుడు ప్రసాదించిన వరం, గోవు ఎక్కడ పూజింపబడుతుందో అక్కడ నేల సస్యశ్యామలంగా ఎల్లప్పుడూ పాడిపంటలతో తులతూగుతాయి. గృహములు వర్ధిల్లుతాయి. నాగరికత పురోగతి సంతరించుకుంటుంది. గోశాల వెలుపలున్నటువంటి గోవుల యొక్క జీవన స్థితిగతులను మెరుగుపరిచే దిశగా జన సామాన్యానికి సాంకేతిక సహకారం అందిస్తూ, తి.తి.దే తమ వంతు సహాయ సహకారాలు అందించే ప్రయత్నం చేస్తున్నది. శ్రీ వేంకటేశ్వరడెయిరీ ఫారం, తి.తి.దే., తిరుపతి వారు తి.తి.దే. క్రింద నడుపబడుచున్న దేవాలయాలలో నిత్యం జరిగే యజ్ఞయాగాదులకు, ప్రసాదాలకు, అభిషేకాలు వగైరాలకు పాలు మరియు పెరుగును అనునిత్యం సరఫరా చేయుచున్నారు. **ఈ పవిత్ర కార్యక్రమంలో మీరూ భాగస్వాములవ్వండి:** విరాళాలు సమర్పించుట ద్వారా గోసంరక్షణ అనే మహా క్రతువులో పాలుపంచుకునేందుకు భక్తులకు శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టు ఒక మంచి అవకాశాన్ని కల్పించుచున్నది. **విరాళం సొమ్ము :** ఈ పథకం కొరకు కనీస విరాళం రూ.లు 1000/- రూ.లు 1000/-లకంటే తక్కువగల విరాళం శ్రీవారి హుండీ ఖాతాకు, దాతకు ఎట్టి సమాచారం లేకుండా జమచేయబడును. 'ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీవేంకటేశ్వర గోసంరక్షణ ట్రస్టు,తి.తి.దే. తిరుపతి వారి పేరిట ఏదేని షెడ్యూలు బ్యాంకు మీద తీసిన చెక్కు/డిమాండ్ డ్రాఫ్టు ద్వారా విరాళాలను 'ది డైరెక్టర్, ఎస్.వి.డెయిరీ, (ఎస్.వి.గోసంరక్షణ శాల) చంద్రగిరిరోడ్, తి.తి.దే., తిరుపతి - 517501, ఫోన్ : 0877-2264570 వారికి పంపవచ్చును.

శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టు

సంక్షిప్త వివరం:

